# విలేకరులు కావలెను

TV6 NATINAL NEWS CHANNEL

కదిలించే వార్త తెలుగు దినపత్రికకు

తెలుగు రాష్ట్రాలలో వెలువడుతున్న



ఆంధ్రప్రదేశ్, తెలంగాణా లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ,మండలాల విలేకరులు కావలెను.తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలను రాయగలిగి ఉన్న వారికీ, వార్తలను టైపు చేయగలిగి ఉన్న వారికీ ప్రాధాన్యత ఇవ్వబడును.

వివరములకు ఈ క్రింది ఫోన్ నెంబర్ ని సంప్రదించండి:

**99592 92159**



KADILIMCHE VAARTHA Telugu daily

# కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 06 సంచిక : 164 పేజిలు : 08, వెల రూ. 5రూ/ శుక్రవారం - 05 - డిసెంబర్ - 2025

Ananthapuramu. Vijayawada. Tirupati. Visakhapatnam. tadepalligudem. Guntur. Kurnool. Nellore. Srikakulam. Rajamahendravaram. Kadapa. Ongole. Chittoor. Hyderabad. mahabubnagar.


## ప్రపంచాన్ని వణికిస్తున్న మలేరియా... 2024లో 6.10 లక్షల మంది మృతి

2024లో ప్రపంచవ్యాప్తంగా 28.2 కోట్ల మలేరియా కేసులు

మలేరియా కారణంగా 6.10 లక్షల మంది మృతి..

వీరిలో అత్యధికులు చిన్నారులే

మందులకు లొంగని మలేరియా.. పెరుగుతున్న డ్రగ్ రెసిస్టెన్స్ పెనుసవాల్

ఆగ్నేయాసియాలో అత్యధిక కేసులు, మరణాలు భారత్‌లోనేనని వెల్లడి



ఢిల్లీ : ప్రపంచవ్యాప్తంగా మలేరియా మహమ్మారి మళ్లీ పంజా విసురుతోంది. 2024లో దాదాపు 28.2 కోట్ల మంది మలేరియా బారిన పడగా, 6.10 లక్షల మంది ప్రాణాలు కోల్పోయారని ప్రపంచ ఆరోగ్య సంస్థ తన వార్షిక నివేదికలో వెల్లడించింది. ఈరోజు విడుదల చేసిన ఈ నివేదిక, మలేరియా నిర్మూలన ప్రయత్నాలకు డ్రగ్ రెసిస్టెన్స్ (మందులకు లొంగని తత్వం) మిగతా..2లో

## రూ.300 కోట్ల భూవివాదం.. మంత్రి పొంగులేటి కంపెనీపై ఎఫ్ఐఆర్!

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సంస్థపై భూకబ్జా ఆరోపణలు

హైదరాబాద్ శివార్లలో రూ.300 కోట్ల విలువైన భూమిపై వివాదం

అర్ధరాత్రి జేసీబీలతో ప్రహరీగోడ, గోశాలను కూల్చివేశారని ఫిర్యాదు

రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌తో పాటు పలువురిపై గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో కేసు

ఆరోపణలు నిరాధారం అన్న మంత్రి పొంగులేటి





హైదరాబాద్: తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కుటుంబానికి చెందిన నిర్మాణ సంస్థపై భారీ భూకబ్జా ఆరోపణలు వెల్లువెత్తాయి. హైదరాబాద్ శివార్లలో రూ.300 కోట్ల విలువైన భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నించారనే ఆరోపణలతో మంత్రి కుమారుడు హర్షా రెడ్డికి చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్స్ సంస్థపై పోలీసులు కేసు నమోదు చేశారు. మిగతా..2లో

## రాష్ట్రంలో రైతుల పరిస్థితి అత్యంత దయనీయంగా ఉందన్న జగన్




- చంద్రబాబు ప్రభుత్వం ఉచిత పంటల బీమాను నీరుగార్చిందని విమర్శ
- ఇన్‌పుట్ సబ్సిడీ బకాయిలు, గిట్టుబాటు ధరపై స్పష్టత లేదని మండిపాటు

అమరావతి : రాష్ట్రంలో రైతుల పరిస్థితిని చూస్తుంటే ‘సేవ్ ఆంధ్రప్రదేశ్’ అనాల్సిన దుస్థితి నెలకొందని వైసీపీ అధినేత జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు ప్రభుత్వ పాలనలో రైతుల జీవితాలు ఛిన్నాభిన్నమయ్యాయని, పండుగలా ఉండాల్సిన వ్యవసాయం దండగలా మారిందని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఈరోజు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ప్రభుత్వ విధానాలను తూర్పారబట్టారు. రైతు సంతోషంగా ఉంటేనే రాజ్యం సంతోషంగా ఉంటుందని జగన్ అన్నారు.

## 13వ ఎస్ఐపీబీ సమావేశం

## ఎర్లీ బర్డ్ ప్రోత్సాహకాల కింద 6 కంపెనీలకు ఆమోదం

- సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన 13వ ఎస్ఐపీబీ సమావేశం
- పెట్టుబడులపై పోర్టల్ ఏర్పాటు చేసి పర్యవేక్షించాలని నిర్ణయం




అమరావతి : ఎర్లీ బర్డ్ ప్రోత్సాహకాల కింద 6 కంపెనీలకు రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు (ఎస్ఐపీబీ) ఆమోదం తెలిపింది. పెట్టుబడులపై పోర్టల్ ఏర్పాటు చేసి పర్యవేక్షించాలని నిర్ణయించారు. నిర్ణీత కాలపరిమితిలో ఎంవోయూల అమలుకు వీలుగా చర్యలు చేపట్టాలని తీర్మానించారు. సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన 13వ ఎస్ఐపీబీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మంత్రులు నారా లోకేశ్, టీజీ భరత్, పీ నారాయణ, కందుల దుర్గేష్, గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్, సీఎస్ విజయానంద్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, పయ్యావుల కేశవ్ వర్చువల్‌గా హాజరయ్యారు. అనంతరం మంత్రులు టీజీ భరత్, కందుల దుర్గేశ్ మీడియాతో మాట్లాడతూ సీఐఐ సదస్సు, అంతకుముందు ఒప్పందాల్లో 50 శాతం మేర ప్రక్రియ మొదలైనట్లు తెలిపారు. విశాఖ పరిధిలో రూ.1.69 లక్షల కోట్ల పెట్టుబడుల ప్రక్రియ మొదలైందని అమరావతి పరిధిలో రూ.87 వేల కోట్లు, తిరుపతి పరిధిలో రూ.73 వేల కోట్ల పెట్టుబడులకు ప్రక్రియ మొదలైందని మంత్రులు వెల్లడించారు. తాజా సమావేశాల్లో రూ.8.29 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపిందని 7.62 కోట్ల మందికి ప్రత్యక్షంగా ఉద్యోగాలు లభించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వివరించారు. 45 రోజుల్లో క్షేత్రస్థాయిలో అమలయ్యేలా కార్యాచరణ రూపొందిస్తామని చెప్పారు. రూ.13.25 లక్షల కోట్లకు సంబంధించి ఎంవోయూలు జరిగాయని పెట్టుబడుల ద్వారా 16.13 లక్షల మందికి ఉపాధి కలగనుందని మంత్రులు స్పష్టం చేశారు. దావోస్ ఫోరమ్‌కు ముందే వీలైనన్ని శంకుస్థాపనలు జరగాలని

## ప్రజలకు మరింత మెరుగైన సేవలు

## 77 డీడీవో కార్యాలయాలను ప్రారంభించిన పవన్

- రాష్ట్రవ్యాప్తంగా వర్చువల్‌గా కొత్త డీడీవో కార్యాలయాలను ప్రారంభించిన పవన్‌కల్యాణ్
- పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిలో భాగంగా 77 డీడీవోలు ప్రారంభించామన్న పవన్




అమరావతి : ప్రజలకు మెరుగైన సేవలందించడానికి డివిజనల్? అభివృద్ధి అధికారి కార్యాలయాలు (డీడీవో) ఉపయోగ పడతాయని డిప్యూటీ సీఎం పవన్? కల్యాణ్? స్పష్టం చేశారు. చిత్తూరులో పంచాయతీరాజ్ శాఖకు సంబంధించిన డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని పవన్ కల్యాణ్ ప్రారంభించారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా 77 డీడీవో కార్యాలయాలను చిత్తూరు నుంచి పవన్ వర్చువల్?గా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిలో భాగంగా 77 డీడీవో కార్యాలయాలు ప్రారంభించామని తెలిపారు. 77 డీడీవో ఆఫీసులు ప్రారంభించడం

## అమెరికా నుంచి 18,822 మంది భారతీయుల బహిష్కరణ




- 2009 నుంచి ఇప్పటివరకు 18,822 మంది భారతీయులను బహిష్కరించిన అమెరికా
- ఈ ఏడాదిలోనే 3,258 మందిని వెనక్కి పంపినట్లు వెల్లడి
- రాజ్యసభలో వివరాలు తెలిపిన విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్
- బహిష్కరణల వెనుక మానవ అక్రమ రవాణా కీలక కారణమన్న మంత్రి

### ప్రతిపక్ష నేతను ఎందుకు కలవనివ్వడం లేదు?’

## పుతిన్ పర్యటనకు ముందు రాహుల్ విమర్శలు

**కేంద్రప్రభుత్వానికి ప్రశ్నించిన రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ**



ఢిల్లీ : రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ గురువారం సాయంత్రం భారత్‌కు రానుండగా, అందుకు కొన్ని గంటల ముందు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కేంద్రంపై విమర్శలు గుప్పించారు. విదేశీ అతిథులు భారత్ పర్యటనకు వచ్చినప్పుడు ప్రతిపక్ష నేతను కలవకూడదని కేంద్ర ప్రభుత్వం సూచిస్తోందని రాహుల్ ఆరోపించారు. ఇది పూర్తిగా అసురక్షిత భావ ఫలితమని ఆయన తెలిపారు. రాజధాని ఢిల్లీలోని పార్లమెంట్ ప్రాంగణంలో మీడియాతో మాట్లాడిన రాహుల్ గాంధీ, “విజిటింగ్ డిగ్నిటరీలు సాధారణంగా ప్రతిపక్ష నేతను కూడా కలుస్తారు. ఇది చాలా కాలంగా ఉన్న పార్లమెంటరీ సంప్రదాయం. వాజపేయీ గారి సమయంలోనూ, మన్మోహన్ సింగ్ గారి సమయంలోనూ ఇదే జరిగింది. కానీ ప్రస్తుతం ఈ సంప్రదాయాన్ని ప్రధాని నరేంద్ర మోదీ, విదేశాంగ మంత్రిత్వశాఖ పాటించడం లేదు” అంటూ విమర్శించారు. విదేశీ అతిథులు భారత్‌కు వచ్చినప్పుడు, తాను విదేశాలకు వెళ్లినప్పుడు కూడా ప్రభుత్వం ప్రతిపక్ష నేతను కలవొద్దని సూచిస్తోందనే సందేశం వస్తోందని రాహుల్ పేర్కొన్నారు. “మేం కూడా భారత్‌ను ప్రాతినిధ్యం వహిస్తున్నాం. కేవలం ప్రభుత్వం మాత్రమే దేశాన్ని సూచించదు. విదేశీ నాయకులు ప్రతిపక్ష అభిప్రాయాలు కూడా తెలుసుకోవడం చాలా ముఖ్యం” అని చెప్పారు. ప్రభుత్వం ఇలా ఎందుకు చేస్తోందని మిగతా..2లో

## భారత్– రష్యా ఏం చేయబోతున్నాయ్

## పుతిన్ పర్యటనపై అమెరికా డేగ కన్ను!

- భారత్ – రష్యా ఇంధన అనుబంధంపై ఇప్పటికే ట్రంప్ గగ్గోలు
- అమెరికాను కవ్వించకుండా భారత్ ముందుకు సాగే ఛాన్స్



ఢిల్లీ: రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ పర్యటన వేళ ఇప్పుడు యావత్ ప్రపంచం దృష్టి భారత్ వైపే ఉంది. రెండు రోజుల భారత పర్యటన నిమిత్తం గురువారం సాయంత్రం ఆయన ఢిల్లీకి వస్తున్నారు. భారత్– అమెరికా మధ్య ట్రేడ్ అనిశ్చితి, రష్యాతో ఇంధన వాణిజ్యాన్ని ఇండియా కొనసాగిస్తున్న నేపథ్యంలో పుతిన్ పర్యటనపై అగ్రరాజ్యం డేగ కన్ను వేసినట్లు తెలుస్తోంది. ఢిల్లీలో పుతిన్ దిగింది మొదలు, వెళ్లేదాక అమెరికా విదేశాంగ వ్యవహారాల నిపుణులు అత్యంత నిశితంగా పుతిన్ పర్యటన అప్డేట్లను పరిశీలిస్తున్నట్లు సమాచారం. 2022లో రష్యా– ఉక్రెయిన్ యుద్ధం మొదలైన తర్వాత భారత పర్యటనకు పుతిన్ వస్తుండటం ఇదే తొలిసారి. రష్యా నుంచి ఆయిల్ కొంటున్నందుకు కొన్ని నెలల క్రితమే భారత్‌పై అమెరికా 50 శాతం సుంకాలు బాదింది. రష్యా నుంచి ఆయిల్ కొంటే ఊరుకునేది లేదని మిగతా..2లో

### సెంటిమెంట్ రగిల్చి లబ్ధిపొందే యత్నం..

## బీఆర్ఎస్‌పై పీసీసీ చీఫ్ ఫైర్




- బీఆర్ఎస్‌పై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.
- సెంటిమెంట్ రగిల్చి బీఆర్ఎస్ లబ్ధి పొందే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు.

హైదరాబాద్, డిసెంబర్ 4: మాజీ ముఖ్యమంత్రి రోశయ్య, ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ఒక ప్రాంతానికి చెందిన వారు

## ఎర్రబస్సు రావడమే కష్టమన్నారు

## ఇప్పుడు ఏకంగా ఎయిర్ బస్ తీసుకొస్తున్నాం

**రూ.18.70 కోట్ల విలువైన అభివృద్ధి పనులకుశంకుస్థాపన**

- ఆదిలాబాద్ జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన
- ప్రజాపాలన, ప్రజా విజయోత్సవాల బహిరంగ సభలో ప్రసంగం



హైదరాబాద్: గత రెండేళ్లుగా ఒక్క రోజూ సెలవు తీసుకోకుండా పని చేస్తున్నానని సీఎం రేవంత్? రెడ్డి తెలిపారు. ఎర్రబస్సు రావడమే కష్టమనుకున్న ఆదిలాబాద్‌లో ఎయిర్ బస్‌ను దించి పరిశ్రమలు తీసుకువచ్చే బాధ్యత ప్రజా ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు. ఏడాది తిరిగేలోపు ఆదిలాబాద్‌లో విమానాశ్రయం నిర్మాణ పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ప్రజాపాలన - ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించారు. రూ.18.7 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఇందిరా ప్రియదర్శిని మైదానంలో మిగతా..2లో

### హిల్ట్‌పాలసీపై పోరాటం కొనసాగిస్తాం..

## ఇది ఆరంభం మాత్రమే..

- ఐదు లక్షల కోట్ల కుంభకోణంపై బీఆర్ఎస్ క్షేత్రస్థాయిలో పోరాటం చేయాలని నిర్ణయించిందని మాజీ మంత్రి కేటీఆర్ వెల్లడించారు.
- ప్రజల ఆస్తిని సరైన పద్ధతిలో వినియోగించాలని సూచించారు.




హైదరాబాద్, డిసెంబర్ 4: హిల్ట్ పాలసీకి సంబంధించి ప్రభుత్వంపై మాజీ మంత్రి కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. హిల్ట్ పాలసీకి వ్యతిరేకంగా జీడిమెట్ల పారిశ్రామికవాడలో కేటీఆర్ ఈరోజు (గురువారం) పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాడు పరిశ్రమలకు రాయతీపై

## మొదటి పేజి తరువాయి

## రాష్ట్రంలో రైతుల పరిస్థితి అత్యంత దయనీయంగా ఉందన్న జగన్

తమ ప్రభుత్వ హయాంలో రైతులకు ఉచిత పంటల బీమాను ఒక హక్కుగా అందించామని, దీని కింద రూ.7,800 కోట్లు చెల్లించామని గుర్తుచేశారు. కానీ, ప్రస్తుత ప్రభుత్వం ఉచిత పంటల బీమాకు ఉరి వేసిందని ఆరోపించారు. రాష్ట్రంలో 84 లక్షల మంది రైతులుంటే కేవలం 19 లక్షల మందికి మాత్రమే బీమా సౌకర్యం కల్పించారని పేర్కొన్నారు. రూ.1,100 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ బకాయిలు పేరుకుపోయాయని, వాటిని ఎప్పుడు చెల్లిస్తారో ప్రభుత్వం చెప్పడం లేదని ప్రశ్నించారు. ఎన్నికల ముందు పెట్టుబడి సాయం కింద ఏటా రూ. 20,000 ఇస్తామని హామీ ఇచ్చి, రెండేళ్లలో రూ. 40,000కు బదులుగా కేవలం రూ. 10,000 మాత్రమే ఇచ్చారని జగన్ దుయ్యబట్టారు. రాష్ట్రంలో ఏ పంటకూ గిట్టుబాటు ధర లభించడం లేదని, దళారులు రైతులను దోచుకుంటున్నా ప్రభుత్వం చోద్యం చూస్తోందని మండిపడ్డారు. మొంథా తుపాను విషయంలో ప్రభుత్వం హడావుడి చేసిందని, ఊకదంపుడు ఉపన్యాసాలు తప్ప రైతులకు చేసిందేమీ లేదని విమర్శించారు. ప్రజలకు వాస్తవాలు తెలియాలనే ఉద్దేశంతోనే ఈ విషయాలు వెల్లడిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు.

## 13వ ఎస్?ఐపీబీ సమావేశం

## ఎర్లీ బర్డ్ ప్రోత్సాహకాల కింద 6 కంపెనీలకు ఆమోదం

ఎస్ఐపీబీ నిర్ణయించిందని రూ.1000 కోట్లకు పైగా పెట్టుబడులకు డెడికేటెడ్ అధికారిని ప్రభుత్వం నియమిస్తుందని మంత్రులు చెప్పారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అమలు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పర్యాటక రంగంలో రూ.21 వేల కోట్ల పెట్టుబడులకు ఎంవోయూలు జరిగాయని వెల్లడించారు. విద్యుత్ రంగంలో రూ.4.54 లక్షల కోట్లు, ఇండస్ట్రీస్, కామర్స్‌లో రూ.2.02 లక్షల కోట్లు, ఐటీ రంగంలో రూ.1.22 లక్షల కోట్లు, ఫుడ్ ప్రాసెసింగ్‌లో రూ.8,519 కోట్లు, సీఆర్‌డీఏకు సంబంధించి రూ.45 వేల కోట్లు, మారిటైమ్ బోర్డు కింద రూ.1.6 లక్షల కోట్ల మేర ఎంవోయూలు కుదిరాయని మంత్రులు తెలిపారు.

## ప్రతిపక్ష నేతను ఎందుకు కలవనివ్వడం లేదు?'

## - పుతిన్ పర్యటనకు ముందు రాహుల్ విమర్శలు

అడిగిన ప్రశ్నకు రాహుల్, "ఇది వారి అసురక్షిత భావం తప్ప మరేం కాదు" అని సమాధానమిచ్చారు.

కేంద్రంపై ప్రియాంక గాంధీ తీవ్ర విమర్శలు

రాహుల్ గాంధీ వ్యాఖ్యలకు అనుగుణంగానే కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా కూడా స్పందించారు. "విజిటింగ్ డిగ్నిటరీలు ప్రతిపక్ష నేతను కలవడం ప్రోటోకాల్. ప్రజాస్వామ్యంలో కొన్ని నిబంధనలు, సంప్రదాయాలు ఉంటాయి. ఇవి పాటించాల్సిందే" అని ఆమె అన్నారు. "కానీ ఎన్డీఏ ప్రభుత్వం ప్రతి విషయంలోనూ ఒకే ధోరణి చూపుతోంది. అన్ని వ్యవస్థలను తమ ఆధీనంలోకి తెచ్చుకోవాలి, ఇతర స్వరాలకు స్థలం ఇవ్వకూడదు, ప్రజాస్వామ్య పరిపాట్లను చెరిపేయాలన్నట్లు చూస్తోంది. ఇలాంటి చర్యలు ప్రభుత్వంలోని అసురక్షిత భావానికే సూచిక" అంటూ ప్రియాంక గాంధీ వ్యాఖ్యానించారు. "విదేశీ నాయకులు భారత్‌కు వచ్చినప్పుడు ప్రతిపక్ష నేతను కలవడం సాధారణ సంప్రదాయం. దీనిని ఎందుకు మార్చాలి? ఏ అసురక్షిత భావం కోసం ఆ నిబంధనలను విస్మరించాలి" అని ఆమె ప్రశ్నించారు.

### పుతిన్ పర్యటన నేపథ్యం

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ గురువారం సాయంత్రం దిల్లీకి చేరుకోనున్నారు. శుక్రవారం ప్రధాని నరేంద్ర మోదీతో ఆయన శిఖరాగ్ర భేటీ జరగనుంది. పుతిన్ పర్యటనలో ప్రధానంగా రక్షణ రంగ సహకారం, భారత్- రష్యా వాణిజ్యాన్ని ఇతర దేశ ఒత్తిడి నుంచి రక్షించే వ్యూహాలు, చిన్న పరిమాణ అణు రియాక్టర్లలో సహకార అవకాశాలు ప్రధాన అంశాలుగా ఉండనున్నాయి. గత కొన్ని సంవత్సరాలుగా రష్యాతో భారత్ సంబంధాలు కొనసాగుతుండగా, ఉక్రెయిన్ యుద్ధం తర్వాత ఏర్పడ్డ అంతర్జాతీయ పరిస్థితుల్లో ఈ పర్యటనకు ప్రత్యేక ప్రాధాన్యం వచ్చింది.

## అమెరికా నుంచి 18,822 మంది భారతీయుల బహిష్కరణ

ఢిల్లీ : 2009 నుంచి ఇప్పటివరకు 18,822 మంది భారత పౌరులను అమెరికా తమ దేశం నుంచి బహిష్కరించిందని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. వీరిలో ఈ ఏడాది (2025) జనవరి నుంచి ఇప్పటివరకు 3,258 మందిని వెనక్కి పంపినట్లు తెలిపింది. ఇవాళ రాజ్యసభలో అడిగిన ఓ ప్రశ్నకు విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. మంత్రి అందించిన వివరాల ప్రకారం.. 2023లో 617 మంది, 2024లో 1,368 మంది భారతీయులను అమెరికా బహిష్కరించింది. ఈ ఏడాది వెనక్కి వచ్చిన 3,258 మందిలో 2,032 మంది (సుమారు 62.3 శాతం) సాధారణ కమర్షియల్ విమానాల్లో రాగా, మిగిలిన 1,226 మందిని (37.6 శాతం) యూఎస్ ఇమ్మిగ్రేషన్ అధికారుల ప్రత్యేక చార్టర్ విమానాల్లో భారత్‌కు పంపించారు. ఈ బహిష్కరణల వెనుక మానవ అక్రమ రవాణా (హ్యూమన్ ట్రాఫికింగ్) కీలక కారణంగా ఉందని జైశంకర్ సభకు వివరించారు. దీనిపై జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ)తో పాటు రాష్ట్ర ప్రభుత్వాలు కూడా విచారణ జరుపుతున్నాయని, పంజాబ్‌లో ఈ తరహా కేసులు అత్యధికంగా నమోదయ్యాయని తెలిపారు. ఎన్ఐఏ ఇప్పటివరకు 27 మానవ అక్రమ రవాణా కేసులు నమోదు చేసి, 169 మందిని అరెస్ట్ చేసిందని మంత్రి పేర్కొన్నారు. 132 మందిపై ఛార్జ్‌షీట్లు దాఖలు చేసినట్లు చెప్పారు. ఈ ఏడాది ఆగస్టు 7న హర్యానా, పంజాబ్‌లో ఇద్దరు కీలక ట్రాఫికర్లను, అక్టోబర్ 2న హిమాచల్ ప్రదేశ్‌లో మరో ఇద్దరిని ఎన్ఐఏ అరెస్ట్ చేసిందని జైశంకర్ వివరించారు.

## ఎర్రబస్సు రావడమే కష్టమన్నారు

## - ఇప్పుడు ఏకంగా ఎయిర్ బస్ తీసుకొస్తున్నాం

నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడారు. రెండు సంవత్సరాల క్రితం ఓటును ఆయుధంగా మార్చి నిరంకుశ ప్రభుత్వాన్ని సాగనంపారని అన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా భావిస్తూ ముందుకెళు తున్నామని తెలిపారు. ప్రజల దీవెన, దేవుడి సంకల్పం : ప్రజలు తెచ్చుకున్న ప్రజాప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకుంటోందని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. సంక్షేమం - అభివృద్ధి రెండుకళ్లుగా భావిస్తూ ముందుకెళు తున్నామని అన్నారు. చిన్న వయసులోనే నాకు గొప్ప అవకాశం దక్కడం ప్రజల దీవెన, దేవుడి సంకల్పమని పేర్కొన్నారు. వెనకబడిన ప్రాంతాల అభివృద్ధికి రాజకీయాలకు అతీతంగా కృషి చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం పదేళ్లపాటు విపక్ష ఎమ్మెల్యేలను ప్రభుత్వ కార్యక్రమాలకు కూడా అనుమతించలేదని, ఎమ్మెల్యేలను కూడా సచివాలయంలోకి రాకుండా అడ్డుకున్న ప్రభుత్వాన్ని గత పదేళ్లలో చూశామని ఆరోపించారు. గత ప్రభుత్వంపై నేను పోరాటం ప్రారంభించాను : ఏ ఆశయంతో సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారో గత పదేళ్లలో అది నెరవేరలేదని వివర్శించారు. రాష్ట్ర అభివృద్ధికి తెలంగాణ రైజింగ్-2047 డాక్యుమెంటరీ రూపొందించామని, పెట్టుబడులు సాధించే లక్ష్యంతో ఈనెల 8, 9న గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తున్నామని అన్నారు. ఏడాది తిరిగేలోపు ఆదిలాబాద్‌లో విమానాశ్రయం పనులు ప్రారంభం అవుతాయని, ఇంద్రవెల్లి స్ఫూర్తిగానే గత ప్రభుత్వంపై తాను పోరాటం ప్రారంభించానని తెలిపారు. అధికారంలోకి రాగానే ఇంద్రవెల్లి అమరుల స్థూపం పర్యాటకంగా అభివృద్ధి చేసే దస్త్రంపై సంతకం పెట్టానని గుర్తు చేశారు. ఆదిలాబాద్ జిల్లాకు త్వరలోనే మరోసారి వచ్చి పనులను సమీక్షిస్తానని అన్నారు.

## రూ.300 కోట్ల భూవివాదం..

## మంత్రి పొంగులేటి కంపెనీపై ఎఫ్ఐఆర్!

ఈ ఘటన సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే... రంగారెడ్డి జిల్లా వట్టినాగులపల్లిలో ఉన్న తమ భూమిని కబ్జా చేసేందుకు నవంబర్ 30వ తేదీ అర్ధరాత్రి ప్రయత్నం జరిగిందని పల్లవి షా అనే మహిళ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సుమారు 70 మంది ముసుగులు ధరించిన వ్యక్తులు నాలుగు జేసీబీలతో అక్రమంగా ప్రవేశించి, ఆస్తి చుట్టూ ఉన్న ప్రహరీ గోడను ధ్వంసం చేశారని ఆమె తన ఫిర్యాదులో పేర్కొన్నారు. వారిని అడ్డుకోబోయిన తమ సిబ్బంది శివ చరణ్, శ్రీను, ధరంపాల్‌పై దాడి చేసి, చట్టవిరుద్ధంగా నిర్బంధించారని తెలిపారు. భూమికి సంబంధించి జిల్లా కోర్టు, హైకోర్టు నుంచి ఇంజక్షన్ ఉత్తర్వులు ఉన్నాయని చెప్పినా దుండగులు వినలేదని, స్థలంలోని గోశాలను, సెక్యూరిటీ గార్డు టెంట్‌ను కూడా కూల్చివేశారని బాధితురాలు ఆరోపించారు. దుండగులు రాఘవ కన్‌స్ట్రక్షన్స్ పేరు చెప్పినట్లు ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. పల్లవి షా ఫిర్యాదు మేరకు పోలీసులు రాఘవ కన్‌స్ట్రక్షన్స్, న్యూజెన్ బిల్డర్స్ సంస్థలతో పాటు సుధీర్ షా, ప్రశాంత్ తదితరులపై అక్రమ చొరబాటు, దాడి, అక్రమ నిర్బంధం వంటి పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే, ఈ ఆరోపణలను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖండించారు. తన కుటుంబ సంస్థపై వచ్చిన ఆరోపణలు నిరాధారమైనవని కొట్టిపారేశారు. ఇది ఇద్దరు వ్యక్తుల మధ్య ఉన్న భూవివాదమని, దీనితో తమ సంస్థకు ఎలాంటి సంబంధం లేదని ఆయన స్పష్టం చేశారు.

## ప్రపంచాన్ని వణికిస్తున్న మలేరియా... 2024లో 6.10 లక్షల మంది మృతి

పెద్ద ముప్పుగా పరిణమించిందని హెచ్చరించింది. గతేడాదితో పోలిస్తే కేసుల సంఖ్య 90 లక్షలు పెరిగింది. మరణాలలో 95 శాతం ఆఫ్రికా దేశాల్లోనే సంభవించగా, వీరిలో ఐదేళ్ల లోపు చిన్నారులే అధికంగా ఉండటం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఇక, ఆగ్నేయాసియా రీజియన్‌లో నమోదైన మొత్తం కేసులలో 73.3 శాతం మరణాలలో 88.7 శాతం భారత్‌లోనే ఉన్నాయని నివేదిక స్పష్టం చేసింది. ఇది దేశంలో వ్యాధి తీవ్రతకు అద్దం పడుతోంది. మలేరియాపై పోరాటంలో కొన్ని సానుకూల అంశాలు ఉన్నప్పటికీ, సవాళ్లు తీవ్రంగా ఉన్నాయి. ఒకవైపు వ్యాక్సిన్‌ల వాడకం ద్వారా 2024లో 17 కోట్ల కేసులను, 10 లక్షల మరణాలను నివారించగలిగారు. మరోవైపు, ఆఫ్రికాలోని 8 దేశాల్లో మలేరియా మందులు పనిచేయకపోవడం, 48 దేశాల్లో దోమలు కీటకనాశకాలను తట్టుకోవడం వంటివి సమస్యను జఠిలం చేస్తున్నాయి. వాతావరణ మార్పులు, నిధుల కొరత కూడా నిర్మూలన కార్యక్రమాలను దెబ్బతీస్తున్నాయి. "మలేరియా నివారణకు కొత్త సాధనాలు మనకు ఆశ కల్పిస్తున్నాయి. కానీ, పెరుగుతున్న కేసులు, డ్రగ్ రెసిస్టెన్స్, నిధుల కోత వంటి సవాళ్లు మనం సాధించిన పురోగతిని వెనక్కి నెట్టే ప్రమాదం ఉంది. అయినా పటిష్ఠమైన నాయకత్వం, సరైన పెట్టుబడులతో మలేరియా రహిత ప్రపంచాన్ని సాధించడం సాధ్యమే" అని డబ్ల్యూహెచ్ఓ డైరెక్టర్-జనరల్ డాక్టర్ టెడ్రోస్ అధనామ్ ఘెబ్రేయేసస్ తెలిపారు.

# ప్రజలకు మరింత మెరుగైన సేవలు - 77 డీడీవో కార్యాలయాలను ప్రారంభించిన పవన్

## మొదటి పేజి తరువాయి

సంతోషంగా ఉందన్నారు. ప్రజలకు సేవలందించడానికి డీడీవో కార్యాలయాలు ఉపయోగ పడతాయని వెల్లడించారు. ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు ఉపయోగ పడతాయన్నారు. పది వేల మందికిపైగా ఉద్యోగులకు పదోన్నతులు అందించామని గుర్తు చేశారు. పంచాయతీరాజ్ వ్యవస్థను పటిష్టం చేయడానికి ఐటీ వింగ్ ఏర్పాటు చేశామన్నారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే గ్రామీణాభివృద్ధి శాఖ పని అన్నారు.

### ప్లకార్డులతో వర్షంలో ఎదురుచూస్తున్న రైతులతో మాట్లాడిన పవన్ కల్యాణ్

సచివాలయాలకు సంబంధించిన సేవలు : కడపలోని పంచాయతీరాజ్ శాఖకు సంబంధించిన డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వర్చువల్?గా ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా 77 డీడీవో కార్యాలయాలను పవన్ వర్చువల్?గా ప్రారంభించారు. సచివాలయాలకు సంబంధించిన సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడానికి ఈ కార్యాలయాలు



ఉపయోగపడతాయని డిప్యూటీ సీఈవో సుబ్రమణ్యం తెలిపారు. లక్ష్యం దిశగా అడుగులు : ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలో 7 డీడీవో కార్యాలయాలను ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఏ లక్ష్యంతో ఈ వ్యవస్థను ఏర్పాటు చేశారో ఆ దిశగా పని చేయాలని సూచించారు. పంచాయతిరాజ్ వ్యవస్థలో కొత్త అధ్యాయం ప్రారంభమైందని గుంటూరు ఛైర్ పర్సన్ క్రిస్టినా అన్నారు. జెడ్పీ తరపున డీడీవో కార్యాలయాలకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. అధికారుల మధ్య సమన్వయం పెరగటానికి ఈ నిర్ణయం ఎంతగానో ఉపయోగపడుతుందని కలెక్టర్ తమీం అన్సారియా చెప్పారు. కాన్వాయ్?ని ఆపి కర్షకుల వద్దకు పవన్? : చిత్తూరు జిల్లా పర్యటన ముగించుకుని రేణిగుంట విమానాశ్రయానికి వెళ్తున్న పవన్? కల్యాణ్? తిరుపతి శివారు దామినేడు వద్ద రైతులను కలిశారు. జాతీయ రహదారి పై తాము ఎదుర్కొంటున్న సమస్యలను వివరిస్తూ రూపొందించిన ప్లకార్డులను చేతబట్టి వర్షంలో రైతులు ఎదురుచూస్తున్నారు. కర్షకుల వద్ద పవన్? తన కాన్వాయ్?ని ఆపి వారితో మాట్లాడారు. పవన్? వద్దకు వచ్చిన రైతులు తాము ఎదుర్కొంటున్న భూసమస్యను ఆయనకు వివరించారు. ఎస్టేట్ అబాలిషన్ యాక్ట్ కింద 1961లో ప్రభుత్వం తమ గ్రామాన్ని తీసుకుందని రైతులు పవన్?కు వివరించారు. 1962లో సర్వే చేసినప్పుడు 175 ఎకరాల భూమిని పొరబాటుగా అనాధీనంగా చూపారన్నారు. ఇనాం ఎస్టేట్ గ్రామముగా ఉన్నప్పుడు 26 కుటుంబాలకు చెందిన తాము శిస్తులు చెల్లించామని తెలిపారు. తమ అనుభవంలో ఉన్న భూములకు పట్టాలు ఇవ్వాలని పవన్?ని కోరారు. కలెక్టర్?తో చర్చించి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని రైతులకు హామీ ఇచ్చారు.

# హిల్ట్‌పాలసీపై పోరాటం కొనసాగిస్తాం.. ఇది ఆరంభం మాత్రమే..

## మొదటి పేజి తరువాయి



విలువైన భూములు కేటాయించారని.. హైదరాబాద్, శివారు ప్రాంతాల్లో భూముల ధరలు ఇపుడు భారీగా పెరిగాయని తెలిపారు. జీడిమెట్ల ప్రాంతంలోని పారిశ్రామిక వాడలో రూ.75 వేల కోట్ల వరకు విలువ చేసే భూములు ఉన్నాయని మాజీ మంత్రి అన్నారు. రెండేళ్లలో ఒక్క ఇందిరమ్మ ఇల్లు కూడా కట్టలేదని విమర్శించారు. ఇండ్లు కట్టవచ్చని, ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ కట్టవచ్చన్నారు. కానీ, ఇవేవీ చేయమంటున్నారని.. కనీసం శ్మశాన వాటికలకు కూడా స్థలం లేదన్నారు. కాలుష్యాన్ని నివారించాలని అనడంలో ఎవరికీ అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. రిజిస్ట్రేషన్ ధరలో 30 శాతం ఇచ్చి ఏమైనా చేసుకోవచ్చని ప్రభుత్వం అంటోందన్నారు. ఐదు లక్షల కోట్ల కుంభకోణంపై బీఆర్ఎస్ క్షేత్రస్థాయిలో పోరాటం చేయాలని నిర్ణయించిందని వెల్లడించారు. ప్రజల ఆస్తిని సరైన పద్ధతిలో వినియోగించాలని సూచించారు. ప్రజల కోసం వినియోగించాలని, గ్రీన్ ఇండస్ట్రీస్ పెట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చే ఆషాఢ సేల్ లాంటి ఆఫర్‌ను చూసి పారిశ్రామిక వేత్తలు మోసపోవద్దని తెలిపారు. బీఆర్ఎస్ వచ్చిన తర్వాత వెనక్కు తీసుకుంటామన్నారు. చట్టం తీసుకొచ్చి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. రేవంత్ రెడ్డి భూ కుంభకోణంలో భాగం కావద్దని పారిశ్రామికవేత్తలను కోరారు. ఫ్యూచర్ సిటీ పేరిట అక్కడ, హిల్ట్ పేరిట ఇక్కడ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని ఆరపణలు గుప్పించారు. కోకాపేటలో వందల కోట్లు... జీడిమెట్ల ప్రాంతంలో కోటి రూపాయలు అంటే ఎలా అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి... అవినీతి అనకొండ అంటూ వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీకి మూటలు పంపేందుకు, దోచుకునేందుకు కుట్ర చేస్తున్నారన్నారని... బీఆర్ఎస్ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. హైదరాబాద్‌లో అందరికీ అవగాహన కల్పిస్తామని.. సమావేశాలు పెడతామని, న్యాయస్థానాల్లో పోరాడతామని స్పష్టం చేశారు. రౌండ్ టేబుల్ సమావేశాలు, అఖిలపక్ష సమావేశాలు పెడతామన్నారు. నిజ నిర్ధారణతో పాటు ధర నిర్ధారణ చేస్తామని కేటీఆర్ తెలిపారు. గ్రిడ్ పాలసీలో ఐటీ పరిశ్రమలు పెట్టమని చెప్పామని... దాన్ని ఎలా తప్పు పడతారని నిలదీశారు. ఎవరి ప్రయోజనాల కోసం ఈ భూములను ధారాదత్తం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. భూములను ప్రజలు, కార్మికుల కోసం ఉపయోగించుకోవాలన్నారు. హైదరాబాద్‌లో లక్షల మంది ఇండ్ల కోసం దరఖాస్తు పెట్టుకున్నారని... వారికి ఇండ్లు కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. హైడ్రా పేరిట పేదల గుడిసెలు తొలగిస్తున్నారని... పెద్దవాళ్ళకు మాత్రం ధారాదత్తం చేస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. హిల్ట్ పాలసీ బయటకు ఎలా వచ్చిందని ప్రభుత్వం గింగిరాలు తిరుగుతోందన్నారు. దోపిడీ జరుగుతుంటే ఎవరో తెలంగాణ బిడ్డ సమాచారం ఇచ్చారని తెలిపారు. హిల్ట్ భూముల విషయంలో ఇది ఆరంభం మాత్రమే... పోరాటం ఇంకా కొనసాగిస్తామని, కార్మిక సంఘాలతో కలిసి పోరాటం చేస్తామని మాజీ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు.

# భారత్- రష్యా ఏం చేయబోతున్నాయ్ పుతిన్ పర్యటనపై అమెరికా డేగ కన్ను!

## మొదటి పేజి తరువాయి

ట్రంప్ పదేపదే హెచ్చరికలు చేశారు. మరోవైపు రష్యాపైనా అమెరికా, ఐరోపా దేశాలు కఠిన ఆంక్షలను అమలు చేస్తున్నాయి. అయినా ఉక్రెయిన్‌పై యుద్ధాన్ని రష్యా ఆపడం లేదు. ఈ తరుణంలో పుతిన్ పర్యటన వేళ భారత్, రష్యాలు కుదుర్చుకునే ఒప్పందాలు, తీసుకునే నిర్ణయాల కోసం అమెరికా వేచిచూస్తోంది.

### ట్రంప్, పుతిన్ నడుమ భారత్

2021 సంవత్సరం తర్వాత భారత పర్యటనకు పుతిన్ వస్తుండటం ఇదే తొలిసారి. నాటికి, నేటికి అంతర్జాతీయ సమీకరణాల్లో చాలా మార్పులు వచ్చాయి. ఇప్పుడు అమెరికా, నాటోలను లెక్క చేయకుండా చాలా దూకుడుగా రష్యా అధ్యక్షుడు పుతిన్ నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఇప్పటికే ఉక్రెయిన్‌లోని చాలా భూభాగాన్ని రష్యాసేనలు ఆక్రమించాయి. ఈ కఠిన సమయంలో ముడి చమురును కొనడం ద్వారా తమకు అపారమైన అమెరికన్ డాలర్లను అందించిన భారత్‌తో బంధాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని పుతిన్ ఆశిస్తున్నారు. ఇక అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వైఖరి మరోలా ఉంది. 50 శాతం దిగుమతి సుంకాలతో భారత్‌ను లొంగదీసుకోవచ్చని ఆయన భావించారు. కానీ అది జరగలేదు. అమెరికాకు అనుకూలమా? వ్యతిరేకమా? ఏదో ఒకటి చెప్పేయండి అంటూ భారత్‌కు ట్రంప్ అల్టిమేటం ఇచ్చారు. అయినా రష్యాతో స్నేహ బంధాన్ని భారత్ తెంచుకోలేదు. ఈ నేపథ్యంలో గురు, శుక్రవారాల్లో పుతిన్ భారత పర్యటన ప్రాధాన్యాన్ని సంతరించుకుంది. దేశ ప్రజల ప్రయోజనాలే తమకు ఎక్కువని గతంలో భారత్ పలుమార్లు స్పష్టం చేసింది. పుతిన్ పర్యటన వేళ కూడా ఇదే దిశగా ఒప్పందాలు, నిర్ణయాలు ఉంటాయని విదేశాంగ వ్యవహారాల పరిశీలకులు అంచనా వేస్తున్నారు.

### భారత్ ఎవరి వైపు మోదీ ఏం చేయబోతున్నారు?

ఈ ఏడాది అక్టోబరులో రష్యాకు చెందిన ముడి చమురు కంపెనీలు లూక్ ఆయిల్, రోస్‌నెఫ్ట్‌లపై అమెరికా ఆంక్షలు విధించింది. దీంతో నవంబరు నుంచి రష్యా ఆయిల్ కొనుగోలును భారత్ బాగా తగ్గించింది. దేశంలోని 14 ఓడరేవులలోకి రష్యా చమురు నౌకల ప్రవేశంపై అదానీ సంస్థ నిషేధాన్ని అమలు చేస్తోంది. రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో ప్రపంచంలోనే అతిపెద్ద చమురు శుద్ధి కర్మాగారం ఉంది. ఇది కూడా రష్యా ముడి చమురు కొనుగోలును తగ్గించింది. ఇక రష్యా నుంచి భారత్ చమురు కొనుగోళ్లు మూడు నెలల కనిష్ఠ స్థాయికి పడిపోతాయనే అంచనా వెలువడింది. ఈ అప్‌డేట్‌తో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కొంత శాంతించారు. అయితే ట్రంప్ ఇలాగే కూల్‌గా ఉంటారా? ఉండరా? అనేది పుతిన్ పర్యటన ముగిసిన తర్వాత తెలిసిపోతుంది. ఒకవేళ రష్యాతో చమురు అనుబంధాన్ని, రక్షణ రంగ సహకారాన్ని బలోపేతం చేసుకునే దిశగా భారత్ ఒప్పందాలు కుదుర్చుకుంటే, అమెరికా సీరియస్‌గా స్పందించే ఛాన్స్ ఉంది. ట్రంప్ మరోసారి భారత్‌పై సుంకాలు విధించినా ఆశ్చర్యపోనక్కర్లేదని పలువురు పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. అమెరికాకు కోపాన్ని తెప్పించే నిర్ణయాలు, ఒప్పందాల దిశగా భారత్ ప్రస్తుతానికి అడుగులు వేయకపోవచ్చని వారు అంటున్నారు. అతిపెద్ద వాణిజ్య భాగస్వామి అయిన అమెరికాతో స్నేహాన్ని కాపాడుకుంటూనే, ఆపద కాలంలో ఆదుకునే రష్యాతో చెలిమిని నిలుపుకునే దిశగా లౌక్యంగా భారత్ ముందుకు సాగుతుందని విశ్లేషిస్తున్నారు.

### పుతిన్ పర్యటన- 3 ముఖ్య అజెండాలు

### ఇంధనమే ప్రధాన అజెండా

అమెరికా, నాటో దేశాల ఆంక్షల నేపథ్యంలో రష్యాకు చెందిన చమురు, సహజ వాయువు క్షేత్రాలకు అవసరమైన సాంకేతిక పరికరాలను సమకూర్చమని భారత్‌ను పుతిన్ కోరే ఛాన్స్ ఉంది. పుతిన్ వెంట వస్తున్న ప్రతినిధుల టీమ్‌లో ఆంక్షలను ఎదుర్కొంటున్న రష్యా చమురు కంపెనీలు రోస్‌నెఫ్ట్, గాజ్‌ప్రోమ్ నెఫ్ట్ అధిపతులు కూడా ఉన్నారు. సోవియట్ యూనియన్ కాలంలో రష్యాలోని సఖాలిన్-1 ప్రాజెక్టులో భారత్‌కు చెందిన ఓఎన్‌జీసీ విదేశ్‌కు 20 శాతం వాటా ఉండేది. దాన్ని పునరుద్ధరించమని పుతిన్‌ను మోదీ కోరే అవకాశం ఉంది. దీర్ఘకాలం పాటు భారత్‌కు చమురు, సహజ వాయువును సరఫరా చేసే అంశంపై రష్యా అభిప్రాయాన్ని భారత్ తెలుసుకోనుంది. ప్రస్తుతం రష్యాతో భారత్ ఇంధన బంధాన్ని అమెరికా తప్పుపడుతోంది. ఈ నేపథ్యంలో అమెరికాను కవ్వించేలా బహిరంగ ప్రకటనలు



వెలువడకపోవచ్చు.

అమెరికా డాలర్ ఆధిపత్యానికి చెక్ పెట్టే ప్లాన్

భారత్, రష్యాలు ప్రస్తుతం అమెరికా డాలరుతో పాటు తమతమ దేశాల కరెన్సీలలో వాణిజ్య లావాదేవీలు జరుపుతున్నాయి. రానున్న రోజుల్లో పూర్తిగా సొంత కరెన్సీల్లో వాణిజ్యం జరిపేలా వ్యవస్థలను ఏర్పాటు చేసుకునే అంశంపై పుతిన్, మోదీ చర్చించనున్నారు. అందుకే పుతిన్ వెంట రష్యాకు చెందిన స్బర్ బ్యాంక్ సీఈఓ ఇవాన్ నోసోవ్ వస్తున్నారు. వాణిజ్య లావాదేవీల ద్వారా రష్యాకు పెద్దమొత్తంలో భారత రూపాయలు చేరాయి. వాటితో భారత్‌లోని మౌలిక సదుపాయాల రంగంలో పెట్టుబడులు పెట్టాలని స్బర్ బ్యాంక్ యోచిస్తోంది. భారత్‌తో వాణిజ్య లావాదేవీలు జరిపే క్రమంలో రష్యా వ్యాపారులకు రూపాయి విలువ కలిగిన లెటర్ ఆఫ్ క్రెడిట్‌ను జారీ చేసే ప్రక్రియను ఇప్పటికే ఈ బ్యాంకు ప్రారంభించింది. ఒకవేళ దీనిపై భారత్-రష్యాలు ఎలాంటి నిర్ణయాన్ని తీసుకున్నా అమెరికా సీరియస్‌గా స్పందించే అవకాశం ఉంది.

### రక్షణ ఒప్పందాలు

భారత్‌లోని సగానికిపైగా సైనిక వ్యవస్థలు, ఆయుధాలు రష్యావే. అధునాతన క్షిపణి రక్షణ వ్యవస్థలతో పాటు 5వతరం ఎస్‌యూ-57 యుద్ధ విమానాలను రష్యా నుంచి కొనాలని భారత్ భావిస్తోంది. దీనిపై పుతిన్, మోదీ చర్చించనున్నారు. ఎస్-400 గగనతల రక్షణ వ్యవస్థల మరో రెండు స్క్వాడ్రన్‌లను వీలైనంత త్వరగా ఇవ్వాలని పుతిన్‌ను మోదీ కోరే ఛాన్స్ ఉంది.

# రిటైర్మెంట్ బకాయిలు..పెన్షనర్ల హక్కు!

సంవత్సరాల పాటు ప్రభుత్వ వ్యవస్థను నిలబెట్టిన వారు.. ఉద్యోగులు, ఉపాధ్యాయులు.. ప్రజలకు సేవ చేయడంలో జీవితాన్ని అంకితం చేసి పదవీ విరమణ చేసిన తర్వాత, అదే ప్రభుత్వాల నిర్లక్ష్యానికి వారు బలవుతుండటం ఈ రాష్ట్ర పరిపాలనపై తీవ్రమైన ప్రశ్నలు లేవనెత్తుతోంది. చట్టబద్ధంగా రావాల్సిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ నెలల తరబడి అందక పెన్షనర్లు అనుభవిస్తున్న వేదన, కేవలం ఆర్థిక సమస్య కాదు ఇది ఒక మానవతా సంక్షోభం.

భారత కార్మిక చట్టాలకు కొత్త శకం.. శతాబ్దపు పెద్ద సంస్కరణ

ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు మరిచిపోయిన ఈ పరిస్థితిలో, వృద్ధుల హక్కుల కోసం జరుగుతున్న పోరాటం ప్రజాస్వామ్యంలో ఓ హెచ్చరికగా నిలుస్తోంది. ఉద్యోగి రిటైర్ అయిన రోజు ప్రభుత్వం అతడిని గౌరవంగా ఇంటికి సాగనంపాలి. ఆ సమయంలో ఇవ్వాల్సిన గ్రాట్యుటీ, కమ్యూ టేషన్, టీఎస్‌జీఎల్ఐ, జీపీఎఫ్, లీవ్ ఎన్‌కాష్ మెంట్ వంటి మొత్తాలు ఉద్యోగి ప్రభుత్వాల దయాదాక్షిణ్యాల మీద ఇచ్చేం కావు. తన జీవన కాలంలో నెలనెలా జీతం నుంచి మినహాయించుకున్న సొమ్మే.. అవి ఆలస్యం కావడం అంటే? వృద్ధాప్యంలో పెన్షనర్లను మనోవేదనకు గురి చేయడమే. 2024 మార్చి నుంచి పదవీ విరమణ చేసిన సుమారు 14 వేల మందికిపైగా పెన్షనర్లకు సంబంధించిన బకాయిలు నెలల తరబడి నిలిచిపోవడం కేవలం పరి పాలనా లోపం కాదు! మానవీయ వైఫల్యం..




### తెరపై దోస్తీ.. వెనుక కుస్తీ ..ఇదే చైనా దుర్నీతి!

### ఆర్థిక లోటు వీరికి అడ్డుకాలేదా?

పెన్షనర్ అనగానే ఈ దేశంలో ఇప్పటికీ 'భారం' అనే దృక్కోణం ఉంది. కానీ వాస్తవంగా చెప్పాలంటే ప్రభుత్వ వ్యవస్థను నిలబెట్టిన వేర్లు పెన్షనర్లే.. పాఠశాలల్లో విద్యా బోధన నుంచి రెవెన్యూ కార్యాలయాల వరకు, పోలీస్ స్టేషన్ల నుంచి జిల్లా పరిపాలన వరకు, వ్యవస్థలను నడిపించిన వారు పదవీ విరమణ అనంతరం మాత్రం పరాయి వారిగా మారుతారా? పనిచేసినంత కాలం చిన్న మొత్తంలో ప్రభుత్వ జీతంపై ఆధారపడి, రిటైర్ అయ్యాక రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం ఎదురుచూస్తుంటారు. అది ఆలస్యం కావడం కారణంగా వృద్ధ పెన్షనర్లు అప్పుల ఒత్తిళ్లలో చిక్కుకుంటున్నారు. ఈ మానసిక వేదన చివరకు ప్రాణాంతకంగా మారి ఇప్పటివరకు సుమారు 26 మంది పెన్షనర్లు మరణించారన్న విషయం సమాజాన్ని కలచివేసే అంశం. ఇన్ని జరుగుతున్నా ప్రభుత్వం మౌనంగా ఉండటం అమాన వీయం. 'ఆర్థిక లోటు' అన్న ఒకే ఒక వాదన పెన్షనర్ల హక్కులపై దాడి చేసే ఆయుధంగా మారింది. ఆశ్చర్యకరమేమంటే.. సేవ పేరుతో రాజకీయాలకు వచ్చి ఒక్కొక్కరు రెండు మూడు పెన్షన్లు తీసుకుంటున్న వారి వేతనాలు, అలవెన్సులు, అధికార విలాసాలకు ఈ ఆర్థిక లోటు అడ్డు రావడం లేదు.

### సంచార్ సాథీతో.. గోప్యతకు భంగమా?

### పెన్షనర్ల వేదన అరణ్య రోదన..

పెన్షనర్లు ప్రజాస్వామ్య పద్ధతిలోనే తమ గోడును వినిపించారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, మంత్రులు, ముఖ్యమంత్రి కార్యాలయానికి వినతి పత్రాలు అందించారు. 'సమస్య వాస్తవమే, పరిష్కరించాల్సిందే' అనే మాటలు వినిపించాయి. కానీ చర్యలు మాత్రం కనిపించలేదు. చివరకు హైదరాబాద్ ఇందిరాపార్క్‌లో నిర్వహించిన ధర్నాలో వేలాది వృద్ధ పెన్షనర్ల గుండెల్లోని బాధ రోడ్డు మీదకు వచ్చింది. 'మా బకాయిలను ఇవ్వండి.. మమ్మల్ని చంపవద్దు' అన్న ప్లకార్డులు ఈ రాష్ట్ర ప్రజాపాలనకు అద్దం పట్టాయి. అయినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఇందుకు మీడియా కవరేజ్ సరిగ్గా లేదనే విమర్శ ఉంది. ప్రజాస్వామ్యంలో పోరాడలేని వృద్ధుల సమస్యలకు స్వరం ఇవ్వాల్సిన బాధ్యత మీడియాపై ఉంది. కానీ ఇది ఎక్కడో ఇది తప్పిపోయింది. ఇది వ్యవస్థల వైఫల్యం కాకపోతే మరేమిటి? సామాజికవేత్త బక్క జడ్సన్ లాంటి వారు నిస్వార్థంగా తమ వైకల్యాన్ని సైతం లెక్కచేయకుండా ప్రభుత్వానికి వినతులు సమర్పించినా స్పందన లేకపోవడం పాలకుల నిర్లక్ష్యాన్ని మరింత స్పష్టం చేస్తోంది.

బ్యాంకింగ్ రంగంలో భారీ మార్పులు.. బ్యాంకుల విలీనం అవసరమా?

### ఇది భిక్ష కాదు.. హక్కు!

పెన్షనర్లు అడుగుతున్నది దానం కాదు. వారి శ్రమకు లభించే న్యాయమైన హక్కు మాత్రమే. రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఆలస్యం అనేది ఒక ఆర్థిక నిర్ణయం కాదు, ఒక మానవతా పరీక్ష. పాలకులే తాము చెప్పుకున్నట్టుగా తల్లిదండ్రుల పట్ల బాధ్యతను గుర్తిస్తే, జీవితాంతం ప్రభుత్వానికి సేవ చేసిన పెన్షనర్లు కూడా తల్లిదండ్రులాంటి వారేనని గుర్తించాలి. ఇకైనా ప్రభుత్వం చొరవ తీసుకొని పెండింగ్‌లో ఉన్న రిటైర్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి. మరింత ఆలస్యం జరిగితే జరిగే నష్టానికి ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుంది. ప్రజాస్వామ్యంలో హక్కుల కోసం వృద్ధులు రోడ్ల మీద నిలబడాల్సి వస్తే, అది పాలన ఓటమి. ఆ ఓటమిని ఒప్పుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందా! లేదంటే? ఇప్పటికైనా మానవీయ నిర్ణయం తీసుకొని పెన్షనర్ల కన్నీళ్లకు ముగింపు పలకాలి.

# సంపాదకీయం

## ఆఖరి అంకంలో సాయుధ పోరాటం

హిడ్మా ఎన్‌కౌంటర్, పెద్ద ఎత్తున మావోయిస్టుల అరెస్టులు, లొంగుబాట్లతో పీపుల్స్‌వార్/ మావోయిస్టు పంథా ముగింపు దశకి వచ్చింది. చరిత్ర పునరావృతమైనట్లయింది. 1968లో విజయవాడలో తరిమెల నాగిరెడ్డి, దేవులపల్లి, కొల్లా వెంకయ్య తదితరుల నాయకత్వంలో వెలసిన ఏపీసీసీఆర్ ద్వారా సాయుధ పోరాట పంథాకు జరిగిన అంకురార్పణ శ్రీకాకుళం, వరంగల్, జగిత్యాల, ఇంద్రవెల్లి మీదుగా దేశమంతా పాకింది. ఈ క్రమంలో సీపీ గ్రూప్, పీపుల్స్‌వార్, లిన్‌పియావో/ రెడ్‌ఫ్లాగ్ (రవూఫ్), పైలా గ్రూప్, జీవీ గ్రూప్, ఫణిబాగ్చి వర్గం, కేఆర్ గ్రూప్, జనశక్తి, చలమన్న గ్రూప్, ఆర్‌వోసీ%-% అలా చీలికలు పీలికలవుతూ ఝార?ండ్ అడవుల్లోని ఎంసీసీతో కలిసిపోయింది. ఒక సమయంలో నేపాల్‌లోని ప్రచండ వర్గం నుంచి శ్రీలంకలోని ఎల్‌టీటీఈ వరకు సంబంధాలు పెట్టుకుని రెడ్ కారిడార్ ఏర్పరిచింది. ఏదో ఒక నాటికి దుర్భేద్య స్థావరాలు అవసరమవుతాయనే కొండపల్లి సీతారామయ్య దూరాలోచన మేరకు వింధ్యారణ్యాల్లోని ఆదివాసీ ప్రాంతాల్లో వైద్యులు, టీచర్ల రూపంలో 1980ల నుంచే బేస్ ఏర్పరచుకున్నారు. ఆ స్థావరాలే ఇప్పటిదాకా ఉద్యమ నాయకత్వాన్ని కాపాడుకుంటూ వచ్చాయి. ఒకానొక సమయంలో అసలీ దావానలాన్ని ఆపగలమా అనే సందేహం పాలకవర్గాల్లో కలిగింది. కానీ ఊహించని స్థాయిలో విరుచుకుపడిన టెక్నాలజీ కారణంగా, ఆత్మరక్షణ వ్యూహాలతో ఉద్యమ విస్తరణ వెనుకబడడంతో సాయుధ పోరాటం చివరికొక అనాథలా ముగియడం సామాజిక విషాదం. భారతదేశంలో సాయుధ పోరాటాలు, మావోయిస్టు పార్టీ పాత్రలపై ఏదో ఒక రోజు సమగ్ర చరిత్ర లిఖితమవుతుంది. ఈ ఉద్యమం మిగిల్చిన నెత్తుటి మరకలు, త్యాగాలు, అరాచకాలు, అన్నివైపులా జరిగిన ప్రాణనష్టం, క్రమేపీ కుంచించుకుపోయిన మేధావి వర్గం పోషించిన పాత్ర, జరిగిన వాగ్వాదాలు, పంథాల మధ్య ఘర్షణలు ఎలాగూ అక్షరాలకెక్కుతాయి. అరవయ్యేళ్ల సాయుధ పోరాట ఆలోచనా స్రవంతిలో, కీలక సమయాల్లో జరిగిన నిర్ణయాల గురించి విపులంగా పరిశోధిస్తే, తప్పొప్పులను తూకం వేసుకోవడమే కాక, రాబోయే తరాల ఆలోచనలకు ఒక దిక్సూచి దొరుకుతుంది. చైనాను మావో నడిపిన రోజుల్లో ముందడుగు (గ్రేట్ లీప్ ఫార్వర్డ్), సాంస్కృతిక విప్లవం పేరిట జరిగిన అరాచక ఆలోచనలు, సాయుధ పోరాటాలని అభివృద్ధి చెందుతున్న ఇతర దేశాలకు ఎగుమతి చెయ్యాలన్న నిర్ణయంలో భాగంగా భారతదేశంలో సాయుధ పోరాటానికి పునాది వేసి, రాళ్లు పేర్చింది అప్పటి 'గ్యాంగ్ ఆఫ్ ఫోర్.' అలా విదేశీ ఉత్ప్రేరకాల మూలాలున్నప్పటికీ, చారు మజుందార్, వెంపటాపు సత్యం, కొండపల్లి సీతారామయ్య లాంటి అతి సాధారణ వ్యక్తులు అన్ని లక్షల మందిని సాయుధ విప్లవం వైపు, అజ్ఞాత జీవితం వైపు, త్యాగాలు, మరణాల వైపు నడిపించగలిగారంటే, అప్పటి ప్రధాన రాజకీయ స్రవంతి, పాలనా యంత్రాంగం, ప్రజల సమస్యలు, ఆలోచనల పట్ల ఎంత గుడ్డితనంతో వ్యవహరించాయో అర్థమవుతుంది. మావో బతికుండగానే నక్సల్బరీ వసంత గర్జన కలకత్తా వీధుల్లో శవమై తేలింది. శ్రీకాకుళ రైతాంగ పోరాటం అనుకోకుండా జరిగిన ఒక ఎన్‌కౌంటర్‌తో నిశ్శబ్దమైపోయింది. చంద్ర పుల్లారెడ్డి మరణానంతరం కూడా పరిమిత హింసతో ఆ గ్రూపు కొనసాగింది. కానీ పోలీసులతో తలపడడానికి, కవ్వింపు చర్యలకు దూరంగా ఉంది. కానీ వీటన్నిటికీ నేపథ్యంలో కొండపల్లి మొదలెట్టిన పీపుల్స్‌వార్ గ్రూప్ మొదటి నుంచీ దూకుడుతనాన్నే ప్రదర్శించింది. మరి గతంలో వచ్చి పోయిన పాలపొంగుల్ని, వాస్తవ విప్లవ పరిస్థితుల్ని సరిగ్గానే అంచనా వేసిందా? 1976లో మావో మరణానంతరం గ్యాంగ్ ఆఫ్ ఫోర్‌ని తరిమికొట్టి, డెంగ్ నాయకత్వంలో చైనా పూర్తిగా సంస్కరణవాదం వైపు మళ్లడాన్ని ఏ మాత్రం సరిగ్గా అర్థం చేసుకుంది? ఎమర్జెన్సీలో జరిగిన అణచివేతకు ప్రతీకారంగా యువ విప్లవకారులు అరాచక హత్యల వైపు మళ్లినప్పుడు మేధావి వర్గం ఏ మేరకు గైడ్ చేసింది? భారత రాజకీయాల్లో భార్గవ కమిషన్ల వాతావరణం శాశ్వతమనుకున్నారా? అతివాద, మితవాద వర్గాల ఘర్షణల్లో ప్రతిసారీ అతివాదులదే పైచేయి అయింది. అతివాదాన్ని సమర్థించే మేధావి వర్గ పరిమాణం కృశించిపోతుండగా, మితవాద మేధావులు క్రమేపీ విత్‌డ్రా అయిపోయారు. 1990 సోవియట్ యూనియన్ పతనం నుంచి నేర్చుకున్నదేమిటి? చరిత్ర గమనాన్ని గుర్తించారా? కొండపల్లిని బహిష్కరించడం, తర్వాత వరుసగా కర్నూలులో కన్నబీరన్, గుంటూరులో బాలగోపాల్ నిష్క్రమణ... సాయుధ పోరాటాన్ని ఏ దుస్సాహసాల వైపు నడిపించాయి? ఒక పక్క ఎన్నికలు బహిష్కరించమని పిలుపులిస్తూ, పోలింగ్ స్టేషన్ల మీద దాడులు చేస్తూ, బ్యాలెట్ బాక్సులు ధ్వంసం చేస్తూ, ఇంకో పక్క 1983, 85 ఎన్నికలలో ఎన్టీఆర్‌ను, 1989లో చెన్నారెడ్డిని, 1994లో మళ్లీ ఎన్టీఆర్‌ను సమర్థించి, 1999, 2004లో తెలుగుదేశానికి బద్ధ వ్యతిరేకంగా పనిచేసి ఏం సాధించారు? వీళ్లతో ఎప్పటికయినా ప్రమాదమే అని అన్ని ప్రధాన పార్టీలకూ సంకేతాలివ్వడం తప్ప! తీరా 2009 నాటికి ఎన్నికలలో ఏ ప్రభావమూ చూపలేని పరిస్థితికి దిగజారిపోయారు.

# వెనక్కి తగ్గిన 'సాథీ'!




ఉద్దేశాలు మంచివైనప్పుడు దాపరికాలు అవసరం లేదు. జనానికి మేలు చేయటమే ధ్యేయమైనప్పుడు చాటుమాటు చర్యలు సరికాదు. రెండేళ్ల క్రితం తీసుకొచ్చిన 'సంచార్ సాథీ' యాప్ మూణ్ణెల్లలో ఫోన్లలో ఉండితీరాలంటూ కేంద్రం మొబైల్ ఉత్పత్తిదారులకు మొన్న శుక్రవారం చడీచప్పుడూ లేకుండా ఇచ్చిన ఆదేశాలు తీవ్ర వివాదాస్పదం కావటం ఇందువల్లే. మీడియాలో, సామాజిక మాధ్యమాల్లో వెల్లువెత్తిన విమర్శలకు జడిసి ఆ ఆదేశాలను వెనక్కి తీసుకోవాల్సి వచ్చింది. ఇక్కడ ఉత్పత్తవుతున్న, దిగుమతవుతున్న ఫోన్లకు వర్తించటంతోపాటు ఇప్పటికే వినియోగదారుల దగ్గరున్న ఫోన్లకు సాఫ్ట్‌వేర్ ద్వారా ఈ యాప్‌ను చేరేయాలని టెలికమ్యూనికేషన్ల విభాగం మూడు రోజుల క్రితం మొబైల్ ఉత్పత్తిదారుల్ని ఆదేశించింది. తాజాగా అది తప్పనిసరి కాదంటూ ప్రకటించింది. పౌరుల శ్రేయస్సును ఆశించి, వారు మోసగాళ్ల బారిన పడకుండా చూసేందుకు ఇది రూపొందించామనీ, ఇందులో గూఢచర్యం లేదా ఫోన్ సంభాషణల పర్యవేక్షణ ఉద్దేశం లేనేలేవనీ కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రి జ్యోతిరాదిత్య సింధియా సంజాయిషీ ఇచ్చారు. దాదాపు కోటిన్నరమంది దీన్ని డౌన్‌లోడ్ చేసుకుని లబ్ధి పొందుతున్నారనీ, 41 లక్షల మోసపూరిత మొబైల్ నంబర్లను గుర్తించి నిరోధించామనీ, అపహరించిన దాదాపు 26 లక్షల మొబైల్ సెట్ల జాడ కనిపెట్టి 7 లక్షల సెట్లను వాటి యజమానులకు అందించా మనీ సింధియా చెబుతున్నారు. ఈ గణాంకాలతో విభేదించాల్సిన అవసరం లేదు. కానీ యాప్ ద్వారా ప్రయోజనాలు వెల్లువెత్తుతుంటే ఆ మాటే చెప్పి, మరింతమందిని ప్రోత్స హించవచ్చు. తదుపరి చర్యలు అవసరమనుకుంటే వెల్లడించవచ్చు. ఇదేం లేకుండా రహస్య చర్య ఆంతర్యమేమిటి? దాదాపు నలభయ్యేళ్ల క్రితం అప్పటి ప్రధాని రాజీవ్ గాంధీ 'పోస్టల్ బిల్లు' తీసుకొచ్చి నప్పుడు జరిగిందేమిటో పాలకులు గ్రహించివుంటే వ్యక్తిగత గోప్యతను పౌరులు ఎంత ప్రాణప్రదంగా పరిగణిస్తారో అర్థమై ఉండేది. కనీవినీ ఎరుగని స్థాయిలో 400 స్థానాలకు పైగా కైవసం చేసుకుని, తిరుగులేదనుకున్నవేళ పౌరులకు తెలియకుండా వారి ఉత్తరా లను చదివేందుకుద్దేశించిన బిల్లు తీసుకొచ్చి ఆయన అభాసుపాలయ్యారు. జస్టిస్ పుట్టస్వామి కేసులో 2017లో సుప్రీంకోర్టు వ్యక్తిగత గోప్యతను ప్రాథమిక హక్కుల్లో చేర్చింది. జాతీయ భద్రత లేదా సముచిత ప్రజాప్రయోజనం ఉన్నదని ప్రభుత్వం భావిస్తే గోప్యత నియంత్రణకు తగిన చట్టం తీసుకురావొచ్చని స్పష్టం చేసింది. అప్పుడు ప్రజల్లో, పార్లమెంటులో విస్తృత చర్చ జరుగుతుంది. ఇవేమీ లేకుండా ఒక నోటీసు ద్వారా పనికానిచ్చేద్దామనుకోవటం ప్రజాస్వామ్యంలో చెల్లుబాటవుతుందా? అభివృద్ధి చెందిన దేశాలతో పోల్చినా మన దగ్గర డిజిటల్ వినియోగం బాగా పెరిగింది. క్రయవిక్రయాలు, చెల్లింపులు, వసూళ్లు, ఆన్‌లైన్ నమోదులు ముమ్మర మయ్యాయి. వాటితోపాటే సైబర్ నేరాలు ఎక్కువయ్యాయి. డిజిటల్ అరెస్టు పేరుతో మోసగాళ్లు కోట్లు కాజేస్తున్నారు. ఆ నేరగాళ్లను పట్టుకోవటానికీ, పోగొట్టుకున్న ఫోన్లు పొందేందుకూ 'సంచార్ సాథీ' తోడ్పడటం నిజమే కావొచ్చు. కానీ గుప్పెడుమంది నేరగాళ్లను పట్టుకోవడానికి కోట్లాదిమందిని నిఘా నీడలోకి తెస్తామనటం ఏం తర్కం? ఉత్పత్తిదారులకు తప్పనిసరంటూ ఆదేశాలిచ్చి, ఇష్టపడకపోతే వినియోగదారులు తొలగించుకోవచ్చని చెప్పడంలో మర్మమేమిటి? వ్యక్తిగత గోప్యత విషయంలో పౌరులకు ఎంత పట్టింపు ఉంటుందో నిత్యజీవితంలో చూస్తుంటాం. తల్లిదండ్రులు తమ ఫోన్లు గమనిస్తున్నారంటే పిల్లలకు కోపం. ప్రాణ స్నేహితుడైనా చాటుగా ఫోన్ చూస్తే సహించరు. భార్యాభర్తలే ఒకరి ఫోన్లు మరొకరు చూశారని తెలిస్తే దుమ్మెత్తిపోసుకుంటారు. అలాంటిది ప్రభుత్వ నిఘాకు అవకాశమిచ్చే యాప్‌ను జనం అంగీకరించగలరా? కాల్స్ వినేందుకూ, ఎస్సెమ్మెస్‌లు, ఫోన్ నంబర్లు, ఫొటోలు వగైరాలన్నిటినీ చూసేందుకూ... ఆఖరికి మనకు తెలియకుండా కెమెరా వినియోగానికి కూడా ఈ యాప్ అవకాశమిస్తుందన్నది నిపుణుల మాట. బహుశా '1984' రచయిత జార్జి ఆర్వెల్ కూడా ఇంత చేటు నిఘా ఊహించలేదు. ఏదేమైనా ప్రభుత్వం వెనక్కి తగ్గింది. అది వివేకవంతమైన చర్య.

# చిరకాల బంధానికి కొత్త చివుళ్లు!



రష్యా అధ్యక్షుడు పుతిన్ దాదాపు నాలుగేళ్ల తరవాత నేడు ఢిల్లీకి వస్తున్నారు. ఇరవై మూడో ఇండియా-రష్యా వార్షిక శిఖరాగ్ర భేటీలో భాగంగా ప్రధాని మోదీతో ఆయన సమావేశం కానున్నారు. ఆంక్షలను తోసిరాజని రష్యా చమురును భారత్ కొంటుండటంపై అమెరికా గుర్రుగా ఉంది. పైగా, తమ సరకులు, రక్షణ సామగ్రికి తలుపులు బార్లా తెరవాలని ఇండియాపై ఒత్తిడి తెస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో పుతిన్ భారత పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. ఇంధనం, రక్షణ, దౌత్యం అనే మూడు స్తంభాలపై రష్యాతో ఇండియా బంధం అనాదిగా ముడిపడి ఉంది. ఇందులో ఇంధనం ఇరు దేశాల సంబంధాల్లో కీలకంగా నిలుస్తోంది. ఇండియా చమురు దిగుమతుల్లో దాదాపు 35శాతం వాటా రష్యాదే. 2021లో మాస్కో నుంచి 230 కోట్ల డాలర్ల విలువైన చమురును ఇండియా కొంది. 2024లో అది 5,270 కోట్ల డాలర్లకు చేరింది. రాయితీపై లభిస్తున్న చమురును పెద్దమొత్తంలో తెప్పించుకోవడం ఇండియా ఇంధన భద్రతకు అక్కరకొస్తోంది. రక్షణ రంగంలోనూ ఇరు దేశాల సంబంధాలు బలంగా ఉన్నాయి. ఫైటర్ జెట్లు, జలాంతర్గాములు, ట్యాంకులు, గగనతల రక్షణ వ్యవస్థలు తదితరాలను భారత్‌కు రష్యా సరఫరా చేస్తోంది. వాటికి సంబంధించిన సేవలనూ అందిస్తోంది. బ్రిక్స్, షాంఘై సహకార సంస్థ, తూర్పు ప్రాంత ఆర్థిక మండలి తదితర బహుళపక్ష వేదికలకు తోడు అణుశక్తిలో సహకారం, అంతరిక్ష అన్వేషణ, ఎరువులు, అనుసంధాన ప్రాజెక్టులు వంటి వాటితో ఇరు దేశాల దౌత్య సంబంధాలు అల్లుకుపోయాయి. అమెరికా, బెల్జియం, జపాన్ తదితరాలతో బంధాన్ని ఇండియా పటిష్ఠం చేసుకుంటున్నా, వ్యూహాత్మక స్వయంప్రతిపత్తి పరంగా మాస్కోతో మైత్రికి విశేష ప్రాధాన్యమిస్తోంది.

### నమ్మకమైన నేస్తం

పుతిన్‌తో భేటీలో మరిన్ని ఎస్-400 ట్రయంఫ్ వ్యవస్థలు, విడిభాగాలు, సైనిక సామగ్రి నవీకరణల గురించి భారత్ చర్చించవచ్చు. ఎస్‌యూ-57 స్టెల్త్ యుద్ధ విమానాల గురించీ మంతనాలు సాగించవచ్చు. అమెరికా ఆంక్షలకు గురికాని రష్యన్ సంస్థల నుంచి దీర్ఘకాలిక చమురు కాంట్రాక్టులను ఇండియా కుదుర్చుకునే అవకాశం ఉంది. రష్యన్ ఇంధన ప్రాజెక్టుల్లో ఇండియా పెట్టుబడుల పునరుద్ధరణ, అణుసహకార పురోగతి తదితరాలపైనా చర్చలు సాగవచ్చు. అలాగే క్రిటికల్ మినరల్స్, తయారీలలో సహకారం, రష్యా ఫార్ ఈస్ట్ విధానంతో ఇండియాను భాగంచేసే సముద్ర అనుసంధానతపైనా మాటామంతీ జరగవచ్చు. మారుతున్న భౌగోళిక రాజకీయాల్లో రష్యాతో బంధాన్ని ఇంకా బలోపేతం చేసుకోవడం ప్రధాన అంశం. ఇందులో భాగంగా రక్షణ రంగ సరఫరాలు, నిర్వహణ కాంట్రాక్టులు, యుద్ధ విమానాలు, ట్యాంకులు, జలాంతర్గాములకు సంబంధించిన సాంకేతికతల నవీకరణపై ప్రధానంగా దృష్టి సారించవచ్చు. ఇంకోపక్క సహజ వాయు (ఎన్ఎల్‌జీ) క్షేత్రాల్లో ఇండియా పెట్టుబడులను పునరుద్ధరించడం, అణుశక్తి కర్మాగారాల నిర్మాణాన్ని వేగవంతం చేయడం తదితరాలపై రష్యా దృష్టి సారించవచ్చు. దిర్హమ్‌ను ఉపయోగించి లేదా భారత రూపే వ్యవస్థతో రష్యా ఎస్‌పీఎఫ్ఎస్ వ్యవస్థను అనుసంధానించడం ద్వారా నూతన చెల్లింపుల చట్రానికి ఆమోదం తెలిపే అవకాశమూ ఉంది. ఈ పరిణామం ఇరు దేశాల సంబంధాల స్థిరీకరణకు తోడ్పడుతుంది. ఉమ్మడిగా రక్షణ పరికరాల తయారీ, చెన్నై-వ్లోదివోస్తాక్ నడవా, అంతర్జాతీయ ఉత్తర-దక్షిణ రవాణా నడవా లాంటి అంశాలూ చర్చకు రావచ్చు. ప్రచ్ఛన్న యుద్ధకాలంలో అమెరికా పాకిస్థాన్‌కు వంత పాడింది. 1971 యుద్ధంలో దానికి ఆయుధ సాయమూ చేసింది. ఆ సమయంలో సోవియట్ యూనియన్ మనకు కీలకమైన రక్షణ సామగ్రి అందించింది. ఐరాసలో దౌత్యపరంగా దన్నుగా నిలిచింది. చైనాతో 1962 యుద్ధం తరవాత మాస్కో దిల్లీ వెంట నిలిచింది. కశ్మీర్ విషయంలో ఎన్నోసార్లు అంతర్జాతీయ వేదికలపై భారత్ తరఫున వకాల్తా పుచ్చుకుంది. 1998లో ఇండియా అణు పరీక్షల దరిమిలా అమెరికా ఆంక్షలు విధించింది. ఆ తరవాత భారత్‌కు రక్షణ భాగస్వామిగా రష్యా కొనసాగింది. దశాబ్దాలుగా పాశ్చాత్య దేశాలు ఇండియాకు నిలిపేసిన వ్యూహాత్మక సాంకేతికతలను రష్యా నేనున్నానంటూ సరఫరా చేసింది. ఇప్పటికీ భారత్ వినియోగిస్తున్న రక్షణ సామగ్రిలో 70శాతం దాకా రష్యా నుంచి అందినవే. కేవలం వాణిజ్య కోణంలో కాకుండా కష్టకాలంలో ఆదరువుగా ఇరు దేశాల భాగస్వామ్యం వృద్ధిచెందింది.

భారీ వాణిజ్య లోటు

రష్యాతో భారత్ వాణిజ్యం చాలా లోటులో కొనసాగుతోంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రష్యాకు ఇండియా ఎగుమతుల విలువ 430 కోట్ల డాలర్లు. తరవాతి ఏడాది అది 490 కోట్ల డాలర్లకు చేరింది. కానీ, 2023-24లో రష్యా నుంచి 6,320 కోట్ల డాలర్ల విలువైన సరకులను ఇండియా తెప్పించుకుంది. తరవాతి సంవత్సరం అవి 6,380 కోట్ల డాలర్లకు పెరిగాయి. ఇంధన భద్రత, ఇతర అవసరాలకోసం రష్యాపై భారత్ ఎక్కువగా ఆధారపడుతోంది. మన ఎగుమతులేమో అరకొరగా ఉంటున్నాయి. ద్వైపాక్షిక వాణిజ్య వృద్ధికి ఇది అవరోధంగా నిలుస్తోంది. కాబట్టి మన ఎగుమతులు పెరగాల్సి ఉంది. అంతర్జాతీయ నగదు బదిలీ వ్యవస్థ అయిన స్విఫ్ట్ నుంచి పాశ్చాత్య దేశాలు రష్యాను తప్పించిన తరవాత చెల్లింపులు బహుళ కరెన్సీలకు మారాయి. చమురు కొనుగోలు కోసం ఇండియా చెల్లించిన రూ.60 వేల కోట్లు ఇప్పటికే భారతీయ ఖాతాల్లో వృథాగా పడిఉన్నాయి. ఈ నేపథ్యంలో తేలిగ్గా ఖర్చు పెట్టడానికి లేదా మార్చుకోవడానికి అవకాశం ఉన్న యూఏఈ దిర్హమ్‌లలో చెల్లింపులకు రష్యా మొగ్గు చూపుతోంది. పుతిన్‌తో భేటీలో ఇదీ చర్చకు రావచ్చు. ప్రస్తుత పుతిన్ పర్యటన ప్రచ్ఛన్న యుద్ధకాలపు దౌత్యరీతికి చెందింది కాదు. పొంచి ఉన్న విపత్తులు, అస్తవ్యస్తమైన సరఫరా గొలుసులు, ఆర్థిక గందరగోళ పరిస్థితులపై చర్చలకు ఇది ఉపకరిస్తుంది. చర్చలు కొద్దిమేర ఫలవంతమైనా చమురు, రక్షణ పరంగా దన్ను లభిస్తుంది. చర్చల్లో మరింత పురోగతి నెలకొంటే, అది ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థలను పునర్నిర్వచిస్తుంది. అంతిమంగా పుతిన్ పర్యటన భాగస్వామ్య పక్షాలను ఎంచుకోవడానికి ఉద్దేశించింది కాదు- చీలికలుపీలికలైన ప్రస్తుత ప్రపంచంలో మనకు తోడుగా నిలిచేవారితో బంధాన్ని మరింత బలోపేతం చేసుకోవడానికి తలపెట్టింది!

# భారత కార్మిక చట్టాలకు కొత్త శకం.. శతాబ్దపు పెద్ద సంస్కరణ



భారతదేశంలో శ్రామిక చట్టాలకు కొత్త శకం ఆరంభమైంది. కేవలం చారిత్రక సంస్కరణ మాత్రమే కాదు, దేశంలోని ప్రతి శ్రామికుడికి గౌరవాన్ని, భద్రతను కల్పించే దిశగా ఎన్డీయే ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోవడం హర్షణీయం. నూతన కార్మిక చట్టాలు దేశాభివృద్ధికి బాటలు వేసే సంస్కరణలు. దేశ కార్మిక చట్టాల చరిత్రలో ఇది ఒక గొప్ప సంస్కరణగా నిలుస్తుంది.

తెరపై దోస్తీ.. వెనుక కుస్తీ ..ఇదే చైనా దుర్నీతి!

సరళత, పారదర్శకత, సమర్థత, కార్మికుల సంక్షేమానికి నాలుగు నూతన కార్మిక చట్టాలు దోహదపడతాయి. అందరికీ సాంఘిక భద్రత, అసంఘటిత రంగం, గిగ్ వర్కర్లు, ప్లాట్ ఫార్మ్ వర్కర్ల వంటి వర్గాలకు కూడా రక్షణ పొందే అవకాశం లభించింది.

రిటైర్మెంట్ బకాయిలు.. పెన్షనర్ల హక్కు!

40 కోట్ల మందికి కనీస వేతనం..

దేశంలోని 40 కోట్ల మందికి కనీస వేతనం, సామాజిక భద్రత, గ్రాట్యుటీ వంటి కీలక ప్రయోజనాలను లభించ నున్నాయి. నూతన కార్మిక చట్టాలతో పరిశ్రమలకు సరళీకృత విధానాలు, పెట్టుబడులు, ఉత్పత్తి, ఉద్యోగావకాశాలు పెరిగేలా వ్యవస్థను రూపొందించారు. అంతేకాకుండా వృత్తిపరమైన భద్రత, ఆరోగ్యం, తదితర అంశాలు ఈ చట్టాలతో మెరుగైన పద్ధతిలో అమలు చేయడానికి అవకాశం ఉంటుంది. ఈ చట్టాలు కాగితాలపైనే కాకుండా కార్మికుల జీవితాల్లో మార్పు తీసుకు వస్తాయి. 29 పాత కార్మిక చట్టాలను సరళతరం చేస్తూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని సంఘటిత, అసం ఘటిత రంగాల్లోని లక్షలాది మంది కార్మికులకు కనీస వేతనం, సామాజిక భద్రత, గ్రాట్యుటీ వంటి కీలక ప్రయో జనాలకు హామీ లభిస్తున్నది.

సంచార్ సాథీతో.. గోప్యతకు భంగమా?

వందేళ్లుగా అవే చట్టాలు.. మార్పు తథ్యం!

తాజా కోడ్‌లలో మహిళలకు హక్కులు, భద్రతను మరింత పెంచడం, ప్రమాదకరమైన ప్రాసెసింగ్ కేంద్రాలు సహా అన్ని చోట్లా దేశవ్యాప్తంగా ఈఎస్ఐసీ సౌకర్యం కల్పిం చడం, సింగిల్ రిజిస్ట్రేషన్, లైసెన్స్, రిటర్న్ వ్యవస్థలు ఏర్పాటు చేయడం వంటి ప్రధాన సంస్కరణలు ఉన్నాయి. ఈ నాలుగు స్మృతులతో ఉపాధిని సంఘటితం చేయడం, కార్మికుల సంరక్షణను బలోపేతం చేయడం, కార్మిక నిర్వహణ వ్యవస్థను సులభతరం, సురక్షితం చేయడంతో పాటు అంతర్జాతీయంగా అనుసంధానించవచ్చు. మనదేశంలో 1930- 50 మధ్య రూపొందించిన కార్మిక చట్టాలే నేటికీ అమలులో ఉన్నాయి. ప్రస్తుత తరానికి ఆ చట్టాలు సరిపోవనే ఆందోళనలు ఉన్న సంగతి విదితమే. కొత్త కొత్త సమస్యలను అధిగమించేందుకు నూతన కార్మిక కోడ్‌లను కేంద్రం రూపొందించడం ద్వారా కార్మికులకు ఎంతో మేలు చేసింది.

బ్యాంకింగ్ రంగంలో భారీ మార్పులు.. బ్యాంకుల విలీనం అవసరమా?

### 29 కార్మిక చట్టాల హేతుబద్ధీకరణ..

ఇప్పటి వరకు అమల్లో ఉన్న కార్మిక చట్టాలను సమీక్షించిన కేంద్ర ప్రభుత్వం తాజాగా నాలుగు కొత్త లేబర్ కోడ్‌లను ప్రకటించింది. వేతనాల కోడ్- 2019, సామాజిక భద్రతా కోడ్- 2020, పారిశ్రామిక సంబంధాల కోడ్- 2020, వృత్తి భద్రత, ఆరోగ్యం, పని పరిస్థితుల కోడ్- 2020 ఇందులో ఉన్నాయి. ఇవి నవంబర్ 21 నుంచి అమల్లోకి వచ్చాయి. ఇవి అన్ని రంగాలకూ వర్తించనున్నాయని.. కార్మికుల భద్రత మెరుగుపరచడానికి, అలసటను తగ్గించడానికే కాక భద్రత, అదనపు ప్రయోజనాలు లభిస్తాయి అని చెబుతున్నారు.

### కార్మికులకు వెసులుబాటు..

కొత్త కార్మిక నియమావళి ప్రకారం అతిపెద్ద మార్పులలో ఒకటి రోజువారీ పని పరిస్థితులు, ఉద్యోగులు ఎంతకాలం పని చేస్తారు, వారు ఎప్పుడు వేతనంతో కూడిన సెలవులకు అర్హులు, వారు ఎంత ఓవర్ టైం తీసుకోవచ్చు, వారు ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలకు అర్హులు లాంటివి నిర్ణయి స్తుంది. ఇప్పటివరకు, ఉద్యోగులు వార్షిక వేతనంతో కూడిన సెలవుకు అర్హత సాధించడానికి ముందు ఒక క్యాలెండర్ సంవత్సరంలో 240 పని దినాలను పూర్తి చేయాల్సి ఉండేది. కొత్త కోడ్‌లు ఆ అవసరాన్ని 180 రోజులకు తగ్గించాయి. అంటే ఇప్పుడు ఒక కార్మికుడు ఏడాదిలో చాలా ముందుగానే సెలవుకు అర్హుడు అవుతాడు. ఇది తయారీ, వస్త్రాలు, రిటైల్, నిర్మాణం, హాజరు నియమాలు సాంప్ర దాయకంగా కఠినంగా ఉండే ఇతర రంగాలలోని వారికి పెద్ద మార్పు అని చెప్పవచ్చు.

### ఉచిత వార్షిక ఆరోగ్య తనిఖీ..

కొత్త కోడ్‌ల ప్రకారం రోజుకు ఎనిమిది గంటలు, వారానికి 48 గంటలు పని చేయాలనే నియమం అలానే ఉంటుంది. కానీ వాటిని ఎలా ఏర్పాటు చేసుకోవచ్చనేది మాత్రం మారుతుంది. దీనిని వారంలో నాలుగు రోజులు 12 గంటలు, వారంలో దాదాపు 9.5 గంటలు ఐదు రోజులు, వారంలో రోజుకు ఎనిమిది గంటలు, ఆరు రోజులు కింద విభజించుకోవచ్చు. దీంతో పాటూ ఓవర్ టైమ్ పరిమితిని స్థానిక అవసరాల ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వాలు తమ సొంత పరిమితులను నిర్ణయించుకోవచ్చు. కొత్త కోడ్‌లలో మరో ప్రధాన మార్పు.. ఆరోగ్యం, వైద్య కవరేజ్. 40 ఏళ్లు పైబడిన ప్రతి ఉద్యోగికి

# పులివెందులలో డివిజనల్ అభివృద్ధి అధికారి నూతన కార్యాలయం ప్రారంభం

## రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన జడ్పిటిసి మా రెడ్డి లతా రెడ్డి





పులివెందుల **కదిలించే వార్త/ డిసెంబర్ 04 :** పులివెందులలో డివిజనల్ అభివృద్ధి అధికారి నూతన కార్యాలయంను పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ?పులివెందుల మున్సిపాలిటీలోని మినీ సెక్రటరియేట్ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన డివిజనల్ అభివృద్ధి అధికారి డివోషనల్ డెవలప్మెంట్ ఆఫీస్ నూతన కార్యాలయాన్ని గురువారం నాడు పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ?ఈ సందర్భంగా మారెడ్డి లతా రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి, రిబ్బన్ కట్ చేసి ఆఫీసులోకి ప్రవేశించారు. అనంతరం వారు మాట్లాడుతూ, పరిపాలనా సౌలభ్యం కోసం మరియు ప్రజలకు మెరుగైన సేవలందించే దిశగా ఈ కార్యాలయం ఉపయోగపడుతుందని తెలిపారు. డివిజనల్ స్థాయి అభివృద్ధి పనుల పర్యవేక్షణ ఇకపై మరింత సులభతరం అవుతుందని మారెడ్డి లతా రెడ్డి పేర్కొన్నారు. ?ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి,రాష్ట్ర మార్క్ ఫైడ్ డైరెక్టర్ వంగల శశిభూషన్ రెడ్డి కూటమి నాయకులు,కార్యకర్తలు ఆర్డీవో చిన్నయ్య, రెవిన్యూ అధికారులు మరియు ఇతర ముఖ్య అధికారులు పాల్గొన్నారు..

## సాయినాధునికి విశేష పూజలు

# ఆలయ అభివృద్ధికి సహకరించండి

## ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య



పులివెందుల **కదిలించే వార్త/ డిసెంబర్ 04 :** పులివెందుల పట్టణం పార్నపల్లి రోడ్డు మొట్టమొదటగా కొలువైయున్న షిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం షిరిడి సాయినాధునికి విశేష పూజలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆలయ ప్రాంగణం దీపాలంకరణలతో మొ క్కులు చెల్లించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మురళి స్వామి ఆధ్వర్యంలో ఉభయదారులచే తెల్లవారుజామున నుండి షిరిడి సాయినాధునికి కాకడ హారతి పంచామృతాభిషేకం, సహస్రనామార్చన, తదితర పూజ కైంకర్యాల అనంతరం షిరిడి సాయినాధుడు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ ప్రతి గురువారం భక్తుల సహాయ సహకారాలతో అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ,ఈ కార్తీకమాసంలో ప్రతిరోజ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉదయము సాయంకాలము దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి దీవెనలు ఎందుకున్నారు. అన్నదాన కార్యక్రమాలకు భక్తులు ఎవరైనా వస్తురూపమైన ధన రూపేనా సహాయం చేయదలచిన వారు ఆలయంలో సంప్రదించవలెనని తెలిపారు.

### ఆలయ అభివృద్ధికి సహకరించండి

ఆలయ ప్రాంగణంలో ఆలయ అభివృద్ధిలో భాగంగా కళ్యాణ మండపం గదులు వంటి నిర్మాణాలు చేపట్టడం జరుగుతుంది ఎవరైనా దాతలు ముందుకు వచ్చి షిరిడి సాయి బాబా ఆలయ అభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు. సహాయ సహకారాలు అందించిన దాతల పేర్లు ఆలయంలో శిలా పథకం వేయించి శాశ్వతంగా ఉండే విధంగా చర్యలు చేపడతారని తెలిపారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో షిరిడి సాయి సేవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంపై ఎమ్మెల్సీ ఆకస్మిక తనిఖీ






పులివెందుల **కదిలించే వార్త/ డిసెంబర్ 04 :** పులివెందుల అంకాలమ్మ పేట, భారతి వీధిలోని అంగన్వాడి కేంద్రాన్ని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి గురువారం పరిశీలించారు. వాటిలో భాగంగా చిన్నారులకు అందించాల్సిన ఆహారం, సేవలలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని, అవకతవకలు జరగకుండా పూర్తి బాధ్యతతో కేంద్రాన్ని నిర్వహించాలని స్పష్టంగా ఆదేశించారు.అంగన్వాడీ కేంద్రాలను మరింత మెరుగుపర్చాలని, పిల్లలు లేని చోట చేర్పించేందుకు ప్రత్యేక దృష్టిసారించాలని ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మైసూరా రెడ్డి జ్ఞానేశ్వర్ రెడ్డి అంగనవాడి సిబ్బంది టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి దిశగా డివిజనల్ డెవలప్మెంట్ కార్యాలయం ప్రారంభం

## ప్రారంభించిన ఎమ్మెల్సీ భూమి రెడ్డి రామ్ గోపాల్ రెడ్డి





పులివెందుల**కదిలించే వార్త/ డిసెంబర్ 04 :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖడివిజనల్ అభివృద్ధి అధికారి డి డి ఓ కార్యాలయ ప్రారంభోత్సవం గురువారం పులివెందుల డివిజన్లో ఏర్పాటు చేసిన డివిజనల్ డెవలప్మెంట్ కార్యాలయాన్ని (వర్చువల్) ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధి పంచాయతీరాజ్ వ్యవస్థలను మరింత బలపరచడం, ప్రజలకు వేగవంతమైన సేవలు అందించడం, అభివృద్ధి కార్యక్రమాల పర్యవేక్షణను మరింత సమర్థవంతం చేయడంలో ఈ కార్యాలయం కీలక పాత్ర పోషించనుంది. ఈ ప్రాముఖ్యమైన కార్యక్రమంలో పులివెందుల ప్రజలకు మరో అడుగు అభివృద్ధి దిశగా నిలుస్తుంది. తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో చిన్నయ్య, కూటమి నాయకులు శశిభూషణ్ రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ



వేంపల్లె **కదిలించే వార్త/ డిసెంబర్ 04 :** స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లులను వైసీపీ నేతలు పంపిణీ చేశారు. వైసీపీ మండల కన్వీనర్ చంద్ర ఓబుల్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా గురువారం వైసీపీ మండల కార్యదర్శి కమతం రాజా, వార్డు మెంబర్ ముత్యాల ఆంజి, గణేష్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. దీంతో వేంపల్లెలో ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేయడంతో పాటు అనాథ వృద్ధాశ్రమాల్లో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. తమ నాయకుని పుట్టిన రోజు కావడంతో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగుల మధ్య కేక్ కట్ చేసి పండ్లు, బ్రెడ్లను పంపిణీ చేసినట్లు వైసీపీ నేత కమతం రాజా తెలిపారు. ఈ కార్యక్రమంలో షాదీఖానా కమిటీ మాజి ఛైర్మెన్ షేక్షావలి, మాజీ దేవస్థానం ఛైర్మన్ కుర్రాకుల వెంకటేశు, ఉత్తమారెడ్డి,రాజగోపాల్ రెడ్డి, పాములూరు రమేష్, వైసీపీ నేతలు పాల్గొన్నారు.

# రోడ్డుకు అడ్డంగా ఉన్న కరెంటు స్తంభాలను తొలగించాలి

## సమావేశానికి రాని అధికారులకు మెమోలు ఇవ్వాలి

## మండల సమీక్షలో ఎంపిటిసిలు విన్నపం



వేంపల్లె **కదిలించే వార్త/ డిసెంబర్ 04 :** వేంపల్లెలోని కడప – పులివెందుల రహదారిలో రోడ్లపై ఉన్న కరెంటు స్తంభాలను తొలగించి ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలని ఎంపిటిసిలు భారతి, మణి గోపాల్ రెడ్డి, పద్మా జయ లక్ష్మి దేవిలు కోరారు. గురువారం స్థానిక వైఎస్ఆర్ సభా భవనంలో ఎంపిపి లక్ష్మి గాయత్రీ ఆధ్వర్యంలో మండల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల పని తీరుపై ప్రజాప్రతినిధిలు చర్చించారు. విద్యుత్ స్తంభాలను తొలగించకుండా అలాగే విద్యుత్ అధికారులు వదిలి వేశారని ఎంపిటిసిలు అధికారుల దృష్టికి తెచ్చారు. రోడ్డు భవనాల శాఖ పరిధిలో ఉన్న గుంతల రోడ్డుకు ప్యాచింగ్ కింద కంకర వేసి వాహనదారులకు ఇబ్బందులు లేకుండా చేస్తున్నట్లు ఆర్ అండ్ బి ఎఇ మనోహర్ రెడ్డి చెప్పారు పులివెందుల రోడ్డులోని ఐటిఐ వద్ద రోడ్డును జాయింట్ చేయకుండా ఎందుకు వదిలి వేశారని వైస్ ఎంపిపి మెహతాబ్ చెప్పారు. రోడ్డు వేసేందుకు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఉండడంతో పనులు చేసేందుకు ఇబ్బందిగా ఉన్నట్లు చెప్పారు. వాటిని తొలగించాలని ఇది వరకు విద్యుత్ అధికారులను కూడ చెప్పినట్లు ఎఇ మనోహర్ రెడ్డి తెలిపారు. కందుల కాంప్లెక్స్ కు పరిహారం ఇంక మంజూరు కాలేదని అందువలన అప్రాంతంలో కరెంటు స్తంభాలు తొలగించేందుకు ఇబ్బందిగా మారినట్లు చెప్పారు. రోడ్డు మాత్రం హనుమాన్ సర్కిల్ వరకు వేయడం జరుగుతుందని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలో కూడ ఆధార్ కేంద్రాలను పెట్టి విద్యార్థులకు ఆధార్ లో ఉన్న సమస్యలను పరిష్కారించాలని ఎంపిటిసి కటిక చంద్రశేఖర్ అధికారులను కోరారు. సమావేశానికి రాని అధికారులకు మెమో ఇవ్వాలని ఎంపిటిసిలు కోరారు. ప్రజల సమస్యలపై చర్చించేందుకు ప్రజాప్రతినిధులు సమావేశానికి వస్తే అధికారులు డుమ్మా కొట్టడం ఏమిటనీ ఎంపిటిసిలు తమ అవేదన వ్యక్తం చేశారు. సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద పంచాయతీ రాజ్ శాఖ వేసిన రోడ్డు దెబ్బతిన్నదని ఎంపిటిసిలు చెప్పారు. పంచాయతీ రాజ్ ఉన్నతాధికారులకు దెబ్బ తిన్న రోడ్డుపై పిర్యాదు చేసినట్లు జడ్పీటీసీ రవికుమార్ రెడ్డి చెప్పారు. రాయచోటి రోడ్డులో కొంత మేరకు డ్రైనేజీ కాలువలు నిర్మాణం చేపట్టారని మిగతా కాలువ నిర్మాణం చేపట్టేందుకు జిల్లా అధికారుల దృష్టికి సంబంధిత అధికారులు తీసుకెళ్లాలని జడ్పీటీసీ రవికుమార్ రెడ్డి కోరారు. వేంపల్లెలోని గరుగువీధిలో ఉన్న పాత జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో ప్రస్తుతం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నడుస్తున్నదని అ ప్రాంతంలో ఎక్కువగా మహిళాలు, బాలికలు పాఠశాలకు, కళాశాలకు వెళ్లే సమయంలో పోకిరిలతో బాలికలు ఇబ్బందులు పడుతున్నట్లు ఎంపిటిసి పద్మా జయ లక్ష్మి చెప్పారు. పోకిరిలతో మహిళలకు, బాలికలకు ఇబ్బందులు లేకుండా చేసేందుకు పోలీసులు గస్తీ పెట్టాలని కోరారు. డిగ్రీ కళాశాల వద్ద పోలీసులను పెట్టి పోకిరులు లేకుండా చేస్తామని ఎస్ఐ తిరుపాల్ నాయక్ హామీ ఇచ్చారు. 3 సమావేశాల నుండి పోకిరులపై అధికారుల దృష్టికి తీసుకొని వచ్చిన సమస్య పరిష్కారం కావడం లేదని ఎంపిటిసి తన అవేదన వ్యక్తం చేశారు. సమావేశాలకు అధికారులు రాక పోవడంతో ప్రజల సమస్యలను పట్టించుకొనే నాథుడు కరువైనట్లు ఎంపిటిసిలు వాపోయారు. స్వయం సహాయక మహిళలకు 44 కోట్లు రుణాలు ఇచ్చినట్లు వెలుగు ఎపిఎం వెంకటేశ్వర్లు తెలిపారు. స్త్రీ నిధి కింద రూ 10 కోట్లు, ఉన్నతి ద్వారా రూ 60 లక్షల రుణాలు ఇచ్చినట్లు తెలిపారు. డ్వాక్రా మహిళ సభ్యులకు పారిశుద్ధ్యంపై కూడ అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. గ్రూపులపై యానిమేటర్లు అజమాయిషీ లేకుండా చేయాలని ఎంపిటిసి భారతి కోరారు. పాపాఘ్ని నది నుండి ప్రజలకు త్రాగు నీరు సరఫరా చేయాలని సభ్యులు కోరారు. పిరమిడ్ నగర్ లో ఉన్న అంగన్వాడీ కేంద్రం వద్ద వర్షపు నీరు నిల్వ ఉండడంతో చిన్నారులకు ఇబ్బందులు ఉన్నట్లు ఎంపిటిసిలు కోరడంతో మండల గ్రాంట్ కింద గ్రావెల్ పనులు చేయించాలని ఎంపిడిఓను జడ్పీటీసీ ఆదేశించారు. ప్రయివేటు పాఠశాలలో కూడ తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేసే విధంగా విద్యా శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపిటిసి కటిక చంద్రశేఖర్ కోరగా ఎంఇఓ వెంకటరామిరెడ్డి స్పందించి వెంటనే ప్రయివేటు పాఠశాలల యాజమాన్యంకు నోటిసులు ఇస్తామని హామీ ఇచ్చారు. ఉపాధి హామీ పథకం కింద రైతులకు పండ్ల మొక్కలు ఇచ్చినట్లు ఉపాధి పథకం అధికారి సభ్యుల దృష్టికి తెచ్చారు. గవి మల్లేశ్వర స్వామి ఆలయం సమీపంలో పంచాయతీకి సంబంధించిన 2.62 సెంట్లు స్థలం ఆక్రమణకు గురి అయినట్లు పంచాయతీ కార్యదర్శి నాగభూషణం రెడ్డి సభ దృష్టికి తెచ్చారు. వేంపల్లెలో సోలార్ ప్రాజెక్టు ఏర్పాటుకు రూ 2 కోట్లుతో మంజూరు అయ్యిందని ఇఓ తెలిపారు. ఆక్రమణకు గురైన పంచాయతీ స్థలాన్ని తీసుకొంటే అస్థలంలో సోలర్ ప్రాజెక్టు ఏర్పాటుకు అనుకూలంగా ఉంటుందని ఇఓ తెలిపారు. గ్రామంలో పందులు లేకుండా చేయాలని ఎంపిటిసిలు కోరారు తాగునీటి సమస్య, పందుల సమస్య లేకుండా చూస్తానని ఇఓ నాగభూషణం రెడ్డి హామీ ఇచ్చారు చింతలమడుగుపల్లెకు వెళ్లే రహదారిలో మురికి నీరు నిల్వ ఉండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఎంపిటిసి రహంతుల్లా ఖాన్ చెప్పారు. డ్రెయినేజీ కాలువ ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. మండల గ్రాంట్ నిధులతో డ్రెయినేజీ కాలువ నిర్మించాలని జడ్పీటీసీ ఎంపిడిఓను కోరారు. సమస్యలపై అధికారులు ఎక్కువ శ్రద్ధ పెట్టక పోవడంతో తూతూ మంత్రంగా మండల సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వైస్ ఎంపిపి మెహతాబ్, ఎంపిడిఓ కుళాయమ్మ, వ్యవసాయ శాఖ ఎఓ శివశంకర్ రెడ్డి, సర్పంచులు వెంకట బయాపు రెడ్డి, మధు ప్రభాకర్ రెడ్డి, ఐసిడిఎస్ సిడిపిఓ సునీత, సూపరవైజర్ స్వర్ణలత తో పాటు ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కాలువ....





కనేకల్ న్యూస్ **కదిలించే వార్త/ డిసెంబర్ 04 :** చిన్న సన్నకారు రైతులకు తొలి ప్రాధాన్యం. 25వేల మెట్రిక్ టన్నులు సేకరణకు ప్రభుత్వం అనుమతి. ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో మోసపోవద్దు. హెచ్.ఎల్.సి ఆయకట్టుదారులకు ఎమ్మెల్యే కాలవ విజ్ఞప్తి. రైతుల తమ ఆరుగాలం శ్రమను ప్రైవేటు వ్యాపారుల చేతుల్లో పెట్టి మోసపోవద్దని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు హెచ్.ఎల్.సి ఆయకట్టుదారులకు సూచించారు. కనేకల్లులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ... సాధారణంగా జనవరి, ఫిబ్రవరి మాసాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ప్రారంభించడం జరిగేదన్నారు. పంట ఉత్పత్తులు చేతికి అందగానే చిన్న, సన్నకారు రైతులకు నిల్వ చేసుకోవడానికి తగిన సౌకర్యం లేకపోవడంతో పాటు ఆర్థిక సమస్యలతో తక్కువ ధరకే ప్రైవేట్ వ్యక్తులకు అమ్ముకుంటున్నారన్నారు. కొంత మంది ప్రైవేట్ వ్యక్తులు ఇదే అదునుగా భావించి రైతుల నుంచి తక్కువ ధరకే కొనుగోలు చేస్తూ వస్తున్నారన్నారు. వైకాపా రాజకీయ ముసుగు ధరించిన ఇదే ప్రాంతాన్ని చెందిన ఓ వ్యాపారి గతంలో రైతుల నుంచి శెనగలు సేకరించి డబ్బు ఇవ్వకుండా ఎగ్గొట్టారని గుర్తు చేశారు. ఆ విధంగా రైతులు నష్టపోకూడదనీ, ఎవరి చేతుల్లో మోసపోకూడదన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈసారి రైతుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టారన్నారు. పంట చేతికి వస్తూనే కనీస మద్దతు ధరతో కొనుగోలు చేసేలా కేంద్రాలు ఏర్పాటు చేయించారన్నారు. రాయదుర్గం ప్రాంతంలో గత ఏడాది ఖరీఫ్ సీజన్లో మూడు, నాలుగు కేంద్రాల ద్వారా సేకరణ చేపట్టగా... ప్రస్తుత ఖరీఫ్ లో 23 కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నట్లు వివరించారు. దాంతో తమ పంట ఉత్పత్తులను వీలైనంత వరకు స్థానికంగానే అమ్ముకునే సౌలభ్యం రైతులకు లభిస్తుందన్నారు. గత ఖరీఫ్ సీజన్లో 15వేల మెట్రిక్ టన్నుల కొనుగోలుకు అనుమతించగా... 13,912 మెట్రిక్ టన్నులు సేకరించామన్నారు. ప్రస్తుత ఖరీఫ్లో 25వేల మెట్రిక్ టన్నులు సేకరణకు ప్రభుత్వం ముందే అనుమతించిందన్నారు. అవసరమైతే ఉన్నత స్థాయిలో చర్చించి అదనపు కొనుగోళ్లకు అనుమతి తీసుకుంటామన్నారు. గత ఏడాది బహిరంగ మార్కెట్ ధర కంటే ప్రభుత్వం ధర క్వింటాలపై రూ.230 నుంచి రూ.250 వరకు అదనంగా ఉండేదన్నారు. ఎక్కువ మంది రైతులు కొనుగోలు కేంద్రాలకు అమ్మకోవడానికి పోటీ పడటంతో కాస్త ఇబ్బందులు ఎదురయ్యాయని తెలియజేశారు. ఈసారి అలాంటి పరిస్థితి తలెత్తకుండా ముందుగానే జాగ్రత్తలు తీసుకోవడం జరిగిందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను రైతులు చక్కగా ఉపయోగించుకోవాలన్నారు. ముఖ్యంగా చిన్న, సన్నకారు రైతుల ధాన్యం కొనుగోలుకు తొలి ప్రధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. ధాన్యం విక్రయించిన రైతులకు సకాలంలోనే ప్రభుత్వం నుండి డబ్బు అందుతుందని భరోసా ఇచ్చారు. రైతులు ఎట్టి పరిస్థితుల్లో ప్రైవేట్ వ్యాపారుల, దళారీలకు విక్రయించి మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు. రైతులను ఆదుకునే విషయంలో చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఎప్పుడు ముందుంటుందన్న విషయంపై ప్రతిచోట చర్చ జరగాలన్నారు. కూటమి నేతలు, కార్యకర్తలు, రైతులు తమతమ ఇళ్లల్లో చర్చిస్తుంటే రైతుల కోసం మనం చేస్తున్న శ్రమ, తీసుకుంటున్న శ్రద్ధ అందరికీ అర్థమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వన్నారెడ్డి, రాష్ట్ర ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్ ఆనంద్ రాజు,మాజీ కన్వీనర్ లాలేప్ప, రైస్ మిల్ చంద్ర, చాంద్ బాషా, ఎస్.కే. మల్లికార్జున,రమేష్,నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ కాంప్లెక్సులను ఏ, బి క్లస్టర్ ప్రతిపాదిత విధానాన్ని విరమించాలి



కడప **కదిలించే వార్త/ డిసెంబర్ 04 :** స్కూల్ కాంప్లెక్స్ లను ఎ,బి ప్రతిపాదిత విధానాన్ని విరమించాలని 2016లో పిఏబి అమోదించిన వేతనాలను చెల్లిస్తున్నందున, పెరిగిన ధరలకు అనుగుణంగా సి.ఆర్ఎం.టి ల అర్హతల ఆధారంగా వేతనాలను పెంచాలని క్లస్టర్ రిజర్వ్ మొబైల్ టీచర్స్ ఆత్మగౌరవ దీక్ష మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం పోరుమామిళ్ల, కడప జిల్లా విద్యాశాఖ అధికారులకు ఎస్ టి యు ఏ పి టి ఎఫ్ యు టి ఎఫ్ సంఘ నాయకులు వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. గురువారం ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ ఎంటిఎస్ అమలు చేయాలని, డి.యస్.సి లో వెయిటేజి ఇవ్వాలని,ట్రావెలింగ్ అలవెన్సు పునరుద్ధరించాలని, ఇతర అంశాలను పరిష్కరించాలని కోరుట గురించి.రాష్ట్ర ప్రభుత్వ నోటిఫికేషన్ ద్వారా స్కూల్ అసిస్టెంట్ అర్హతలు అయిన డిగ్రీ, బిబిడి, టెట్ వంటి అర్హతలతో కలెక్టర్ అధ్యక్షతన గల జిల్లా ఎంపిక కమిటీ (డిస్సీ) ద్వారా రోస్టర్ కమ్ రిజర్వేషన్, మెరిట్, ఇంటర్వ్యూ పద్ధతిలో 2011వ సంవత్సరములో 4034 స్కూల్ కాంప్లెక్స్ లో సి.ఆర్.పి. లుగా ఎంపిక కాబట్టి 14 సంవత్సరాలుగా పాఠశాల విద్యాశాఖ సమగ్ర శిక్షలో జి.ఓ.ఎంఎస్.నెం.65 ప్రకారం సి.ఆర్.ఎం.టి లుగా పనిచేస్తున్నాము.పైన పేర్కొన్న మా న్యాయమైన డిమాండులను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల డిసెంబరు 4వ తేదీన మండల, 8వ తేదీన జిల్లా కలెక్టరేట్ల వద్ద డిసెంబరు 22వ తేదీన విజయవాడ నందు ఆత్మగౌరవ దీక్ష చేయాలని ఏపీ సిఎంఆర్ టీచర్స్ యునైటెడ్ ఫోరమ్ ద్వారా తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో ఏపీ సి ఆర్ టి డబ్ల్యూ ఏ, కడప ఏపీ క్లస్టర్ మొబైల్ రిసోర్స్ టీచర్ యునైటెడ్ ఫోరం జిల్లా అధ్యక్షులు జిల్లా జనరల్ సెక్రెటరీ మధు, పోరుమామిళ్ల సిఆర్ఎంటీలు నరసింహ జనార్ధనా చారి, రోజ లీనా, తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ సీఎం గా జగన్మోహన్ రెడ్డిని చూడాలి...

## వైఎస్ఆర్టియుసి.కడప నగర అధ్యక్షులు నాగరాజు



కడప **కదిలించే వార్త/ డిసెంబర్ 04 :** మళ్లీ ముఖ్యమంత్రి గా జగన్మోహన్ రెడ్డి ని చూడాలని ఆయన చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ అలాగే కూటమి ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజలకి తీసుకెళ్తున్నామని వైయస్సార్ టి యు సి కడప నగర అధ్యక్షులు నంద్యాల నాగరాజు అన్నారు. బుధవారం ఆయన జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం కార్మికుల పట్ల వ్యవహరిస్తున్న తీరు గురించి చర్చించడం జరిగింది. కార్మికుల ఇబ్బందులు ఇటీవలి కాలంలో ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో తక్కువ వేతనాలు, ఎక్కువ పని గంటలు, పని స్థలాల్లో భద్రతా లోపాలు, సామాజిక భద్రతా సౌకర్యాల లేకపోవడం ముఖ్యమైనవి. చాలామంది కార్మికులు తమ కుటుంబ కనీస అవసరాలు కూడా తీరని పరిస్థితిలో జీవించాల్సి వస్తోంది. పనిభారం ఎక్కువైనా, సరైన గుర్తింపు లేదా ప్రోత్సాహం అందకపోవడం కూడా వారి మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపుతోందిఅని. కొన్ని రంగాల్లో కాంట్రాక్ట్ పద్ధతులు పెరగడంతో ఉద్యోగ భద్రత తగ్గి, కార్మికులు నిరంతరం అనిశ్చితిలో కూరుకుపోతున్నారని. ఈ సమస్యలను పరిష్కరించేందుకు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి తెలపడం జరిగిందని. న్యాయమైన వేతనాలు, భద్రతా ప్రమాణాల అమలు, కార్మిక సంక్షేమ పథకాలు గురించి వివరించడం జరిగిందని తెలిపారు అదేవిధంగా వాహనాలకు ఫిట్నెస్ చార్జీలు టాక్సు పెంచడం జరిగిందని .దాని వలన సొంత వాహనదారులు డ్రైవర్లు ఇబ్బందులు పడుతున్నారని తెలపడం జరిగిందని. 2029 లో మన ప్రభుత్వం వస్థానే కచ్చితంగా కార్మికుల కష్టాలు తీరుతాయని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు.

# వైయస్సార్ పార్టీ ని బలోపేతం చేస్తా.....

## గల్ఫ్ కన్వీనర్ ఇలియాస్ బిహెచ్



కడప**కదిలించే వార్త/ డిసెంబర్ 04 :** వైయస్సార్ పార్టీ కోసం కష్టపడి పని చేస్తానని మళ్లీ జగన్మోహన్ రెడ్డి సీఎం అయ్యేంతవరకు గల్ఫ్ ఎన్నారై లతో పార్టీ కోసం బలోపేతం చేస్తానని గల్ఫ్ కన్వీనర్ ఇలియాస్ బిహెచ్ అన్నారు. గురువారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను మూడోసారి గల్ఫ్ కన్వీనర్ నియమించినందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ఆర్ఐ గ్లోబల్ కన్వీనర్ ఏ సాంబశివారెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. మూడోసారి గల్ఫ్ కన్వీనర్ అయిన సంతోషం కన్న గల్ఫ్ ఎన్నారై లను జగనన్న తో మీరు కల్పిస్తున్నందుకు చాలా చాలా సంతోషంగా ఉందన్నారు. గతంలో జగనన్నతో గల్ఫ్ ఎన్నారై లను కల్పించాలంటే చాలా అంటే చాలా కష్టంగా ఉండేది లోకల్ లీడర్స్ నీవు ఒక్కడివే అయితే కల్పిస్తామని చెప్పే వారు తను ఒక్కడినే అంటే బాగుండదని కలిసే వాడిని కాదు.మన వాళ్ళు చాలా మంది నాపై కోప్పడేవారన్నారు. గల్ఫ్ కన్వీనర్ ఎందుకు నీకు పదవి మమ్మల్ని కలప లేక పోయినప్పుడని చెప్పిన వారు ఉండరు పరిస్థితి అర్థం చేసుకున్న వారు ఉన్నారు.ఏది ఏమైనా మీ ద్వారా నాకు గల్ఫ్ కమిటీ సభ్యులలో గౌరవం పెరిగింది. అదే నాకు చాలా చాలా సంతోషంగా ఉందన్నారు. మీకు పూర్తిగా ప్రమాణం చేసి చెప్తున్నాను. గల్ఫ్ కమిటీ లో ఎటువంటి తారతమ్యాలు ఎవరికీ లోబడకుండా పార్టీ కొరకు అంకిత భావంతో పార్టీ అభ్యున్నతి కొరకు పని చేస్తారో వారికి కమిటీలో అవకాశం ఇస్తాను. మీ సలహా సూచనలతో ముందుకన్నా ఇంకా బాధ్యతతో ముందుకు పోతానని 2029 మన అధినాయకులు జగనన్న కు ముఖ్యమంత్రి చేయాలనే సంకల్పంతో గల్ఫ్ లో లోకల్ గా పని చేస్తానని హామీ ఇస్తున్నాను. తన ద్వారా మీకు ఎటువంటి చెడ్డ పేరు తీసుకుని రాకుండా గల్ఫ్ టీం ద్వారా మీకు నాకు పార్టీలో మంచి పేరు తీసుకొని వస్తానని ప్రమాణం చేస్తున్నానన్నారు.

# డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి ఆధ్వర్యంలో తిరుమలకు గోవింద మాల మహా పాదయాత్ర....







కడప **కదిలించే వార్త/ డిసెంబర్ 04 :** కడప నగరం లోని మహావీర్ సర్కిల్ నుండి గురువారం తిరుమల కు పాదయాత్రగా బయలుదేరిన కడప నగర డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి కి తిరుమల మహా పాదయాత్రలో మాజీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ భాషా, అన్నమయ్య జిల్లా పరిశీలకులు కే.సురేష్ బాబు, ఇంచార్జ్ మేయర్ ముంతాజ్ బేగం, మాజీ ఆర్టీసీ చైర్మన్ మల్లికార్జున్ రెడ్డి లు పాల్గొని మాట్లాడుతూ ఆ గోవిందాస్వామీ నిత్యానందరెడ్డి ఆయురారోగ్యాలతో పాద యాత్ర చేయాలని శ్రీవెంకటేశ్వరస్వామీ ఆశీస్సులు మెండుగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈసి సభ్యులు యానాదయ్య,ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ పులి సునీల్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు దాసరి శివప్రసాద్, ఈస్ట్ జోన్ మండల అధ్యక్షులు పెద్దిరెడ్డి రామ్మోహన్ రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు టి పి వెంకట సుబ్బమ్మ, నగర మహిళా అధ్యక్షురాలు బండి దీప్తిరెడ్డి, కార్పొరేటర్లు రామ్ లక్ష్మణ్ రెడ్డి, షంషీర్, కో ఆప్షన్ సభ్యురాలు పత్తి రాజేశ్వరి, జిల్లా కార్యదర్శి మునిశేఖర్ రెడ్డి, జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి షిండే రవి, నాయకులు జమాల్ వలి,పెద్దిరెడ్డి రఘునాథరెడ్డి, నాగేందర్ రెడ్డి, శివారెడ్డి, రామకృష్ణ, నిరంజన్ రెడ్డి, మహిళా నాయకులు నారాయణమ్మ, తులసమ్మ, మల్లేశ్వరి, శ్వేత, శివమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# పశ్చిమ నియోజకవర్గంలో సీఎం రిలీఫ్ ఫండ్ సాయం

## వైద్య ఆపత్కాలంలో ప్రజలకు అండగా, ప్రభుత్వం పథకాలను ప్రజలకు చేరువ చేస్తున్న గణబాబు





పశ్చిమ నియోజకవర్గం**కదిలించే వార్త/ డిసెంబర్ 04 :** పశ్చిమ నియోజకవర్గంలో వైద్య అత్యవసర పరిస్థితులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ సాయాన్ని ఇంటింటికే వెళ్లి అందించే కార్యక్రమం నిర్వహించబడింది. అవసరంలో ఉన్న ప్రజలకు ప్రభుత్వ సహాయం తక్షణం చేరేలా చూసే బాధ్యతను అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటున్నట్లు ఈ సందర్భంగా పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా, పూర్తిగా అర్హత ఆధారంగా ఈ నిధులు మంజూరు అవుతున్నాయని తెలిపారు. నియోజకవర్గానికి చెందిన చుక్కా నూకరత్నం (?1,18,881), ప్రసంగి మాణిక్యం (?86,359), మంగళగిరి నూకరత్నం కుమార్తె (?49,267), మహ్మద్ రుసోను కుమార్తె (?1,77,867), కందల శ్రీదేవి (?92,084), మార్టి శివ వెంకట సత్యనారాయణ (?40,000)లకు సీఎం రిలీఫ్ ఫండ్ ఆర్థిక సాయం చేరింది. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న ఈ కుటుంబాలకు అందిన నిధులు అత్యవసర చికిత్సలో కీలక మద్దతుగా ఉంటాయని తెలిపారు. పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, వెంటనే స్పందించాలనే దృక్పథంతో ఈ పంపిణీ చేపట్టినట్లు తెలిసింది. చికిత్స కోసం ఆపదలో ఉన్నవారిని ప్రభుత్వం విస్మరించబోదని, అవసరమైన సహాయం సమయానుకూలంగా అందించడమే ప్రాధాన్యం అని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య రక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఏ కుటుంబమూ వైద్య ఖర్చుల భారంతో ఇబ్బంది పడకూడదనే లక్ష్యంతో సీఎం రిలీఫ్ ఫండ్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక వార్డు కమిటీ సభ్యులు, కూటమి ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# లక్ష్య సాధనకు నిరంతరం కష్టపడాలి

## విద్యార్థులకు ఎమ్మెల్యే కాలవ ...



కనేకల్ న్యూస్ **కదిలించే వార్త/ డిసెంబర్ 04 :** లక్ష్యాన్ని చేరుకోవడానికి ఎంతో కష్టపడాల్సి ఉంటుందని విద్యార్థి లోకానికి ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు సూచించారు. కనేకల్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో కొత్తగా నిర్మించిన భవనాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాఠశాల విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ...విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకురావాలన్న ఉన్నత లక్ష్యంతో తన కుమారుడు నారా లోకేష్ బాబుకు విద్యాశాఖ మంత్రి పదవినీ ముఖ్యమంత్రి చంద్రబాబు అప్పగించానన్నారు. విద్యాశాఖలో నారా లోకేష్ బాబు అనేక సంస్కరణలు తీసుకొసున్నారన్నారు. వాటి ఫలితంగా సామాన్య కుటుంబాల పిల్లలు మంచి విద్య అభ్యసించా కలుగుతున్నారన్నారు. పాఠ్య పుస్తకాలు, నాణ్యమైన డ్రస్సులు, స్కూల్ బ్యాగులుతో పాటు పాఠశాలల్లో చదువుకునేందుకు చక్కటి వాతావరణం, మరుగుదొడ్లు, స్వచ్ఛమైన తాగునీటి సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. నాణ్యమైన విద్యను అందరికీ అందిస్తే మంచి పౌరులుగా తయారవుతున్న ఉద్దేశం ఆయన ప్రత్యేక శ్రద్ధ పెట్టారన్నారు. విద్యలో నైపుణ్యత సాధించి డాక్టర్లు, ఇంజనీర్లు, సాఫ్ట్వేర్ ప్రొఫెషనల్ లాంటి పోస్టులతో జీవన ప్రమాణాలను మెరుగుపరుచుకుంటారన్నది ఆయన ఉద్దేశమన్నారు. తద్వారా అందరికీ ఉజ్వలమైన భవిష్యత్తు కల్పించాలని ఆయన సంకల్పించారు. జీవితంలో మీరు ఏమి కావాలనుకుంటున్నారో ప్రతి ఒక్కరూ ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని సూచించారు. దాన్ని సాధించడానికి నిరంతరం కష్టపడాలని గుర్తుచేశారు. చదువుకొనే పిల్లలు ముఖ్యంగా సెల్ఫోన్, టీవీ, ఇంటర్నెట్ లాంటి మాధ్యమాల జోలికి వెళ్లకూడదన్నారు. మీ లక్ష్య సాధనకు అవి ప్రతిబంధకాలుగా ఏర్పడతాయనీ ఎమ్మెల్యే ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వన్నారెడ్డి, రాష్ట్ర ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్ ఆనంద్ రాజు,మాజీ కన్వీనర్ లాలేప్ప, రైస్ మిల్ చంద్ర, చాంద్ బాషా, ఎస్.కే. మల్లికార్జున,రమేష్,నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండండి

## పేదలకు సంక్షేమాన్ని దూరం చేస్తున్న కూటమి ప్రభుత్వం

## ప్రజాదర్బార్లో ఎంపీ అవినాష్ రెడ్డి





పులివెందుల**కదిలించే వార్త/ డిసెంబర్ 04 :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని, పేదలకు సంక్షేమాన్ని అందించడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని ఎంపీ అవినాష్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం తన స్వగృహంలో పార్టీ నాయకులు కార్యకర్తలతో మమేకమై కొన్ని రకాల సమస్యలపై వినతులను అందుకుని వాటిని పరిష్కరించే ప్రయత్నం చేశారు. మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ పేరుతో పేదలకు వైద్యాన్ని మరియు పేద విద్యార్థులకు వైద్య విద్యను కూటమి ప్రభుత్వం దూరం చేస్తోందని, నిరుద్యోగ భృతి, మహిళలకు నెలకు 1500 రూపాయలను చెల్లించడంలో ప్రభుత్వం విఫలమైందని, ఆంధ్ర రాష్ట్రంలో గిట్టుబాటు ధర లేక అన్నదాత అలమటిస్తున్న వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రయత్నించకపోవడం దురదృష్టకరమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# ఆర్ సి డి ఎస్ పులివెందుల నియోజకవర్గ అధ్యక్షులుగా మాచి రెడ్డి చంద్రమోహన్ రెడ్డి నియామకం



పులివెందుల **కదిలించే వార్త/ డిసెంబర్ 04 :** పులివెందుల పట్టణానికి చెందిన మాచి రెడ్డి చంద్రమోహన్ రెడ్డి ని రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ (ఆర్ సి డి ఎస్) పులివెందుల నియోజకవర్గ అధ్యక్షులుగా జాతీయ అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి గురువారం నియమించారు. ఈ సందర్భంగా మాచిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి నియోజకవర్గ అధ్యక్షునిగా ఎన్నిక కావడం పట్ల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కంచెర్ల వెంకట సర్వోత్తమ రెడ్డి , జాతీయ కన్వీనర్ వల్లపురెడ్డి వెంగళరెడ్డి ,వైఎస్ఆర్ కడప జిల్లా అధ్యక్షులు బోరెడ్డి వరదారెడ్డి ,రాష్ట్ర కమిటీ సభ్యులు అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంలో మాచి రెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూపులివెందుల నియోజకవర్గంలో ఏ రెడ్డి కుటుంబానికి ఇబ్బంది వచ్చినా, నేను నా వంతు సహాయ సహకారాలు అందిస్తూ, రెడ్లందరినీ ఐక్యతగా ఉంచేందుకు నిరంతరం కృషి చేస్తా అన్నారు. సమాజంకోసం పనిచేయడం నా కర్తవ్యం అని పేర్కొన్నారు.

# రూ.41.60 లక్షల వ్యయంతో నిర్మించిన కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభించిన కాలువ...






కనేకల్ న్యూస్**కదిలించే వార్త/ డిసెంబర్ 04 :** కనేకల్లు మండలం కొత్తపల్లి గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో రూ.41.60 లక్షల వ్యయంతో నిర్మించిన కంప్యూటర్ ల్యాబ్ మరియు లైబ్రరీ రూమ్ను ప్రారంభించాను. బాలికల భవిష్యత్తు బలోపేతం కావడానికి, డిజిటల్ లెర్నింగ్ మరియు పుస్తకాల ప్రపంచం మరింత చేరువ కావడానికి ఈ సదుపాయాలు ఎంతో ఉపయోగపడతాయి.గ్రామీణ ప్రాంతాల్లోనూ నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది.

# స్థానిక ఎన్నికల్లో బీజేపీకి ఎవరితోనూ పొత్తు లేదు ం

## ఆత్మకూరు ఇన్చార్జి డా. సిరంగి సంతోష్



ఆత్మకూర్ **కదిలించే వార్త/ డిసెంబర్ 04 :** మండలం: గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీజేపీకి ఎలాంటి పార్టీతోనూ పొత్తు లేదని, ప్రతి గ్రామంలో బీజేపీ అభ్యర్థులు బరిలోకి దిగాలని ఆత్మకూరు మండల ఎన్నికల ఇన్చార్జి డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ స్పష్టం చేశారు.మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ం బీజేపీబీఆర్ఎస్ అలయన్స్ అంటూ కొందరు చేస్తున్న ప్రచారం పూర్తిగా అసత్యం అని, పార్టీపై ప్రజలలో పెరుగుతున్న ఆదరణను భయపడి ఇలాంటి వదంతులు వ్యాప్తి చేస్తున్నారని తెలిపారు. పెంచికలపేట సర్పంచ్ బీజేపీ అభ్యర్థి వేల్పుగొండ శాంత రవి నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ సంతోష్, సర్పంచ్ వార్డు సభ్యుల స్థానాలలో బీజేపీ బలపరిచిన అభ్యర్థులను ప్రజలు విజయం సాధించేలా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్, మాజీ జెడ్పిటిసి సత్యనారాయణ, సముద్రాల రవి, సదానందం, రాజు, సుధాకర్, వెంకటేశ్వర్లు, రత్నాకర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి రూరల్ మండల పరిషత్ కార్యాలయ ప్రారంభించిన ఎమ్మెల్యే నాని





తిరుపతి రూరల్ **కదిలించే వార్త/ డిసెంబర్ 04 :** తిరుపతిలో రూరల్ డివిజనల్ డెవలప్మెంట్ కార్యాలయ ప్రారంభోత్సవం డివిజనల్ డెవలప్మెంట్ కార్యాలయ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే పులివర్తి నాని పూర్ణకుంభ స్వాగతం పలికిన జిల్లా స్థాయి అధికారులు కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు కార్యాలయ ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని ఆవిష్కరించి ప్రారంభించిన ఎమ్మెల్యే పులివర్తి నాని గురువారం చిత్తూరులో డివిజనల్ డెవలప్మెంట్ కార్యాలయాలను ప్రారంభించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారు.....వర్చువల్ గా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 77 డివిజనల్ డెవలప్మెంట్ కార్యాలయాలను ప్రారంభించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పంచాయతీలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తున్నట్లు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారు తెలిపారు అందులో భాగంగా డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసులో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న ఎమ్మెల్యే పులివర్తి నాని గత 5 సంవత్సరాల వైసిపి పాలనలో రాష్ట్రంలోని అన్నీ ప్రభుత్వ కార్యాలయాలను సర్వనాశనం చేసిందని ఎమ్మెల్యే తెలిపారు కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన రోజు నుంచి ప్రభుత్వ కార్యాలయాలలో అవినీతి జరగకుండా పారదర్శకంగా అధికారులు విధులు నిర్వహిస్తున్నారు కూటమి ప్రభుత్వం ప్రథమ లక్ష్యం......ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధిలో మొదట నిలబడాలనేదే ప్రథమ ధ్యేయమని ఎమ్మెల్యే తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న ఆం.ప్ర రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, అటవీ, పర్యావరణం, సైన్స్ మరియు టెక్నాలజీ శాఖ మంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ కు ఘన స్వాగతం



తిరుపతి రూరల్ **కదిలించే వార్త/ డిసెంబర్ 04 :** చిత్తూరు తిరుపతి ఉమ్మడి జిల్లా పర్యటన నిమిత్తం నేటి గురువారం ఉదయం 10.30 గం.లకు రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న గౌరవ ఆం.ప్ర రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ ఘన స్వాగతం లభించింది జిల్లా కలెక్టర్ డా. ఎస్ . వెంకటేశ్వర్ ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, తిరుపతి, చంద్రగిరి, శ్రీకాళహస్తి, రైల్వే కోడూరు ఎమ్మెల్యేలు ఆరణి శ్రీనివాసులు,పులివర్తి నాని, బొజ్జల సుధీర్ రెడ్డి, అరవ శ్రీధర్, రాష్ట్ర హ్యాండ్లూమ్ కార్పొరేషన్ చైర్మన్ హరి ప్రసాద్, శ్రీకాళహస్తి మార్కెట్ కమిటీ చైర్మన్ చెంచయ్యనాయుడు, అడిషనల్ ఎస్పీ రవి మనోహరాచారి శ్రీకాళహస్తి ఆలయ చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్, శ్రీకాళహస్తి ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి, డ్వామా పిడి శ్రీనివాసరావు, తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, తదితర అధికారులు ప్రజాప్రతినిధులు గౌ. ఉప ముఖ్యమంత్రి వర్యులకు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు విమానాశ్రయం వెలుపల ప్రజల వద్ద నుండి అర్జీలు స్వీకరించారు అనంతరం గౌ. ఉప ముఖ్యమంత్రి ఉదయం 10.40 గంటలకు రోడ్డు మార్గాన చిత్తూరు జిల్లాకు బయల్దేరి వెళ్లారు

# మహోన్నత మహిమాన్వితుడు అవధూత కాశినాయన

## కాశినాయన ఆరాధన కార్యక్రమాలలో మారెడ్డి లతారెడ్డి



లింగాల **కదిలించే వార్త/ డిసెంబర్ 04 :** మహోన్నత మహిమాన్వితుడిగా అవధూత కాశినాయన పూజలందుకుంటున్నారని పులివెందుల జడ్పిటిసి మారెడ్డి లతారెడ్డి పేర్కొన్నారు. పులివెందుల నియోజకవర్గం లోని లింగాల మండలం లింగాల గ్రామ సమీపంలో వనం బావి వద్ద శ్రీ అవధూత కాశిరెడ్డి నాయన స్వామి ఆరాధన కార్యక్రమాలను పురస్కరించుకొని పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి సతీమణి పులివెందుల జడ్పిటిసి మారెడ్డి లతారెడ్డి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతు కుటుంబంలో జన్మించినటువంటి కాశి నాయన పశుపాలన, ధాన్యోత్పత్తి మరియు ఆకలితో ఉన్నవారికి పిడికెడు అన్నం పెట్టడం పరమాత్ముని ఆదేశంగా భావించి అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మారెడ్డి లతా గారి కి తీర్థ ప్రసాదాలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భక్తులు మరియు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# దిత్వా తుఫాను ప్రభావం కారణంగా వెంకటగిరి లోని కాంపల్యం వద్ద గల గొడ్డేరు వాగును వెంకటగిరి ఎమ్మెల్యే కె. రామకృష్ణ తో కలిసి పరిశీలించిన జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్



వెంకటగిరి, **కదిలించే వార్త/ డిసెంబర్ 04 :** దిత్వా తుఫాను ప్రభావం కారణంగా వెంకటగిరి లోని కాంపల్యంవద్ద గల గొడ్డేరు వాగును వెంకటగిరి ఎమ్మెల్యే కె. రామకృష్ణ తో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ పరిశీలించి చెరువు నీటి నిల్వ సామర్థ్యం తదితర వివరాలను అధికారులును అడిగి తెలుసుకున్నారు. వరద ప్రవాహం ఎక్కువగా ఉన్నందు వలన గ్రామ ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు అనంతరం తుఫాన్ కారణంగా బాలాయపల్లి, మన్నూరు గ్రామం ఎస్.టి కాలనీలో నీరు చేరడంతో ఆ గ్రామ ప్రజలకు స్థానిక ప్రాథమిక పాటశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని ఎం.ఎల్.ఏ తో కలిసి పరిశీలించారు. పునరావాస కేంద్రంలో ఉన్న కాలనీ ప్రజలకు ఎలాంటి అసౌకర్యములు జాగ్రత్తలు తీసుకోవాలని కావలసిన భోజనం, త్రాగు నీరు, వైద్య సౌరక్యం మొదలగు వసతులు కల్పించి వారికి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని తెలియజేసారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్లు నరసింహారావు, విజయలక్ష్మి ఆర్ఎంబి ఇతర సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# మిషనరీ స్కూళ్లలో చదువుకోవడం వల్లే క్రీస్తు బోధనలు తెలిశయి.




తిరుపతి ప్రతినిధి **కదిలించే వార్త/ డిసెంబర్ 04 :** క్రిస్మస్ సంబరాల్లో భాగంగా మురళి నగర్ లోని జీసస్ వర్డ్ ఆఫ్ లైఫ్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో నాలుగవ రోజు క్రిస్మస్ సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖపట్నం కమిషనర్ ఆఫ్ పోలీస్ శంకబ్రాతభగ్ని ఐపీఎస్ ముఖ్య అతిథిగా విచ్చేసి, ఆయన ప్రసంగిస్తూ చిన్నప్పుడు నుండి మిషనరీ స్కూల్లో చదువుకున్నారని నా సతీమణి కూడా మిషనరీ స్కూల్లో చదువుకోవడం వలన క్రీస్తు బోధనలు కొంతవరకు తెలుసుకోవడం జరిగిందని అన్నారు. ఏసుక్రీస్తు మనందరికీ శాంతి,ప్రేమ కలిగి ఉండాలని బోధించే వారిని,ఈ లోకంలో ప్రజలందరూ శాంతి సమాధానం ప్రేమతో ఉండినట్లయితే లా అండ్ ఆర్డర్ ప్రాబ్లమే లేకుండా ఉంటుందని అన్నారు. అనంతరం డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ రూపొందించిన 2026 కాలమాన పట్టికను ఆవిష్కరించారు. బిషప్స్ దయాసిస్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శి రెవరెండ్ ఎం ఏ అనిల్ పాల్ అందరికీ బైబిల్ పట్టనం చేశారు .ముఖ్య ప్రసంగీకులుగా విచ్చేసిన బిషప్స్ దయాసిస్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ చైర్మన్ డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ క్రిస్మస్ వర్తమానాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ నీ పుట్టుక నా పుట్టుక యాదృచ్ఛిక మని అంటే అనుకోకుండా జరిగినదని, క్రీస్తు యేసు పుట్టుక అటువంటిది కాదని ఆయన పుట్టక మునుపే కొన్ని వందల వేల సంవత్సరాల క్రితమే లేఖనాల్లో ఆయన ఎక్కడ పుడతాడు,ఎప్పుడు పుడతాడు,ఆయనకి ఏమని పేరు పెడతారు అనేటటువంటి విషయాలు చాలా స్పష్టంగా ముందే వ్రాయబడ్డాయని,వాటన్నిటిని నెరవేర్చేందుకే దివి నుండి భూమి మీదికి దిగి వచ్చాడని అన్నారు.కార్యక్రమంలో బిషప్ సుదర్శన్ రావు, రెవరెండ్ తేజ, రెవరెండ్ ఆశీర్వాదం, రెవరెండ్ రమణ,సోనీ ఐజాక పాల్గొన్నారు.


# రాజకీయ లబ్ధి కోసమే పవన్ కళ్యాణ్ పై తెలంగాణ మంత్రుల విమర్శలు

## ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్ జేఏసీ విమర్శ




తిరుపతి ప్రతినిధి **కదిలించే వార్త/ డిసెంబర్ 04 :** ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ డివి కృష్ణ యాదవ్ గురువారం తిరుపతి ప్రెస్ క్లబ్ నందు విలేకరుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణలోని కొంతమంది మంత్రులు రాజకీయ లబ్ధి కోసం ఇలాంటి చౌకుబారు విమర్శలు చేస్తున్నారని తెలంగాణలో కొంతమంది మంత్రుల వ్యాఖ్యలను ఆంధ్ర స్టూడెంట్స్ చేసి ఖండిస్తున్నదనిఆంధ్ర స్టూడెంట్స్ చేసి ఖండిస్తున్నదని అన్నారు. పవన్ కళ్యాణ్ మాట్లాడిన మాటలు ఒక సాధారణ విమర్శగా చెప్పారే తప్ప అందులో ఎటువంటి దురుద్దేశం లేదని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం మంత్రులు అదేదో పెద్ద సమస్యగా భూతద్దంలో పెట్టి ఆంధ్ర వారి యొక్క ఆత్మ అభిమానం దెబ్బ తినేటట్టు మాట్లాడుతున్నారని అన్నారు. వేల మంది టూరిస్టులు గోదావరి మరియు చీరాలకు ఓడరేవులకు అక్కడ ఉన్నటువంటి పకృతి తందాలను చూడటానికి వస్తుంటారని అక్కడి ప్రకృతి అందాలు ఆస్వాదిస్తుంటారని అన్నారు. దీనిపైన కొంతమంది రాజకీయ నిరుద్యోగులు పిచ్చి ప్రేలాపనులు చేస్తున్నారని ఇకనైనా వాటికి స్వస్తి చెప్పాలని హితవుపలికారు. రాజకీయంగా మాట్లాడిన మాటలను సినిమా ఇండస్ట్రీకి ఆపాదించడం మానుకోవాలని ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్ జేఏసీ ఖండించింది.రవీంద్ర భారతి వద్ద దిగిన ఉదాంతం ఏదైతే ఉందో అక్కడ ఎస్పీ బాలసుబ్రమణ్యం విగ్రహాన్ని అడ్డుకుంటామని చెప్పిన తెలంగాణ వాదులు ఉన్నారో సిగ్గుచేటు అన్నారు. హైదరా బాదుకి జీఎస్టీ రూపంలో ఆ రాష్ట్రానికి వస్తున్న ఆదాయం దానికి కారణం ఆడు ఆంధ్రావాళ్లు తెలంగాణలో పెట్టుబడులు పెట్టడంమీకు వరంగా మారిందని, ఇకనైనా ఆంధ్ర వాళ్ళ ఆత్మాభిమానం దెబ్బతినేటట్లు మాట్లాడవద్దని ఆంధ్ర స్టూడెంట్ జేఏసీ తెలంగాణ కొంతమంది మంత్రులకి, తెలంగాణ వాదులకి, విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఆంధ్ర స్టూడెంట్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు హేమాద్రి యాదవ్, తిరుపతి జిల్లా అధ్యక్షులు గార్లపాటి శ్రీధర్, తిరుపతి నగర అధ్యక్షులు వెంకటేష్, రాయలసీమ రాయ లసీమ అసో సియేషన్ జిల్లా అధ్యక్షులు జ్యోతి ప్రకాష్, గిరిజన నవ సమాచా నాయకులు హేమాద్రి నాయక్, ఎస్వీ యూనివర్సిటీ స్టూడెంట్ నాయకులు ఈ సమా వేశంలో పాల్గొన్నారు.

# ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ సర్వసభ సమావేశం




తిరుపతి ప్రతినిధి **కదిలించే వార్త/ డిసెంబర్ 04 :** ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఎస్ వి ఆర్ ఆర్ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి బ్రాంచి యూనియన్ సమావేశం గురువారం చంద్రకళ అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశమునకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ గిరిబాబు హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్లో ఉన్న సరెండర్ లీవ్ వేతనాలు చెల్లించాలని, 12వ పిఆర్సి కమిటీ నియామకం చేసి,ఐ.ఆర్. 36% చెల్లించాలని, పెండింగ్లో ఉన్న డి. ఏ.చెల్లించాలని , హెల్త్ కార్డ్స్ తో వైద్యం అందించాలని, లేకపోతే ఇన్సూరెన్స్ కంపెనీతో కలిపి ఉద్యోగులు కు వైద్యం అం దించాలని కోరారు జిల్లా అధ్యక్షులు వీర కిరణ్ మాట్లాడుతూ ఐక్యంగా ఉండి, సభ్యత్వ నమోదు చేయాలని, ఉద్యోగుల ఉద్యోగులసమస్యలపై పోరాడాలని కోరారు. ఎస్వీఆర్ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న ల్యాబ్ టెక్నీషియన్, పోస్టులను భర్తీ చేయాలని, ఖాళీ ఉన్న ఫార్మసీ ఆఫీసర్ పోస్టులను భర్తీ చేయాలని, రేడియాలజీ విభాగంలో ఖాళీ ఉన్న డార్క్ అసిస్టెంట్ పోస్టులు భర్తీ చేయాలని, అన్ని విభాగాలలోనూ ఈ- హాస్పిటల్ నమోదుకు డేటా ఎంట్రీ ఆపరేటర్ను నియమించాలన్నారు టి బి సి డి లో సి బి నాట్ విభాగంలో గత 8 మాసములుగా ఖాళీగా ఉన్న లేబరేటరీ టెక్నీషియన్ పోస్ట్ ను భర్తీ చేయాలన్నారు నాయకులు లోకేష్ మాట్లాడుతూ అవుట్ సోర్సింగ్ లో పని చేయు ఉద్యోగులు ను గవర్నమెంట్ కాంట్రాక్ట్ లోకి మార్చాలని కోరారు.ఈ సమావేశంలో ఎస్వీఆర్ఆర్ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి బ్రాంచ్ అధ్యక్షుని గా శ్రీ వి ఆర్ మోహన్ , రేడియో గ్రాఫర్ ని ఏగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి డి పవన్, కోశాధికారి మురళి, వైస్ ప్రెసిడెంట్ వినోద్ కుమార్, శారద,, మొహిద్దిన్, సురేష్,, అమరావతి, రెడ్డప్ప, సూర్యనారాయణ, జ్యోతిబాయి, సాయి లక్ష్మి,ఉష, తదుతరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు శ్వేత పత్రం విడుదల చేయాలి

దళిత బహుజన పార్టీ నాయకుడు వడ్లమూడి కృష్ణ స్వరూప్ డిమాండ్




తిరుపతి ప్రతినిధి **కదిలించే వార్త/ డిసెంబర్ 04 :** ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ పేరుతో ఏడాదికి 18 వేల కోట్ల రూపాయలు సక్రమంగా సద్వినియోగం కావడం లేదని వాటిపై రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు వెంటనే శ్వేత పత్రం ప్రకటించాలని దళిత బహుజన పార్టీ జాతీయ నాయకుడు వడ్లమూడి కృష్ణ స్వరూప్ డిమాండ్ చేశారు. తిరుపతి ప్రెస్క్లబ్లో గురువారం ఉదయం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో ఏ ఒక్క పార్టీ కూడా దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టలో చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయని ఆయన విమర్శించారు. దళిత జాతి గౌరవాన్ని కాలరాచే ఏ పార్టీనైనా దళితులు తిరగబడి వారిపై పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. దళిత బహుజన పార్టీ ఇప్పటికే ఐదు రాష్ట్రాలలో కమిటీలు వేసిందన్నారు. రాష్ట్రంలో కోస్తాంధ్రలో పార్టీ బలోపేతం అయిందన్నారు. త్వరలో అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించుకుందాం దేశాన్ని రక్షించుకుందాం అనే నినాదంతో పార్టీ ముందుకు వెళుతుందని తెలిపారు. నవంబర్ 26 నుంచి జనవరి 26వ తేదీ వరకు రాజ్యాంగం అంబేద్కర్ రాజ్యాంగం అమలు అయిన కాలమని దీనిని వేడుకగా జరుపుకోవాలని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో దళితుల పరిస్థితి పెనం నుంచి పొయ్యిలో పడ్డట్టు ఉందని తెలిపారు ఎస్సీ ఎస్టీ కులాలకు చెందిన ఎమ్మెల్యేలు జాతి లక్ష్యాలను మరిచి వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు రాజకీయ నాయకులు పబ్లిక్ సొమ్ముతో దర్జాగా విలాసంతమైన జీవితాలను అనుభవిస్తున్నారని ప్రజల సంక్షేమం ఏమాత్రం పట్టించుకోవడంలేదని ఆయన ఆవేదన చెందారు భారతీయ జనతా పార్టీ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మరుగున పెట్టి అంబానీ ఆదానీలకు ఆదాయం చేకూర్చే రాజ్యాంగాన్ని రచించడానికి ముందడుగు వేస్తుందని ఆయన హెచ్చరించారు త్వరలో దళిత బహుజన పార్టీ విస్తృతంగా దేశవ్యాప్తంగా కార్యక్రమాలను చేపట్టడం ఉందని ఆయన పేర్కొన్నారు ఇందులో భాగంగానే ఆయా రాష్ట్రాల గవర్నర్లకు దళితుల సామాజిక ఆర్థిక బాధ్యతలపై వినతిపత్రం సమర్పించినట్టు ఆయన తెలియజేశారు ఈ విలేకరుల సమావేశంలో నక్క గురవయ్య లోకేశ్వరి వెంకట ముని తదితరులు పాల్గొన్నారు

## దిత్వా తుఫాను ప్రభావం కారణంగా వెంకటగిరి లోని కాంపల్యం వద్ద గల గొడ్డేరు వాగును వెంకటగిరి ఎమ్మెల్యే కె. రామకృష్ణ తో కలిసి పరిశీలించిన జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్



వెంకటగిరి **కదిలించే వార్త/ డిసెంబర్ 04 :** దిత్వా తుఫాను ప్రభావం కారణంగా వెంకటగిరి లోని కాంపల్యం వద్ద గల గొడ్డేరు వాగును వెంకటగిరి ఎమ్మెల్యే కె. రామకృష్ణ తో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్. ఎస్. వెంకటేశ్వర్ పరిశీలించి చెరువు నీటి నిల్వ సామర్థ్యం తదితర వివరాలను అధికారులును అడిగి తెలుసుకున్నారు. వరద ప్రవాహం ఎక్కువగా ఉన్నందు వలన గ్రామ ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం తుఫాన్ కారణంగా బాలాయపల్లి, మన్నూరు గ్రామం ఎస్.టి కాలనీలో నీరు చేరడంతో ఆ గ్రామ ప్రజలకు స్థానిక ప్రాథమిక పాటశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని ఎం.ఎల్.ఏ తో కలిసి పరిశీలించారు. పునరావాస కేంద్రంలో ఉన్న కాలనీ ప్రజలకు ఎలాంటి అసౌకర్యములు జాగ్రత్తలు తీసుకోవాలని కావలసిన భోజనం, త్రాగు నీరు, వైద్య సౌకర్యం మొదలగు వసతులు కల్పించి వారికి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని తెలియజేసారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్లు నరసింహారావు, విజయలక్ష్మి ఆర్ఎంబి ఇతర సంబందిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## తిరుపతి రుయా ఆసుపత్రిలో అరుదైన శస్త్రచికిత్స విజయవంతం

పులివెందుల **కదిలించే వార్త/ డిసెంబర్ 04 :** పులివెందుల రాజీవ్ కాలనీకి చెందిన ప్రశాంత్, మేఘనాల కుమారుడు 3 ఏళ్ల మహీ నాలుగు రోజుల క్రితం ప్లాస్టిక్ క్యాప్‌ను మింగడంతో అది ఊపిరితిత్తుల్లో ఇరుక్కుపోయింది. దగ్గు, శ్వాసకోశ సమస్యలతో ఇబ్బంది పడుతున్న మహికి సిటీ స్కాన్ చేయగా స్కాన్‌లో క్యాప్ కనిపించింది. పీడియాట్రిక్ సర్జన్ డా. ఏ.బి. జగదీష్ బృందం రిజిడ్ బ్రోంకోస్కోపీ ద్వారా ఆ క్యాప్‌ను సాఫీగా బయటకు తీశారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ఇలాంటి ఆపరేషన్ చేయడం రుయా హాస్పిటల్‌లో ఇదే మొదటి సారి. చిన్నారి ప్రస్తుతం పూర్తిగా కోలుకున్నాడు అని డాక్టర్లు తెలిపారు.

## శ్రీ వేంకటేశ్వర సర్వశ్రేయ ట్రస్ట్, శ్రీవేంకటేశ్వర విద్యాదానం ట్రస్ట్, శ్రీ వేంకటేశ్వర ప్రాణదాన ట్రస్ట్ లపై టిటిడి ఈవో సమీక్ష





తిరుమల **కదిలించే వార్త/ డిసెంబర్ 04 :** టిటిడి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ వేంకటేశ్వర సర్వశ్రేయ ట్రస్ట్, శ్రీవేంకటేశ్వర విద్యాదానం ట్రస్ట్, శ్రీ వేంకటేశ్వర ప్రాణదాన ట్రస్ట్ లపై టిటిడి ఈవో శ్రీ అనిల్ కుమార్ సింఘాల్ సమీక్ష నిర్వహించారు. టిటిడి పరిపాలనా భవనంలోని సమావేశ మందిరంలో గురువారం అధికారులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, టిటిడి విద్యా సంస్థలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు విద్యతో పాటు సనాతన ధర్మం, నైతిక విలువలు, భక్తిభావం, వ్యక్తిత్వ వికాసం, నైపుణ్యాభివృద్ధి తదితర అంశాలపై బోధన చేస్తే వారు ఆదర్శవంతమైన పౌరులుగా తయారౌతారన్నారు. విద్యార్థులకు విద్యా బోధనతో పాటు తరుచుగా క్షేత్ర స్థాయి పరిశీలనకు తీసుకెళ్తే వారిలో మరింత విజ్ఞానం పెరుగుతుందన్నారు. విద్యార్థుల సృజనాత్మక ఆలోచనలలో లోపాలను సరిచేసేలా ప్రయోగశాలల ఏర్పాటు నైపుణ్యాభివృద్ధికి నిపుణులతో శిక్షణ అవసరమైన మౌళిక సదుపాయాలు సమకూర్చాలని అధికారులను ఆదేశించారు టిటిడి బాల మందిరం ఇతర పాఠశాలలలో విద్యను అభ్యసిస్తున్న పిల్లలకు మరింత మెరుగైన ఉత్తీర్ణతా శాతం పెంచేలా నిపుణులతో శిక్షణ ఇప్పించాలన్నారుఅదేవిధంగా శ్రవణం ప్రాజెక్ట్ పిల్లలకు శిక్షణ పూర్తి అయ్యాక వినికిడి యంత్రాలను పంపిణీ చేసేలా ఏర్పాట్లు చేయాలన్నారు. టిటిడి ఆసుపత్రులలో రోగులకు ఆసుపత్రుల వారీగా మందుల కొరత ఎక్కడ వుంది, ఏ ఏ మందులు అవసరం ఉంది, రోగులకు అవసరమైన మందులను ఎప్పటికప్పుడు గుర్తించేందుకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా, ఆసుపత్రులలో రోగుల వ్యాధులలో తీవ్రమైన కేసులు, ప్రత్యేకమైన కేసులను నయం చేసేందుకు శ్రీ వేంకటేశ్వర ప్రాణదాన ట్రస్ట్ నుండి నిధులను ఉపయోగించాలన్నారు. టిటిడి ఆసుపత్రులలో ఔషధాల సరఫరా, ఔషధాల కొనుగోలు ప్రక్రియ, మౌళిక సదుపాయాలను ఎప్పటికప్పుడు గుర్తించేందుకు 9 మంది సభ్యులతో కమిటి ఏర్పాటు చేసి నివేదిక తయారు చేయించాలన్నారు తిరుమలలోని పిఏసీ – 5లో అవసరమైన వైద్య సేవలు అందించేందుకు సిబ్బందిని నియమించాలన్నారు ఈ కార్యక్రమంలో అడిషనల్ ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవో శ్రీ వి. వీరబ్రహ్మం, ఎఫ్ఏఅండ్ సీఏవో శ్రీ ఓ బాలాజీ, స్విమ్స్ డైరెక్టర్ డా. ఆర్వీ కుమార్, బర్డ్ డైరెక్టర్ డా. జి. జగదీశ్, సీఎంవో డా. కుసుమ కుమారి, శ్రీ పద్మావతీ చిన్న పిల్లల ఆసుపత్రి డైరెక్టర్ డా. శ్రీనాథ్ రెడ్డి, డీఈవో శ్రీ వెంకట సునీల్ తదితరలు పాల్గొన్నారు

## పోటాపోటీ నీరుకుళ్ళ గ్రామంలో ఎన్నికల వేడి తారాస్థాయికి



ఆత్మకూర్/**కదిలించే వార్త/ డిసెంబర్ 04 :** గ్రామపంచాయతీ ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ నీరుకుల్లా గ్రామ రాజకీయాలు రోజురోజుకు వేడెక్కుతున్నాయి. ఈసారి సర్పంచ్ పదవికి పోటాపోటీ పరిస్థితులు నెలకొంటున్నాయి. గ్రామంలో ఎవరు బలంగా నిలుస్తున్నారు? ఎవరు ప్రజాదరణ దక్కించుకుంటున్నారు? ం అన్నదే చర్చ నియాంశంగా మారుతుంది. అభ్యర్థులు తమ తమ వర్గబలం, కుటుంబ బలం, సేవలు, సామాజిక అనుబంధాలను ప్రచార ఆయుధాలుగా తీసుకుని రంగంలోకి దూసుకొస్తున్నారు. పాత వర్గాలు, కొత్త కూటములు, యువతలో కనిపిస్తున్న ఆసక్తి అన్ని కలిపి ఈ ఎన్నికలను ప్రత్యేకంగా నిలబెడుతున్నాయి. ఓటర్ల దృష్టి ఈసారి 'ఎవరైతే నిజంగా గ్రామం కోసం పనిచేస్తారో వారికే అవకాశమివ్వాలి' అనే భావన వైపు మొగ్గుచూపుతోంది. అభివృద్ధి చేసిన వారు, సమస్యలపై స్పందించిన వారు, గ్రామంలోనే ఉండి ప్రజలతో కలిసిపోయిన వారికి ప్రజలు ఆకర్షితులవుతున్నట్లు కనిపిస్తోంది. అయితే ఎదుటివారు కూడా తమ బలం చూపేందుకు ఏ మాత్రం వెనుకాడకపోవడంతో పరిస్థితి మరింత ఆసక్తిగా మారుతుంది. ఈసారి పోటా పోటీ ఎవరు గెలుస్తారో ఎవరు ఓటమి అవుతారో వేచి చూడాల్సిందే?

## సిఎస్ఐ మిషన్ ఉన్నత పాఠశాల పూర్వ వైభవానికి ముందడుగు

సీఎస్ఐ కరీంనగర్ డయాసిస్ తో పాఠశాల అభివృద్ధి కమిటీ సమావేశం.

అభివృద్ధి చేయడానికి సిద్ధమని హామీ.



పరకాల **కదిలించే వార్త/ డిసెంబర్ 04 :** వేలాది మంది పూర్వ విద్యార్థులకు చదువుల తల్లిగా ఎంతో విద్యార్థుల భవిష్యత్తుకు పునాది వేసిన సీఎస్ఐ మిషన్ ఉన్నత పాఠశాలకు సీఎస్ఐ కరీంనగర్ డయాసిస్ వారి సానుకూల స్పందనతో మంచి భవిష్యత్తు రాబోతుందని సి ఎస్ ఐ మిషన్ హై స్కూల్ అభివృద్ధి కమిటీ తెలిపింది. సిఎస్ఐ పాఠశాల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన కోసం ఏర్పాటు చేసుకున్నా ఆడహాక్ కమిటీకి సి ఎస్ ఐ కరీంనగర్ డయాసిస్ వారిని బుధవారం సీనియర్ పూర్వ విద్యార్థులు సీఏ గడ్డం సదన్ కుమార్, బ్యాంక్ అధికారి జీవన్ కుమార్, పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు ఎబ్బి తో పాటు ముఖ్య సలహాదారుడు చంద్రశేఖర్ ( పీజీహెచ్ఎం) తో కలిసి సిఎస్ఐ కరీంనగర్ డయాసిస్ పెద్దలతో బుధవారం సమావేశం కావడం జరిగినది. ఈ సమావేశంలో పాఠశాల అభివృద్ధిని ఏవిధంగా ముందుకు తీసుకువెళ్లాలనే అంశంపై చర్చించారు. పరకాల పట్టణంలో ఎంతో చరిత్ర కలిగి ఎంతోమంది భవిష్యత్తును తీర్చిదిద్దిన పాఠశాల పూర్వ వైభవం కోసం పూర్వ విద్యార్థులంతా ముందుకు రావడం చాలా గొప్ప విషయమని అందుకు తమకెంతో సంతోషంగా ఉందని తెలిపారు. వాట్సాప్ ద్వారా పూర్వ విద్యార్థులంతా ఒకే వేదిక పైకి రావడం చాలా గొప్ప విషయమని అన్నారు. పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు చేసే కృషికి తమ వంతు సహాయ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. మొదట పాఠశాల మౌలిక సదుపాయాలు కల్పన కోసం కావాల్సిన నిధుల సేకరణకు బ్యాంక్ అకౌంట్ కోరుతూ కమిటీ వినతి పత్రం అందజేసింది. కమిటీ వినతి పై సానుకూలంగా స్పందిస్తూ బ్యాంకు జాయింట్ అకౌంట్ తెరవడానికి నాలుగు రోజుల్లో అనుమతి ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. తెలుగు మీడియం ఉన్న పాఠశాలను ఇంగ్లీష్ మీడియం గా మార్చేందుకు అనుమతి అందుకు సానుకూలంగా స్పందిస్తూ విద్యాశాఖకు లేఖను అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ లోపు కమిటీ పాఠశాలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు, అభివృద్ధి కార్యచరణ కోసం సమావేశం కావాలని అందుకు కావాల్సిన కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. విజన్ 2028 ద్వారా విద్యార్థుల సంఖ్యను పెంపొందించుకోవాలనే ఆలోచన చేయడాన్ని అభినందించారు. బడిబాట కార్యక్రమంలో పూర్వ విద్యార్థులను భాగస్వామ్యం చేస్తామని కమిటీ సభ్యులు తెలియజేయగా అభినందించారు. ఇప్పటికే ఆలేరు సిఎస్ఐ పాఠశాలకు పూర్వ వైభవం తీసుకురావడానికి తాము ప్రయత్నాలు చేస్తున్నామని ఇలాంటి సమయంలో పరకాల సిఎస్ఐ మిషన్ పాఠశాల అభివృద్ధి కోసం పూర్వ విద్యార్థులు ముందుకు రావడం సంతోష కర మన్నారు. పాఠశాల అభివృద్ధికి ఒక డెడ్ లైన్ పెట్టుకుని ముందుకు పోదామని స్పష్టం చేసిన సీఎస్ఐ కరీంనగర్ పెద్దలు మౌలిక సదుపాయాలకు చేపట్టాల్సిన చర్యలను అభివృద్ధి కమిటీకి సూచించారు. పాఠశాల పూర్వ వైభవం తీసుకురావడానికి ముందుకు వచ్చిన పాఠశాల పూర్వ విద్యార్థులందరికీ అభినందనలు తెలియచేశారు. ఈ సమావేశంలో సిఎస్ఐ మిషన్ పరకాల గ్రూప్ చైర్మన్ ప్రేతేష్ బాబు కురియన్ , సిఎస్ఐ మిషన్ ఉన్నత పాఠశాల అభివృద్ధి అడహక్ కమిటీ కో కన్వీనర్ కాజీపేట రవీందర్, సెక్రటరీ చోల్లేటి సునేందర్, కోశాధికారి బి. అశోక్, సీఎస్ఐ మిషన్ పెద్దలు పాల్గొన్నారు.

## సొంత గూటికి చేరిన గజ్జి విష్ణు



పరకాల **కదిలించే వార్త/ డిసెంబర్ 04 :** హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గం దామెర మండలం పసరగొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు గజ్జి విష్ణు ఆ పార్టీకి రాజీనామా చేస్తూ పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో తిరిగి గులాబీ గూటికి చేరారు. వారికి పార్టీ కండువాకప్పి మాజీ ఎమ్మెల్యే ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో గజ్జి విష్ణుతో పాటు మాజీ సర్పంచ్ గజ్జి సూరయ్య, గజ్జి ప్రతాప్, ప్రేమ్ సాగర్,సుభాష్,విష్ణు,బాబు,ప్రభు, బుస్స ఆనందం, సుధీర్, గోవిందు దేవేందర్, కచ్చకాయల క్రాంతి, మేడిపెల్లి కోటి, శనిగరం రమేష్, గోపాల్, మంద కుమార్, అమ్మ కుమారస్వామి, దామెర రంజిత్, గజ్జి చంద్రపాల్, సిద్దు, అన్న చేరాలుతో పాటు 50 మందికిపైగా చేరారు. పార్టీలోని చేరిన అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రేస్ ప్రజలను మోసం చేసిందని, ఆ పార్టీ విధివిధానాలు నచ్చకనే ఆ పార్టీని వీడుతున్నట్లు తెలిపారు. పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తకు ఎల్లప్పుడూ అండగా ఉండి కాపాడు కునాటామని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మేడిపెల్లి సాంబయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు గజ్జి రాజు, మాజీ ఉప సర్పంచ్ మేడిపెల్లి సంజీవ, మాజీ వార్డు మెంబర్ పోతరాజు రాజు, నాయకులు శనిగరం సంజీవ, దామెర కోర్నెల్, మామిడి రాజు,గజ్జి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## చర్లపల్లి ప్రాథమిక పాఠశాలను సందర్శించిన జిల్లా మానిటరింగ్ తనిఖీ బృందం

ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య.

జిల్లా నోడల్ ఆఫీసర్బిఉన్యా నాయక్ .




పరకాల/ నడికూడ **కదిలించే వార్త/ డిసెంబర్ 04 :** హనుమకొండ జిల్లా నడికూడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాలను గురువారం హన్మకొండ జిల్లా మానిటరింగ్ తనిఖీ బృందం సందర్శించారు. జిల్లా నోడల్ ఆఫీసర్ ఉన్యా నాయక్ పాఠశాలలో జరుగుతున్న బోధన అభ్యసన సామర్థ్యాలను, తరగతి వారిగా, విద్యార్థుల వారీగా పరిశీలించారు. ఫేస్ రికగ్నైజ్ సిస్టం సరిగా పనిచేస్తున్నదా లేదా అని పరిశీలించారు. విద్యార్థుల హాజరు ఉపాధ్యాయుల హాజరు, బోధన అభ్యసన సామాగ్రి తరగతి గదులలో ఉపయో గిస్తున్నారా లేదా అని, లైబ్రరీ, ఉపాధ్యాయుల డైరీ, యూనిట్ ప్లాన్, పాఠశాల భౌతిక వనరులను క్షుణ్ణంగా పరిశీలించారు. మధ్యాహ్న భోజనం, వంటశాల, మూత్రశాలలను, పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ రికార్డ్స్, పాఠశాలలోని అన్ని రకాల రికార్డ్స్ ను తనిఖీ చేసి సంతృప్తిని వ్యక్తం చేస్తూ, ఉపాధ్యాయులకు తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. జిల్లా మానిటరింగ్ బృందం నోడల్ ఆఫీసర్ ఉన్యా న్యాయక్ తో పాటు అనిల్ కుమార్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లకావత్ దేవా, కంచరాజు రాజు కుమార్ ఉన్నారు.

## క్రీడారంగ బలోపేతానికి చర్యలుం ఎమ్మెల్యే నాగరాజు





వరంగల్ **కదిలించే వార్త/ డిసెంబర్ 04 :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వెనుకల గల ఇండోర్ స్టేడియాన్ని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే , విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు సందర్శించి క్రీడాకారులతో మాట్లాడారు. అనంతరం కాసేపు క్రీడాకారులతో కలిసి ఎమ్మెల్యే బ్యాట్మెంటన్ ఆడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడారంగ బలోపేతంపై ప్రజా ప్రభుత్వం ప్రత్యేక ఫోకస్ పెట్టిందని, ఇండోర్ స్టేడియంలో మరిన్ని వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇటీవలే హనుమకొండలోని జెఎన్ఎస్ స్టేడియంలో స్పోర్ట్స్ స్కూల్ ను ప్రారంభించామని, విద్యార్థులు, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రీడల్లో రాణిస్తూ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. యువత మత్తును వదిలి మైదానాలకు చేరుకోవాలని, క్రీడలతో మానసిక ఉల్లాసం లభిస్తుందని, క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమని, నేటి ఓటమే రేపటి గెలుపుకు నాంది అని అన్నారు. క్రీడాకారులను ప్రజా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, పర్వతగిరి మండలంలోని కల్లెడ గ్రామానికి చెందిన పారా అథ్లెట్ దీప్తి జీవాంజీకి ప్రభుత్వం కోటి రూపాయల నగదు అందించి ప్రోత్సహించిందని, భవిష్యత్తులో ఓరుగల్లు నుంచి క్రీడాకారులు రాష్ట్ర, దేశస్థాయిలో రాణిస్తూ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## సాదు రోహిత్ ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ



పరకాల **కదిలించే వార్త/ డిసెంబర్ 04 :** శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం ప్రాంగణంలో భక్తిరస పూరితంగా మహా అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. సాధు రమేశ్ స్వరూప, డా. రోహిత్ లక్ష్మీ ప్రసన్న దంపతుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పరకాల పరిసర ప్రాంతాల నుంచీ అయ్యప్ప భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. అన్న ప్రసాదాన్ని స్వీకరించిన భక్తులు దాత దంపతులకు ఆశీర్వచనాలు అందించగా, దేవాలయ ఆవరణ భజన,నినాదాలతో మార్మోగింది. భక్త జన సందోహంతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణం నెలకొన్నది. నిర్వాహకులు కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తిచేశారు.

## అధిక శాతంలో ఉన్న బీసీ ల అభ్యున్నతి కై పోరాడుతున్న బిఆర్ఎస్ పార్టీ - ఎంపీ రవిచంద్ర

సెంట్రల్ ఎక్షైజ్ (సవరణ)గౌడ కులస్తుల సంక్షేమ బిల్లుపై-2025 రాజ్యసభలో ప్రసంగించిన ఎంపీ రవిచంద్ర.



వరంగల్ **కదిలించే వార్త/ డిసెంబర్ 04 :** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు తన పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అన్ని రంగాలలో గొప్పగా అభివృద్ధి చేసి దేశ ఆర్థిక పురోగతికి విశేష కృషి సల్పారని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు. ఎంపీ రవిచంద్ర రాజ్యసభలో గురువారం సెంట్రల్ ఎక్సైజ్ (సవరణ)బిల్లు – 2025 పై మాట్లాడుతూ, సామాజిక కోణంలో కాకుండా ఆర్థిక సంబంధమైన ముఖ్యమైన అంశాలతో కూడిన ఈ బిల్లుకు తమ పార్టీ మద్దతు నిస్తుందన్నారు. తెలంగాణ జనాభాలో గణనీయమైన సంఖ్యలో ఉన్న గౌడ కులస్తుల సంక్షేమంలో భాగంగా మద్యం దుకాణాల కేటాయింపుల్లో 15% ప్రత్యేక రిజర్వేషన్లను బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిందన్నారు. మద్యం అమ్మకాలకు సంబంధించి సరైన పర్యవేక్షణ, తనిఖీలు,నియంత్రణ లేని కారణంగా ఇబ్బందులు తలెత్తు తున్నాయని ఎంపీ రవిచంద్ర ఆవేదన వ్యక్తంచేశారు. మద్యం బ్లాక్ మార్కెట్, కల్తీ మద్యం, బెల్ట్ షాపుల్లో విరివిగా అందుబాటులో ఉండడం, గ్రామీణ ప్రాంతాల్లో అమ్మకాలు బాగా పెరగడంతో సామాజిక సమస్యలు చోటు చేసుకుంటున్నాయని పేర్కొన్నారు. ఈ మద్యం వల్ల కుటుంబ కలహాలు తలెత్తి మహిళలు, పిల్లలు మానసిక ఆందోళనకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కల్తీని,అక్రమ రవాణాను అడ్డుకునేందుకు గాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన సంబంధిత శాఖలు మరింత సమన్వయంతో పని చేయాల్సిందిగా సలహానిచ్చారు. బీడీ కార్మికులు నోటి కేన్సర్ బారిన పడుతున్నారని, ఆదిలాబాద్, నిజామాబాద్, వరంగల్, ఖమ్మం ఉమ్మడి జిల్లాల్లోని వేలాది కుటుంబాలు బీడీ పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్నాయని ఎంపీ రవిచంద్ర వివరించారు. నోటి కేన్సర్ బారిన పడి బాధపడుతున్న చాలా మంది హైదరాబాద్ ఏంఏన్జే ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని ఆయన తెలిపారు. నోటి కేన్సర్ నివారణకు, ప్రజలు వ్యసనాలకు లోనుకాకుండా కేంద్ర ప్రభుత్వం అవసరమైన ముందు జాగ్రత్తలు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సెంట్రల్ ఎక్సైజ్ సవరణ బిల్లుకు తమ బీఆర్ఎస్ మద్దతునిస్తున్నదని ఎంపీ వద్దిరాజు చెప్పారు.

## పిటిఎం లను రాజకీయ ప్రచార వేదికలుగా మార్చొద్దు

మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ను రాజకీయ వేదికలుగా మార్చొద్దు

ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి



అనంతపురం,**కదిలించే వార్త/ డిసెంబర్ 04 :** డిసెంబర్ 5వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలో జరుగనున్న మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశాలలో పాల్గొనమని తెలుగుదేశం కార్యకర్తలకు ముఖ్యమంత్రి పిలుపునివ్వడం తీవ్ర అభ్యంతరకరమని తెలిపారు అధికారిక కార్యక్రమాలలో తమ పార్టీ కార్యకర్తలను పాల్గొనమని చెప్పడం పార్టీ ప్రభుత్వ కార్యకలాపాలకు తేడా లేకుండా చేయడమే ఎందుకు నిదర్శనం అన్నారు పాఠశాల అకాడమిక్ కార్యకలాపాలను అధికార పార్టీ రాజకీయ ప్రచారానికి వినియోగించుకోవడం సరైనది కాదని మండిపడ్డారు. విద్యా కమిటీలు తల్లితండ్రులు విద్యార్థి ఉపాధ్యాయ సంఘాలను మాత్రమే వీటికి అనుమతి ంచాలన్నారు.. బయట వ్యక్తులు విద్యార్థి సంఘాలు విద్యాసంస్థలలోకి ప్రవేశించారని ఒక పక్కన జీవో ఇచ్చి మరో పక్కన తమ పార్టీ కార్యకర్తలను మాత్రం విద్యాసంస్థలలోకి జరిగే సమావేశాలలో పాల్గొనమని చెప్పడం ప్రభుత్వ ద్వంద వైకరిని ప్రదర్శిస్తుందన్నారు. విద్యాసంస్థలలో బయట వ్యక్తులని పేరుతో విద్యార్థి సంఘాలను నిషేధిస్తూ జారీ చేయడానికి రాష్ట్రంలో విద్యార్థి సంఘాలు ప్రజాతంత్ర వాదులు మేధావులు అందరూ నిరసించిన ప్రభుత్వం తన మొండి వైఖరి కొనసాగిస్తున్నది మరోపక్క తమ పార్టీ కార్యకర్తలను మాత్రం విద్యాసంస్థలలోకి వెళ్ళండి అని ప్రకటించడం సరైనది కాదు ప్రజాస్వామ్యతంగా విద్యాసంస్థలలో ప్రవేశానికి అవకాశం కల్పించే విధంగా ప్రభుత్వం ఇప్పటికైనా ఆ సర్కులర్ను ఉపసంహరించుకోవాలి లేని పక్షంలో రాబోయే కాలంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి డిమాండ్ చేశారు

## రోడ్డు భద్రతా చర్యలు చేపట్టడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

- : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



అనంతపురం,**కదిలించే వార్త/ డిసెంబర్ 04 :** రోడ్డు భద్రతా చర్యలు చేపట్టడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా రోడ్డు భద్రతా సమావేశాన్ని జిల్లా ఎస్పీ పి.జగదీష్ తో కలిసి జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రత కోసం తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు భద్రతపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అనంతపురం నగరంలో 23 పార్కింగ్ లొకేషన్ లను గుర్తించడం జరిగిందని నగర పాలక సంస్థ అధికారులు తెలుపగా, వచ్చే నెలలోపు పార్కింగ్ లొకేషన్ లను అందుబాటులోకి తీసుకురావాలన్నారు. అలాగే నగరంలో 100 ప్రయివేటు పార్కింగ్ లొకేషన్ లను గుర్తించడం చేయాలని, వచ్చే సమావేశం నాటికి సగం పార్కింగ్ లొకేషన్ లు అందుబాటులోకి వచ్చేలా చూడాలని, నగరంలో ట్రాఫిక్ నియంత్రణలో మరింత పురోగతి తీసుకురావాలని, సజావుగా ట్రాఫిక్ వెళ్లేలా ప్రణాళిక రూపొందించాలన్నారు. రాప్తాడు వద్ద రైల్వే బ్రిడ్జి పూర్తి కావడం జరగగా, రెండు వారాల్లో ప్రారంభించి వాహనాలను అనుమతించాలన్నారు. నగరంలోని రామ్ నగర్ – జిజిహెచ్ బ్రిడ్జి వద్ద జిజిహెచ్ వైపు నుంచి ఎదురుగా వాహనాలు రాకుండా డివైడర్స్ ఏర్పాటు చేసేలా అధికారులు సమన్వయం చేసుకుని పరిశీలించాలన్నారు. రోడ్డు భద్రతలో భాగంగా గుర్తించిన బ్లాక్ స్పాట్ లలో కెమెరాలను ఏర్పాటు చేయాలని, కెమెరాల నుంచి పోలీస్ కంట్రోల్ రూమ్ కు లింక్ అందజేయాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్, అధిక వేగంతో ప్రమాదాలు జరుగుతున్నాయని, ఈ విషయమై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, చలానాలు మరింత పెంచాలన్నారు. స్పీడ్ బ్రేకర్లు ఎక్కడపడితే అక్కడ ఏర్పాటు చేయకుండా చూడాలని, అవసరమైన చోట పరిశీలించి వేయాలన్నారు. ఎక్కడైనా ప్రమాదాలు జరిగినా గోల్డన్ అవర్ లో బాధితులను ఆసుపత్రికి తరలించి చికిత్స అందించేలా చూడాలన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్.అండ్.బి ఎస్ఈ మురళీకృష్ణ, పిడి నేషనల్ హైవే తరుణ్, డీఎస్పీ శ్రీనివాసరావు, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, జిజిహెచ్ సూపరింటెండెంట్ డా.సుబ్రహ్మణ్యం, నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ పావని, ఈఈ షాకీర్, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ గంగాధర్ రెడ్డి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ కార్యక్రమాల అమలులో ప్రజా సానుకూల అవగాహన పెరిగేందుకు కృషి చేయాలి

### జిల్లా కలెక్టర్ ఏ.శ్యాం ప్రసాద్





పుట్టపర్తి,**కదిలించే వార్త డిసెంబర్ 04:** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మంచి కార్యక్రమాలపై ప్రజా సానుకూల అవగాహనను పెంచాలి. చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల అమలు, వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న సేవలపై ప్రజలలో తగిన అవగాహన కల్పించి సానుకూల దృక్పథం పెరిగేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఏపీ సచివాలయం లోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి గురువారం సాయంత్రం ప్రజా సానుకూల అవగాహన, డాక్యుమెంట్స్ అప్లోడ్ ఫర్ ఏజెంట్ స్పేస్, అంటువ్యాధులు, ఆరోగ్య శాఖ యొక్క ప్రాధాన్యత అంశాలు, ధాన్యం కొనుగోలు, ఎరువుల సరఫరా తదితర అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. కలెక్టరేట్లోని వీసీ హాల్ నుంచి.. జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్, జాయింట్ కలెక్టర్ ఎం మౌర్య భరద్వాజ్ వీసీలో పాల్గొన్నారు. వీసీ అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు అవగాహనను పెంచి సానుకూల ప్రజా దృక్పథం పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే వైద్య ఆరోగ్యశాఖ ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలు, వైద్య సేవలు పటిష్టంగా అమలు చేసి, ప్రజలలో సంతృప్త స్థాయి పెంచాలన్నారు. అంటువ్యాధులు ప్రబలకుండా తగిన నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం వీసీ ద్వారా సమీక్షించిన అంశాలలో లక్ష్యాల మేరకు ఆయా శాఖల ద్వారా ప్రగతి సాధనకు కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## రాత్రి నిద్రపట్టడం లేదా? - ఈ చిట్కాలు ట్రై చేస్తే బెటర్ అంటున్న నిపుణులు!

### - ప్రశాంతమైన నిద్ర కావాలా? - ఈ యాక్టివిటీస్? ట్రై చేస్తే మంచిదట



“ఉదయం నిద్ర లేచినప్పట్నుంచి తెలియని అలసట. ఆఫీసులో ఒకటే ఆవలింతలు. నిద్ర ముంచుకొచ్చేస్తున్న భావన.” పగటి పూట ఎదురయ్యే ఇబ్బందులు ఇవి. ఇక రాత్రి విషయానికి వస్తే.. ఎంత ట్రై చేసినా అసలు నిద్రే రాదు! పగలంతా చిరాకు.. రాత్రంతా జాగారం. ఇదీ చాలా మంది ఎదుర్కొనే ఇబ్బంది. మెనోపాజ్ కాకపోయినా, పీరియడ్స్ దగ్గర్లో లేకపోయినా ఇలాంటి సమస్యలు ఫేస్ చేస్తుంటారు. మరి, ఎందుకిలా అవుతుందో ఇప్పుడు తెలుసుకుందాం! పనులన్నీ ముగించుకున్నాం అని అనుకుంటారు మహిళలు. కానీ.. మనసులో మాత్రం ఆ రోజుకు సంబంధించిన సంఘటనలు, రేపు చేయాల్సిన పనులు, ఇలాంటివి ఆలోచిస్తుంటారట. ఈ ఆలోచనలతో బుర్ర నింపేస్తే ఇక నిద్రెలా వస్తుందని ప్రశ్నిస్తున్నారు నిపుణులు. అందుకే పని అవ్వగానే ఓ పది నిమిషాలు కూర్చోవాలని, ఆ రోజు జరిగినవి ఏమైనా ఉంటే ఆలోచించుకోవాలని చెబుతున్నారు. గుర్తుంచుకోవాల్సినవి, మరుసటి రోజు మర్చిపోతాం అనుకున్నవి ఓ పుస్తకం పెట్టుకుని రాసుకోవాలని సూచిస్తున్నారు. అప్పుడే, బుర్ర ఖాళీ అవుతుందని, నిద్ర బాగా పడుతుందని సలహా ఇస్తున్నారు. వేళలు పాటిస్తారా : పని అవ్వడం మాత్రమే ప్రామాణికం కాకూడదని అంటున్నారు నిపుణులు. నిత్యం ఒకే సమయానికి పడుకోవాలని సూచిస్తున్నారు. లేకపోతే సర్కాడియన్ రిథమ్ (జీవగడియారం) దెబ్బతింటుందని చెబుతున్నారు. రోజుకో తీరు సమయానికి పడుకుంటే.. ఒకవేళ అప్పటికి నిద్రపట్టినా మెలకువ వస్తే మళ్లీ రమ్మన్నా నిద్ర రాదని తెలియజేస్తున్నారు. అందుకే, నిద్ర వేళలు పాటించాలని పేర్కొంటున్నారు. ఒకే వేళకి పడుకోవడం, లేవడం అలవాటు చేసుకోవాలని తెలియజేస్తున్నారు. అలాగే, వారాంతాల్లో కూడా ప్రతిరోజూ లాగే ఒకే సమయంలో మేల్కొని నిద్రపోవడం అలవాటు చేసుకోవాలని అధ్యయనం పేర్కొంది. ఇలా చేస్తే అసలు నిద్ర సమస్యలు ఉండవట.

### చలికాలంలో అనారోగ్యం - ఈ జాగ్రత్తలు తీసుకోవాలంటున్నారు నిపుణులు!

ఒత్తిడి ఉందేమో! : ‘ఉద్యోగినులకు ఆఫీస్? వర్క్? ఒత్తిడి ఉంటుంది. ఇంట్లో ఉండే మాకేంటి?’ చాలామంది గృహిణుల ఆలోచన ఇదే. కానీ, ఒత్తిడికి ఎవరూ అతీతులు కాదంటున్నారు నిపుణులు. భుజాలు బిగుసుకున్నట్లుగా అనిపించడం, ఏవేవో ఆలోచనలు చుట్టుముట్టడం, అస్తమానూ అసౌకర్యంగా ఉండటం ఇవన్నీ ఒత్తిడి సంకేతాలని చెబుతున్నారు. శరీరంలో కార్టిసాల్ విడుదలకు చిహ్నాలని పేర్కొంటున్నారు. ఇలాంటప్పుడు మీకు ఏమవుతుందోనన్న కంగారొద్దని, అలాగే పడుకునీ ఉండొద్దని సూచిస్తున్నారు. దీర్ఘశ్వాసలు తీసుకుని వదలడం, ధ్యానం, కొద్దిసేపు నడక, స్ట్రెచింగ్, యోగా వంటివి ప్రయత్నించాలని తెలియజేస్తున్నారు. ఇవన్నీ శరీరాన్నీ మనసునీ నెమ్మదింపచేస్తాయని, సుఖనిద్రకు కారణమవుతాయని వివరిస్తున్నారు.

### ఉదయాన్నే ఎండలో గడపడం


ఎండ పొడే తాకదా? : ట్యాన్ పడుతుంది, ముడతలు, వృద్ధాప్యఛాయలకు కారణమవుతుందని చాలామంది మహిళలు ఎండలోకే పోరు. ఈ జాగ్రత్త మంచిదే కానీ, నిద్రమీద సూర్యుడి వెలుగూ ప్రభావం చూపుతుందంటున్నారు నిపుణులు. ఇది మెలటోనిన్ అనే హార్మోన్ విడుదలకు కారణమవుతుందని చెబుతున్నారు. ఈ హార్మోన్ పగటివేళ అలర్ట్?గా ఉంచి, రాత్రివేళ నిద్రకు కారణమవుతుందని తెలియజేస్తున్నారు. కాబట్టి, ఉదయాన్నే 15-30 నిమిషాలు ఎండలో గడపాలని, ఇది మెదడుకి పగలన్న సంకేతాలను పంపుతుందని పేర్కొంటున్నారు. దీంతో రాత్రివేళ చక్కని నిద్రకు కారణమవుతుందని సూచిస్తున్నారు. వ్యాయామం మాటేంటి : పగలు చురుకుగా ఉండేలా చేయడం, రాత్రి చక్కని నిద్ర వచ్చేలా చేయడం.. వ్యాయామం ప్రత్యేకత. శారీరక శ్రమ లేకపోయినా బద్ధకంగా, అలసిపోయినట్లుగా అనిపిస్తుందని నిపుణులు చెబుతున్నారు. అందుకే రోజూ కొద్దిసేపు నచ్చిన వ్యాయామం చేయాలంటున్నారు. సరదాగా పాటలు పెట్టుకుని కాలు కదిపినా సరే! కానీ ఏదో ఒకటి చేయడం మాత్రం తప్పనిసరని పేర్కొంటున్నారు. అయితే, పగలే చేయాలని, నిద్రకు ముందు చేస్తే శరీరం ఉత్తేజితమై నిద్రపట్టదని తెలియజేస్తున్నారు. మంచి నిద్ర



అలవాట్లు, ఆరోగ్యకరమైన ఆహారం, వ్యాయామం వంటి ఇతర జీవనశైలి మార్పులు చేసుకోవాలని అధ్యయనం పేర్కొంది. అది సరిగా లేదేమో! : చాలామంది బెడ్ రూంలో వస్తువులను చిందరవందరగా ఉంచుకుంటారు. మంచం మీద మడత వేయాల్సిన దుస్తులు, పక్కనే లాప్‌టాప్, బొమ్మలు ఇవీ నిద్రకు భంగం కలిగిస్తాయంటున్నారు నిపుణులు. ఆటలు, పని గుర్తుచేసే ఏ వస్తువైనా మెదడుని విశ్రాంతి తీసుకోనివ్వవని చెబుతున్నారు. అందుకే, మంచం మీద వేటినీ ఉంచొద్దని పేర్కొంటున్నారు. ముఖ్యంగా పని, ఆటలకు సంబంధించిన వాటికి పడక గదిలో చోటివ్వొద్దని సూచిస్తున్నారు. గజిబిజి మంచమూ నిద్రకు శత్రువు అని, దాన్నీ ఎప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలని సలహా ఇస్తున్నారు. డిమ్ లైట్, సువాసనలతో కూడిన డిఫ్యూజర్ ఇంకా సేదతీరేంత చల్లగా బెడ్?రూం ఉండేలా జాగ్రత్త తీసుకోవాలంటున్నారు. ఇక్కడ మీకు అందించిన సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

## ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజన పథకం ద్వారా.. పంట వైవిధ్యీకరణ ప్రోత్సాహం, కోత తర్వాతి మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడంపై కృషి:

### - జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్





పుట్టపర్తి, **కదిలించే వార్త/ డిసెంబర్ 04 :** ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజన పథకం(పియండిడికేవై) ద్వారా... పంట వైవిధ్యీకరణ ప్రోత్సాహం, నీటిపారుదల, కోత తర్వాతి మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడంపై కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్ కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ రైతు సంక్షేమ శాఖ కార్యదర్శి తృణాల్ ఠాకూర్ కు వివరించారు. గురువారం ఢిల్లీలోని కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ కార్యాలయం నుంచి పియండిడికేవై పథకం అమలుపై అన్ని రాష్ట్రాల కార్యదర్శులు, జిల్లా కలెక్టర్లతో కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ రైతు సంక్షేమ శాఖ కార్యదర్శి తృణాల్ ఠాకూర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి పథకం అమలుపై తీసుకోవాల్సిన చర్యలను, జిల్లాలలో చేపట్టిన కార్యాచరణ పై సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు స్థానిక కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా సమీక్షలో భాగంగా వీసీ లో కలెక్టర్ మాట్లాడుతూ... శ్రీ సత్యసాయి జిల్లాలో ప్రధానంగా వర్షాధారిత వ్యవసాయ విధానాలు ఇక్కడ ఎక్కువగా కనిపిస్తాయన్నారు. జిల్లా గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఇక్కడ వ్యవసాయం ముఖ్యమైన ఆధారంగా నిలుస్తుంది. రెడ్‌గ్రాం, వేరుశెనగ, శనగ, మొక్కజొన్న, పత్తి, చిన్న ధాన్యాలు, ఉద్యానవనం మరియు రేశ్మ పరిశ్రమలపై గ్రామీణ జనాభా అధికంగా ఆధారపడుతుందని చెప్పారు. జిల్లా డిపిపి ఉత్పాదకతను పెంపొందించడం, స్థిరమైన పంట వైవిధ్యీకరణను ప్రోత్సహించడం, నీటిపారుదల మరియు కోత తర్వాతి మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం, రుణాల ప్రాప్యతను మెరుగుపర్చడం, సమర్థవంతమైన పరిపాలన మరియు సేవల అందుబాటు సాధించడం వంటి లక్ష్యాలతో 2025%-%26 నుండి వ్యవసాయ, అనుబంధ రంగంలో 10% వృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని ముందుకు వెళుతున్నట్లు కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ రైతు సంక్షేమ శాఖ కార్యదర్శికి కలెక్టర్ వివరించారు. దీనిపై కేంద్ర ప్రభుత్వ కార్యదర్శి స్పందిస్తూ... వినూత్నమైన విధానాలలో కార్యాచరణ అమలుపరిచే విధంగా సమగ్రమైన ప్రణాళికలు రూపొందించి సమర్పించాలని సూచించారు. వీసీ అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ... ఈ పథకం ద్వారా వ్యవసాయం అనుబంధ రంగాలకు చేయూతనిచ్చేందుకు 167 రకాల వర్కులు ఉన్నాయని... అందుకు సంబంధించి లక్ష్యాలను నిర్దేశించుకుని, వాటిని అమలుపరిచేందుకు పటిష్టమైన కార్యాచరణను రూపొందించాలని అధికారులకు సూచించారు. ఇందుకు వ్యవసాయ అనుబంధ రంగాలలో జిల్లాలో ఉత్తమ ఫలితాలు సాధించిన వారి విధానాలను పరిశీలించి, వాటిని ఇతర రైతులు కూడా పాటించేలా అధికారులు అవగాహన కార్యక్రమాలు అమలు చేయాలని సూచించారు. ఇప్పటివరకు ప్రతి శాఖ సాధించిన టార్గెట్లు%-%అచీవ్మెంట్స్ పై విభాగాల వారీగా సమగ్రంగా వివరాలు రూపొందించాలన్నారు. రైతులకు మార్కెట్ అనుసంధానం బలోపేతం చేయడానికి అధికారులు స్పష్టమైన ప్రతిపాదనలు ఇవ్వాలని సూచించారు. రైతులకు లాభదాయకమైన పంటల ప్రోత్సాహం, ఉత్పత్తుల మార్కెటింగ్ వ్యూహాలు, విలువ ఆధారిత ఉత్పత్తుల అవకాశాలపై అన్ని శాఖలు కలసి సమన్వయంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. పీఎండిడికేవై కింద రైతులకు అందుబాటులో ఉన్న అన్ని ప్రయోజనాలు పారదర్శకంగా, వేగంగా అందేలా చూడాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ జెడి రాము నాయక్, ఉద్యాన శాఖ అధికారి చంద్రశేఖర్, ఎల్డిఎం రమణ కుమార్, డిఆర్డిఎ పిడి నరసయ్య, డ్వామా పిడి విజయ్ ప్రసాద్, పశుసంవర్ధక శాఖ అధికారి శుభదాస్, సిరికల్చర్ అధికారి శోభారాణి, స్కిల్ డెవలప్మెంట్ అధికారి హరికృష్ణ, మార్కెటింగ్, సహకార, ఇరిగేషన్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జిల్లాలో స్క్రబ్ టైఫస్ కేసులు నమోదవుతున్న సందర్భంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్



పుట్టపర్తి, **కదిలించే వార్త డిసెంబర్ 04:** శ్రీ సత్యసాయి జిల్లాలో స్క్రబ్ టైఫస్ కేసులు నమోదవుతున్న సందర్భంగా ప్రజలు అత్యంత జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో సూచించారు. ఈ వ్యాధి చిగర్ మైట్స్ అనే సూక్ష్మ పురుగుల కాటుతో వ్యాపిస్తుందని, ప్రారంభ దశలోనే వైద్య చికిత్స పొందితే పూర్తిగా నయం అవుతుందని తెలిపారు. “స్క్రబ్ టైఫస్ వ్యాధి ప్రారంభదశలో గుర్తిస్తే సులభంగా నయం అవుతుంది. కానీ ఆలస్యమైతే ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్, అవయవాల వైఫల్యం వంటి తీవ్రమైన సమస్యలు తలెత్తే అవకాశం ఉందని వైద్యాధికారులు తెలిపారని, అందువల్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి” అని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో 2024లో 231 నమూనాలు పరీక్షించగా 29 పాజిటివ్ వచ్చాయని, అలాగే 2025లో 99 నమూనాలు పరీక్షించగా ఇప్పటివరకు 6 పాజిటివ్ గా నమోదయ్యాయని, అదృష్టవశాత్తు ఏ మరణాలు సంభవించలేదని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రస్తుత మాన్సూన్ అనంతర కాలం కారణంగా పొదలు, గడ్డి పుంతల్లో చిగర్ మైట్స్ విస్తరిస్తుండటమే కేసుల పెరుగుదలకు కారణమని ఆరోగ్య శాఖ ద్వారా నివేదికలు రూపొందించినట్లు చెప్పారు.

### లక్షణాలు గమనించిన వెంటనే వైద్యులను సంప్రదించండి

స్క్రబ్ టైఫస్ యొక్క ముఖ్య లక్షణాలలో.... 5 రోజులకంటే ఎక్కువ ఎక్కువ జ్వరం ఉండటం, తీవ్రమైన తలనొప్పి, శరీర నొప్పులు, కాటు వేసిన చోట నలుపు మచ్చ, బలహీనత, రాషెస్ తదితర లక్షణాలు కనిపించిన వెంటనే సమీప పిహెచ్సి/సీహెచ్సిని సంప్రదించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా ..

అన్ని పిహెచ్సి, యూపిహెచ్సి, సీహెచ్సి లకు అలర్ట్ జారీ చేయాలని,

ఎలిశా రాపిడ్ టెస్టులు అందుబాటులో ఉంచడం,

డాక్సిసైక్లిన్, అజిత్రమైసిన్ నిల్వలు సమీక్షించి అందుబాటులో ఉంచడం,

పాజిటివ్ కేసులు నమోదైన ప్రాంతాల్లో తక్షణమే నివారణ చర్యలు చేపట్టాలని వైద్యశాఖ అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

అలాగే పాఠశాలలు, హాస్టళ్లు, గ్రామ సభల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, పంచాయతీ రాజ్ శాఖతో కలిసి ఇండ్ల చుట్టూ పొదలు తొలగించే కార్యక్రమాలు చేపట్టాలన్నారు.

ప్రజలు పాటించాల్సిన జాగ్రత్తలు:-

ఇళ్ల చుట్టూ ఉన్న పొదలు, గడ్డి, చెత్త మొక్కలను తొలగించాలి.

పొదలు/గడ్డి ప్రాంతాల్లో పనిచేసేటప్పుడు ఫుల్ స్లీవ్ బట్టలు ధరించాలి

ఆధారిత రిపెలెంట్లు మరియు దోమ తెరలు వాడాలి.

నేలపై నేరుగా కూర్చోకూడదు, పడుకోకూడదు

పిల్లలు, వృద్ధులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని... పై జాగ్రత్తలు పాటిస్తూ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఇరుముడితో 25వ సారి అయ్యప్ప సన్నిధానంకి ఎమ్మెల్యే దగ్గుపాటి

### హైదరాబాద్ లోని అయ్యప్ప సన్నిధానంలో ఇరుముడి కార్యక్రమం

### అరుణ్ గురుస్వామి చేతుల మీదగా పడిపూజ కార్యక్రమం

### సన్నిహితులతో కలిసి శబరిమలకు పయనం





అనంతపురం, **కదిలించే వార్త డిసెంబర్ 04:** అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ 25వ సారి ఇరుముడితో అయ్యప్ప సన్నిధానంకు బయలుదేరారు. 41వ రోజుల పాటు నియమనిష్టలతో అయ్యప్ప దీక్షలో ఉన్న ఎమ్మెల్యే హైదరాబాద్ లోని శ్రీ ధర్మశాస్త్ర భక్త సమాజంలో ఇరుముడి తీసుకున్నారు. అరుణ్ గురుస్వామి చేతుల మీద ఈ ఇరుముడి కార్యక్రమం జరిగింది. నిన్నటి రోజున శ్రీ ధర్మశాస్త్ర భక్త సమాజంలో మహాపడి పూజ ఎంతో వైభవంగా సాగింది. ఎమ్మెల్యే కుటుంబసభ్యులతో పాటు అనంతపురం అర్బన్ నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు, సన్నిహితులు ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం తన సన్నిహితులతో కలిసి అయ్యప్ప సన్నిధానంకి బయలుదేరారు. ఇప్పటికే 24సార్లు అయ్యప్ప దీక్ష తీసుకున్న ఎమ్మెల్యే.. ఇప్పుడు 25వ సారి దీక్షలో సన్నిధానంకు వెళ్లారు.

## తెరపై దోస్తీ.. వెనుక కుస్తీ ..ఇదే చైనా దుర్నీతి!



వాస్తవాధీన రేఖ వెంబడి 2020 నుంచి కొనసాగుతున్న ఉద్రిక్తతలకు చరమగీతం పాడుతూ ఇండియా, చైనాలు కీలక పెట్రోలింగ్ గస్తీలు ఇక నుంచి స్వేచ్ఛగా చేసుకోవచ్చనే అంగీకారం కుదరడం ఆహ్వానించదగిన పరిణామమే.. అయినా చైనా లోగుట్టును అంచనా వేయడం అతి కష్టమేనని గత చరిత్ర చెబుతోంది. గత కొన్నేళ్లుగా బీజింగ్ ‘బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్’లో భాగంగా కొనసాగుతున్న ‘చైనా- పాకిస్తాన్ ఎకనమిక్ కారిడార్ అనైతిక మైత్రి వేదికగా జమ్మూ- కశ్మీర్ ప్రాంతంతో పాటు భారతదేశ నలుమూలల నుంచి చైనా భూదురాక్రమణ పర్వం కొనసాగుతున్నదనే విషయం మనందరికీ తెలుసు..

### భారత కార్మిక చట్టాలకు కొత్త శకం.. శతాబ్దపు పెద్ద సంస్కరణ

### 1962 నుంచి డ్రాగన్ చొరబాట్లు..

1962 ఇండో - చైనా యుద్ధం జరిగి 62 ఏండ్లు దాటుతున్నా డ్రాగన్ దుర్బుద్ధి దాహానికి అంతమే కనిపించడం లేదని జయశంకర్ ప్రకటించడం సముచితంగా ఉన్నది. 2020 నుంచి నేటి వరకు దాదాపు 2000 చ.కిమీ భారత భూభాగాన్ని చైనా ఆక్రమించి ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. భారత దేశానికి చుట్టూ 360 డిగ్రీల్లో ఇరుగు పొరుగు దేశాలతో చేతులు కలుపుతూ చైనా దురాక్రమణల ప్రయత్నాలు చేయడంతో పాటు దేశ భద్రతకు భంగం కలిగించే కుయుక్తులు కోకొల్లలుగా కొనసాగడం చూస్తున్నాం. చైనా అనైతిక లాబీయింగ్ పర్వాలే కాకుండా చైనా మేడ్ చవకైన వస్తువులు ఇప్పటికే భారత్ మార్కెట్‌లోకి చొరబడి మన ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేయడానికి పావులు కదపడం దశాబ్దాలుగా సాగుతున్నది. నేడు అంతర్జాతీయ వేదికపై యూఎస్, యూరోప్ దేశాల ఒత్తిడితో చైనా కొంత వెనకడుగు వేస్తున్నప్పటికీ డ్రాగన్ దురాక్రమణల కాళ్లకు పూర్తిగా బంధాలు వేయలేక పోతున్నట్లు విదితమవుతున్నది.

### రిటైర్మెంట్ బకాయిలు..పెన్షనర్ల హక్కు!

### గాల్వాన్ లోయ సాక్షిగా పెరిగిన ఉద్రిక్తతలు..

జూన్ 2020లో లడక్ గల్వాన్ లోయలో చేసిన చైనా దురాక్రమణ సాహసానికి కల్నల్‌తో సహా 20 మంది భారతీయ జవాన్లు, అధిక సంఖ్యలో 45కు పైగా చైనా పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ (పిఎల్ఏ) జవాన్లు ప్రాణాలు కోల్పోవడం చూసాం. భారత్ తన భూభాగాన్ని కాపాడుకోవడానికి ఉపేక్షించకుండా తగు కఠినమైన జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉందని గమనించాలి. భారత్ చుట్టూ ఉన్న చిన్నచిన్న అభివృద్ధి చెందుతున్న దేశాల అంతర్గత బలహీనతలను సొమ్ము చేసుకుంటూ, వారికి ఆర్థిక సహాయం చేస్తామనే ముసుగులో వారిని కొంగు ముడేసుకొని భారత్‌పై దురాక్రమణల పర్వానికి తెరలేపడంతో తన దేశ సరిహద్దులను కాపా డుకోవడానికి భారత్ అహరహం భద్రత విషయంలో అతి జాగ్రత్తగా ఉండాల్సి వస్తున్నది. జమ్మూ-కశ్మీర్, అరుణాచల్, లడక్ ప్రాంతాల్లో చైనా భారత్‌ల మధ్య అర్థం లేని భూవి వాదాలు నిత్యం రగులుకుంటూనే ఉన్నాయి. బీజింగ్ దూకుడుకు ముకుతాడు వేసే ప్రయత్నాలు ముమ్మరం చేయాల్సి ఉంటుందని భారత విదేశాంగ నిపుణులు సూచిస్తున్నారు.

### సంచార్ సాథీతో.. గోప్యతకు భంగమా?

### దేశం అన్ని విధాలా ఎదగాలి..

తన దేశ ప్రాంతీయ సమగ్రత, సార్వభౌమాధికారాలకు భంగం కలుగకుండా భారత్ స్పష్టమైన విదేశాంగ విధానంతో ముందుకు సాగాల్సి ఉంది. చైనా దూకుడును ముందే పసిగట్టి విరుగుడు మంత్రాంగం అమలు చేయాలని, దక్షిణ ఆసియా ప్రాంత దేశాల్లో చైనాకు దీటుగా బలమైన శక్తిగా భారత్ ఎదగాలని, చైనా ఉత్పత్తుల దిగుబడుల వరదలను క్రమంగా కత్తిరించడం జరగాలని, ముందు ముందు జరగనున్న ప్రపంచ దేశాల సదస్సు సాక్షిగా ఇరు దేశాల మధ్య ‘వాస్తవాధీన రేఖ’ లేదా ‘ఎల్ఏసి’పై చర్చల ద్వారా సరైన పరిష్కారాలు వెతకాలని, భారత్ కన్న చైనా పై చేయిగా ఉందనే దుస్థితిని రూపుమాపాలని ప్రతి భారతీయుడు కోరుకుంటున్నాడు.



# 'సలార్' తర్వాత ఓజీ ది గ్రేట్ : శ్రీయా రెడ్డి



ఓజీలో తన పాత్ర ప్రత్యేకత గురించి శ్రీయా రెడ్డి ఏదీ దాచడం లేదు. ఈ పాత్ర చాలా వాస్తవికమైనది.. కఠినమైనది అని అభివర్ణించారు. పవన్ కళ్యాణ్ హీరోగా సుజీత్ తెరకెక్కిస్తున్న గ్యాంగ్‌స్టర్ యాక్షన్ డ్రామా ఓజీ రాక కోసం అభిమానులు కళ్లు కాయలు కాసేలా ఎదురు చూస్తున్న సంగతి తెలిసిందే. ఎట్టకేలకు ఈ నెల చివరిలో సినిమా విడుదలకు సిద్ధమవుతోంది. దే కాల్ హిమ్ ఓజీ- ఈ సీజన్ మోస్ట్ అవైటెడ్ చిత్రంగా సంచలనాలకు సిద్ధమవుతోంది. ఈ చిత్రంలో ఒక కీలక పాత్రలో నటించిన శ్రీయా రెడ్డి మాట్లాడుతూ.. -సలార్ తర్వాత ఇటీవల కాలంలో పోషించిన అత్యంత ప్రామాణికమైన నటప్రదర్శన ఓజీలో చూస్తారని తెలిపారు. ఓజీలో తన పాత్ర ప్రత్యేకత గురించి శ్రీయా రెడ్డి ఏదీ దాచడం లేదు. ఈ పాత్ర చాలా వాస్తవికమైనది.. కఠినమైనది అని అభివర్ణించారు. ఇది కమర్షియల్ డ్రామా అయినా కానీ, నా లుక్స్- పెర్ఫార్మెన్స్ రెండింటిలోనూ వాస్తవానికి దగ్గరగా ఉండటం సంతోషాన్నిచ్చిందని తెలిపింది.945 మందికి ఫుడ్ పంపిణీ వయసు, శరీరం బయటికి కనిపించే ప్యాకేజీలను నేను చూడను.. నేను ప్రామాణికమైన, అర్థవంతమైన, ఎగ్జయిట్ చేసే పాత్రలను పోషించగలిగినంత కాలం పాత్ర వయస్సు లేదా శారీరక స్వరూపం పట్టించుకోను అని తెలిపారు. కాంప్లికేటెడ్ లేదా డీటెయిల్డ్ పాత్రలను ఇష్టపడతానని అన్నారు. ప్రభాస్ సలార్ చిత్రంలో రాధా రామ మన్నార్ అనే డెప్త్ ఉన్న పాత్రలో నటించింది. ఓజీలో పాత్ర అంతకుమించి అలరిస్తుందని శ్రీయా రెడ్డి ప్రామిస్ చేస్తున్నారు. ఓజీలో పవన్ ఓజాస్ గంభీర అనే పాత్రలో నటిస్తున్నారు. విదేశాల నుంచి ముంబైకి భారీ మిషన్‌పై వచ్చే గ్యాంగ్ స్టర్ గా పవన్ నటిస్తున్నారు. ప్రియాంక అరుల్ మోహన్ మహిళా కథానాయికగా నటించగా, బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మి విలన్ ఓమి భావు పాత్రలో నటించారు. థమన్ సంగీతం అందించిన మూడు పాటలు విడుదల చేయగా అద్భుత స్పందన వచ్చింది.

## అమరన్ తో భారీ హిట్.. కానీ ఇప్పుడు నో సౌండ్.



రుక్మిణీ వసంత్ హీరోయిన్ గా నటించిన సినిమాలో విద్యుత్ జమ్వాల్, బిజు మీనన్, విక్రాంత్, షబీర్ కల్లరక్కల్ కీలక పాత్రలు పోషించారు. కోలీవుడ్ యంగ్ హీరో శివ కార్తికేయన్.. రీసెంట్ అమరన్ మూవీతో ఎలాంటి హిట్ అందుకున్నారో అందరికీ తెలిసిందే. 2014లో జమ్ముకశ్మీర్ లో ఉగ్రవాదులతో పోరాటం చేస్తూ అసువులు బాసిన వీరుడు మేజర్ ముకుంద్ వరదరాజన్ జీవిత కథతో రూపొందిన ఆ సినిమా ఆడియన్స్ ను విపరీతంగా అలరించింది. రూ.335 కోట్లు సాధించింది. ఆ తర్వాత నెట్ ఫ్లిక్స్ ఓటీటీలోకి వచ్చి కూడా మంచి రెస్పాన్స్ అందుకుంది. దీంతో శివకార్తికేయన్ అప్ కమింగ్ చిత్రాలపై అందరి ఫోకస్ పడింది. ఇప్పుడు ఆయన మదరాసి మూవీతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. సెప్టెంబర్ 5వ తేదీన సినిమా విడుదల కానుంది. యాక్షన్ ప్యాక్డ్ ఎంటర్టైనర్ గా మదరాసిని ఏఆర్ మురుగదాస్ తెరకెక్కించారు. రుక్మిణీ వసంత్ హీరోయిన్ గా నటించిన సినిమాలో విద్యుత్ జమ్వాల్, బిజు మీనన్, విక్రాంత్, షబీర్ కల్లరక్కల్ కీలక పాత్రలు పోషించారు. శ్రీ లక్ష్మీ మూవీస్ బ్యానర్‌పై ఎన్. శ్రీలక్ష్మి ప్రసాద్ నిర్మించారు. అయితే అమరన్ వంటి విజయం తర్వాత శివకార్తికేయన్ నటిస్తున్న సినిమా కావడంతో ఆడియన్స్, అభిమానులు అంతా అంచనాలు పెట్టుకున్నారు. అదే సమయంలో ప్రముఖ దర్శకుడు మురుగదాస్ కు కమ్ బ్యాక్ మూవీ అవుతుందని అంచనా వేశారు. ఎందుకంటే తుపాకీ, కత్తి, గజినీ వంటి బ్లాక్ బస్టర్ హిట్స్ ను సొంతం చేసుకున్న ఆయన.. కొంతకాలంగా సరైన హిట్ ను అందుకోలేకపోతున్నారు. అందుకే ఇప్పుడు మదరాసితో అలరిస్తారని.. కమ్ బ్యాక్ ఇస్తారని సినీ ప్రియులు ఊహించారు. అదంతా బాగానే ఉన్నా.. ఇప్పుడు సినిమాపై ఎలాంటి సౌండ్ లేదు. రిలీజ్ కు మరికొన్ని గంటల సమయమే ఉన్నా.. పెద్దగా మూవీ సందడి కనపడడం లేదు. తెలుగులో అలా అనుకుంటే కోలీవుడ్ లో పరిస్థితి అలాగే ఉంది. అక్కడ ఆయనకు మంచి క్రేజ్ ఉన్నా కూడా సినిమాపై బజ్ యావరేజ్ గా ఉందని సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. అమరన్ తో రూ.300 కోట్ల హిట్ అందుకున్నా ఇప్పుడు సౌండ్ లేకపోవడం గమనార్హం. ఆ రేంజ్ హైప్ లేకపోవడం కాస్త కలవరపెట్టే విషయం. దీంతో అమరన్ కు వచ్చిన ఓపెనింగ్స్.. ఇప్పుడు రావడం కష్టంగా ఉందని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. మౌత్ టాక్ పాజిటివ్ గా.. స్ట్రాంగ్ గా ఉంటే తప్ప సాలిడ్ వసూళ్లు రాబట్టదని అంచనా వేస్తున్నారు. మరి ఏం జరుగుతుందో.. సినిమా ఎలా ఉంటుందో వేచి చూడాలి.

## మరీ ఇంత 'ఎ' కంటెంట్ అవసరమా..?




ఎ సర్టిఫికెట్ వస్తే యూత్ ఆడియన్స్ ఖచ్చితంగా థియేటర్లకు క్యూ కడుతారని, ఫ్యామిలీ ఆడియన్స్ కి కూడా అలవాటే అన్నట్లుగా మాట్లాడుతున్నారు. కమర్షియల్ సినిమా అంటే మినిమం యూ/ఎ సర్టిఫికెట్ ఉండాల్సిందే అనేది ప్రస్తుత మాట. ఇక పెద్ద హీరోలు, ఇంకాస్త గట్టి కమర్షియల్ ఎలిమెంట్స్ ఉంటే ఎ సర్టిఫికెట్ రావాల్సిందే. గతంలో తమ సినిమాలకు ఎ సర్టిఫికెట్ వస్తే ఎక్కడ ఫ్యామిలీ ఆడియన్స్ దూరం అవుతారో అనే భయం ఉండేది. కానీ ఇప్పుడు మాత్రం సినిమా వారి తీరు మారింది. ఎ సర్టిఫికెట్ వస్తే యూత్ ఆడియన్స్ ఖచ్చితంగా థియేటర్లకు క్యూ కడుతారని, ఫ్యామిలీ ఆడియన్స్ కి కూడా అలవాటే అన్నట్లుగా మాట్లాడుతున్నారు. హింసాత్మక సన్నివేశాలు, రక్తపాతం కనిపించే సన్నివేశాలు ఈ మధ్య కాలంలో సినిమాల్లో చాలా కామన్ అయింది. ఒకప్పుడు ఎ సినిమా అంటే అడల్ట్ కంటెంట్ మూవీ అనేది. కానీ ఇప్పుడు యాక్షన్ సీన్స్ కి కూడా ఎ ఇస్తున్నారు అంటే ఏ స్థాయిలో హింసను ఆ సినిమాల్లో చూపిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. బాలీవుడ్ నుంచి మరో భారీ యాక్షన్ మూవీ.. ఆ మధ్య వచ్చిన కొన్ని యాక్షన్ సినిమాలకు ఎ సర్టిఫికెట్ రావడం ద్వారా మంచి వసూళ్లు నమోదు అయ్యాయి. బాలీవుడ్‌తో పోల్చితే ఈ మధ్య కాలంలో సౌత్ ఇండియాలో ఎక్కువగా హింస ఉంది. సింపుల్ సినిమాలు తీసే మలయాళం ఇండస్ట్రీ వారు సైతం ఎ సినిమాలను తీస్తున్నారు అంటే ఏ స్థాయిలో ప్రేక్షకులు యాక్షన్‌ను ఇష్టపడుతున్నారో అర్థం చేసుకోవచ్చు. హింసాత్మక సన్నివేశాలను కొందరు ప్రేక్షకులు ఎంజాయ్ చేస్తారు.. కొందరు నార్మల్‌గా తీసుకుంటారు. ఓవరాల్‌గా హింస ఉండటం వల్ల పబ్లిసిటీ దక్కుతుంది, అంతే కాకుండా ప్రేక్షకుల అటెన్షన్‌ను ఎక్కువగా దక్కించుకోవచ్చు. అందుకే ఎ కంటెంట్ సినిమాలు ఈ మధ్య కాలంలో బాలీవుడ్‌లోనూ కామన్ అవుతున్నాయి అంటూ సినీ విశ్లేషకులు, ఇండస్ట్రీ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. టైగర్ ష్రాఫ్ హీరోగా బాఘీ 4 మూవీ బాలీవుడ్ నుంచి రాబోతున్న బాఘీ ఫ్రాంచైజీ మూవీ బాఘీ 4 పై అంచనాలు భారీగా ఉన్నాయి. బాక్సాఫీస్ వద్ద భారీ విజయాలను సొంతం చేసుకున్న బాఘీ ఫ్రాంచైజీ సినిమాలకు ఏమాత్రం తీసి పోకుండా బాఘీ 4 సినిమాను రూపొందించారు. కానీ ఇప్పటి వరకు లేని విధంగా బాఘీ 4 సినిమాలో హింసాత్మక సన్నివేశాలు చాలానే ఉన్నాయట. సెన్సార్ నుంచి వచ్చిన సమాచారం ప్రకారం సినిమాలోని కొన్ని సీన్స్‌ను చూసి మరీ ఇంత హింస అవసరమా అన్నట్లుగా ప్రశ్నించారట.

## విలనీగా అనుష్క సిద్ధం..ఛాన్స్ తీసుకునేది ఎవరు?



స్వీటీ అనుష్క ను వెండి తెరపై హీరోయిన్ గా చూసాం. కమర్శియల్ చిత్రాల్లో తానేంటే రుజువు చేసింది. స్వీటీ అనుష్క ను వెండి తెరపై హీరోయిన్ గా చూసాం. కమర్శియల్ చిత్రాల్లో తానేంటే రుజువు చేసింది. 'అరుంధరి', 'భాగమతి' లాంటి చిత్రాల్లో సోలో నాయికగా సత్తా చాటడం చూసాం. %-%బాహుబలి%-% ఫ్రాంచైజీలో యువరాణిగా అలరించింది. టాలీవుడ్ లో దాదాపు స్టార్ హీరోలందర్నీ కవర్ చేసింది. చిరంజీవి, బాలయ్య, పవన్ కళ్యాణ్ తప్ప అందరితో నటించింది. కమర్శియల్ హీరోయిన్ గా అనుష్క కొత్తగా సాధించాల్సింది ఇక్కడేం లేదు. వైవిధ్యమైన చిత్రాలు..పాత్రలతో ప్రయోగాలు చేయడం తప్ప! అంతకు మించి స్వీటీ తెపై చెప్పాల్సింది ఏమీ లేదు. రొటీన్ పాత్రలతో బోర్ ఫీలైన నటి: అందుకే తనలోని రెండవ కోణాన్ని తెరపైకి తేవడానికి తాను కూడా సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించింది. హీరోయిన్ పాత్రలు పోషించి తాను కూడా బోర్ ఫీలవుతుంది. అందుకే వాటికి భిన్నంగా ఉండే ప్రతి నాయిక పాత్రలు పోషించాలని ఉందన్న విషయాన్ని ఓపెన్ గా షేర్ చేసింది. అవును ఈ సంగతి తానే స్వయంగా రివీల్ చేసింది. వెండి తెరపై విలనీగా అలరించాలని ఉందని మనసులో మాటను బయట పెట్టింది. ఈ తరహా పాత్రలకు అనుష్క అన్నిరకాలుగా అర్హురాలే. ఎత్తుకు ఎత్తు..బరువుకు బరువు గల నటి. వాళ్లిద్దరి తర్వాత ఆమె: ప్రతి నాయిక ఆహార్యంలోనూ అదిరిపోతుంది. ఆమె ఇమేజ్ కు తగ్గ విలనీ పాత్ర పడిందంటే? అందులో అనుష్క మంచి నటిగా ఆరితేరుతుంది. అసలే టాలీవుడ్ లో విలన్ల కొరత ఉండనే ఉంది. అందులోనూ లేడీ విలన్లు అంటే ఒక్కరూ కూడా కనిపించదరు. అనుష్క లాంటి నటి విలన్ అయితే చాలా మందిని రీప్లేస్ చేస్తుంది. మేల్ విలన్స్ ను చూసి చూసి తెలుగు ప్రేక్షకులు కూడా బోర్ ఫీలవుతున్నారు. రమ్య కృష్ణ తర్వాత నీలాంబరి రేంజ్ లో ఎవరూ సక్సెస్ అవ్వలేదు. ఎవరు తీసుకుంటారా ఛాన్స్: ఆ తర్వాత కొంత మంది నటీమణులు నెగిటివ్ పాత్రలు పోషించారు గానీ పెద్దగా పండలేదు. రమ్యకృష్ణ తర్వాత తమిళ నటి వరలక్ష్మి కొన్ని చిత్రాల్లో ది బెస్ట్ పెర్ఫార్ మెన్స్ తో అదర గొట్టింది.

## కూలీ ఓటీటీలోకి వచ్చేదప్పుడే!




కోలీవుడ్ సూపర్ స్టార్ రజినీకాంత్ హీరోగా స్టార్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో వచ్చిన సినిమా కూలీ. ఈ సినిమాలో భారీ తారాగణం నటించింది. బాలీవుడ్ నుంచి ఆమిర్ ఖాన్ ఈ సినిమాలో ఓ గెస్ట్ రోల్ చేయగా, టాలీవుడ్ నుంచి కింగ్ నాగార్జున కూలీలో విలన్ గా నటించారు. కన్నడ స్టార్ ఉపేంద్ర, మలయాళ నటుడు సౌబిన్ షాహిర్ కూలీలో కీలక పాత్రల్లో నటించారు.భారీ క్యాస్టింగ్ తో తెరకెక్కిన ఈ సినిమాపై రిలీజ్ కు ముందు భారీ అంచనాలున్నాయి. కోలీవుడ్ నుంచి మొదట రాబోయే రూ.1000 కోట్ల సినిమా ఇదేనని కూలీ సినిమాపై చాలానే ఆశలు పెట్టుకున్నారు తమిళ ఆడియన్స్. కానీ రిలీజ్ తర్వాత వారి అంచనాలన్నీ తారుమారయ్యాయి. కూలీ సినిమాకు బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితం దక్కలేదు.దీంతో ఈ సినిమాకు మిక్స్డ్ టాక్ వచ్చింది. అయితే టాక్ ఎలా ఉన్నా కూలీ మూవీ వరల్డ్ వైడ్ గా రూ.500 కోట్లు వసూలు చేసింది. ఆగస్ట్ 14న ప్రేక్షకుల ఇండిపెండెన్స్ డే కానుకగా ప్రేక్షకుల ముందుకొచ్చిన కూలీ సినిమా బాక్సాఫీస్ వద్ద యావరేజ్ గా నిలవగా, ఈ సినిమా ఎప్పుడెప్పుడు ఓటీటీలోకి వస్తుందా అని ఓ వర్గం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.ఈ నేపథ్యంలోనే కూలీ సినిమా ఓటీటీ రిలీజ్ డేట్ గురించి అప్డేట్ వచ్చింది. సెప్టెంబర్ 11నుంచి ప్రైమ్ వీడియోలో కూలీ సినిమా రిలీజ్ కానున్నట్టు మేకర్స్ వెల్లడిస్తూ ఓ స్పెషల్ పోస్టర్ ను కూడా రిలీజ్ చేశారు. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో కూలీ సినిమా సెప్టెంబర్ 11 నుంచి స్ట్రీమింగ్ కానుందని ప్రైమ్ వీడియో వెల్లడించింది. శృతి హాసన్, సత్యరాజ్ కీలకపాత్రలో నటించిన కూలీ సినిమాలో పూజా హెగ్డే స్పెషల్ సాంగ్ చేయగా సన్ పిక్చర్స్ సంస్థ ఈ సినిమాను భారీ బడ్జెట్ తో నిర్మించిన

## మా ఇద్దరికీ చాలా పోలీకలున్నాయి




దుల్కర్ సల్మాన్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. ఎంతో మంది అమ్మాయిలకు రాకుమారుడు ఈయన. దుల్కర్ సల్మాన్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. ఎంతో మంది అమ్మాయిలకు రాకుమారుడు ఈయన. మలయాళ హీరో అయినప్పటికీ తెలుగులోనూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు దుల్కర్. ఓకే బంగారం సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలకరించిన దుల్కర్ అప్పట్నుంచి తన ప్రతీ సినిమానూ తెలుగులోకి డబ్ చేస్తూ వస్తున్నారు. టాలీవుడ్ లో వరుస హిట్లతో దూసుకెళ్తున్న దుల్కర్ తెలుగులో తనకు మంచి ఆదరణ ఉందని గుర్తించిన దుల్కర్ మహానటి సినిమాలో జెమినీ గణేషన్ గా జీవించి ఎంతో మందిని మెప్పించారు. తర్వాత సీతారామం సినిమాతో రామ్ గా ఎంతో మంది మనసుల్ని గెలుచుకున్న దుల్కర్, రీసెంట్ గా లక్కీ భాస్కర్ తో మరో మంచి సక్సెస్ ను అందుకుని సక్సెస్‌ఫుల్ గా దూసుకెళ్తున్నారు. అయితే ఓ వైపు హీరోగా నటిస్తూనే దుల్కర్ తన బ్యానర్ లో సినిమాలు నిర్మిస్తారనే విషయం తెలిసిందే. సూపర్ హిట్ గా దూసుకెళ్తున్న కొత్త లోక తాజాగా దుల్కర్ తన సొంత బ్యానర్ అయిన వేఫేరర్ ఫిల్మ్స్ లో కొత్త లోక అనే సినిమాను తెరకెక్కించగా ఆ సినిమా సూపర్ హిట్ గా నిలిచి మంచి కలెక్షన్లతో బాక్సాఫీస్ వద్ద దూసుకెళ్తుంది. కేవలం మలయాళంలోనే కాకుండా తెలుగులో కూడా ఈ సినిమాకు మంచి రెస్పాన్స్ వస్తుంది. రీసెంట్ గా ఈ సినిమా సక్సెస్ మీట్ ను హైదరాబాద్ లో నిర్వహించగా అందులో దుల్కర్ చేసిన కామెంట్స్ ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఆ హీరోయిన్ నాకు చెల్లి దుల్కర్ లాంటి అందమైన హీరో ఓ హీరోయిన్ గురించి మాట్లాడుతూ ఆమె తన చెల్లి లాంటిదన్నారు. కొత్త లోక హీరోయిన్ కళ్యాణి ప్రియదర్శన్ తనకు చెల్లి లాంటిదని, గత జన్మలో తామిద్దరూ ట్విన్స్ గా పుట్టి ఉంటామని అన్నారు. తనకు, కళ్యాణికి సేమ్ వర్రీస్, సేమ్ ఇన్‌సెక్యూరిటీస్ ఉంటాయని, చాలా విషయాల్లో ఇద్దరం సిమిలర్ గా ఉంటామని దుల్కర్ చెప్పగా ఇప్పుడాయన మాటలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. ఇక కొత్త లోక సినిమా విషయానికొస్తే డొమినిక్ అరుణ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా ఆగస్ట్ 28న రిలీజైంది. ఫస్ట్ షో నుంచే ఈ మూవీకి మంచి టాక్ రాగా, మొదటి రోజే కొత్త లోక రూ.2.7 కోట్లు కలెక్ట్ చేసింది. సుమారు రూ.30 కోట్లతో తెరకెక్కిన ఈ సినిమా ఇప్పటికే నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లకు భారీ లాభాల్ని తెచ్చిపెట్టింది

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt) APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur. ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell: 6303427710